# పవిత్ర దేశాల సందర్శన

(ఇశ్రాయేలు, టర్కీ దేశాల యాత్ర విశేషాలు, ఫోటోలతో..)



శ్రీమతి గ్రేస్ విజయ

*In Loving Memory of*

David Ravi Tsappidi

# పవిత్ర క్షేత్రాల

# సందర్శన

రచన, సముకూర్పు

శ్రీమతి గ్రేస్ విజయ టి యస్

ప్రచురణ

స్పందన ఆధ్యాత్మిక ప్రచురణలు

పోస్టుబాక్స్ 415,

విజయవాడ-520002

# విషయసూచిక


| | | | పేజి నెం |
|---|---|---|---|
| 1. | యెరుషలేము పట్టణ చరిత్ర | ....... | 5 |
| 2. | పడమటి గోడ (ఏడ్పుల గోడ) | ....... | 8 |
| 2. | ఒలీవకొండపై దేవాలయము | ....... | 18 |
| 3. | రష్యావారి దేవాలయము | ....... | 22 |
| 4. | గెత్సెమనె | ....... | 24 |
| 5. | స్తెఫను ద్వారము | ....... | 27 |
| 6. | సీయోను పర్వతము | ....... | 28 |
| 7. | హిన్నోము లోయ | ....... | 32 |
| 8. | దావీదు సమాధి | ....... | 34 |
| 9. | బెతెస్త కోనేరు | ....... | 41 |
| 10. | దేవాలయ చరిత్ర | ....... | 42 |
| 11. | హెబ్రోను | ....... | 44 |
| 12. | కపాల స్థలము | ....... | 45 |
| 13. | ఆరోహణ దేవాలయము | ....... | 46 |
| 14. | ఖుమ్రాన్ | ....... | 52 |
| 15. | టెల్ ఆవీవ్ | ....... | 52 |
| 16. | మస్సదా | ....... | 53 |
| 17. | కయప యిల్లు | ....... | 57 |
| 18. | మృతసముద్రము | ....... | 60 |
| 19. | బేర్షెబా | ....... | 63 |
| 20. | మస్సదా | ....... | 66 |
| 21. | నజరేతు | ....... | 74 |
| 22. | బెత్లెహేము | ....... | 74 |
| 23. | యొప్పె | ....... | 77 |
| 24. | కైసరియా | ....... | 79 |
| 25. | మెగిద్దో | ....... | 82 |
| 26. | హైఫా | ....... | 84 |
| 27. | అక్కో (అక్రో) | ....... | 85 |
| 28. | అర్బేలు | ....... | 86 |

| | | | |
|---|---|---|---|
| 29. | గలలియ సముద్రము | ....... | 87 |
| 30. | తిబిరయా ప్రాంతము | ....... | 90 |
| 31. | కపెర్నహోము | ....... | 92 |
| 32. | తెబ్గా | ....... | 94 |
| 33. | పేతురు ఇల్లు | ....... | 94 |
| 34. | హ్యూలా లోయ | ....... | 95 |
| 35. | తెల్దాము | ....... | 96 |
| 36. | కైసరియ ఫిలిప్పి | ....... | 96 |
| 37. | హెర్మోను పర్వతము | ....... | 98 |
| 38. | తాబోరు పర్వతము | ....... | 100 |
| 39. | హెర్మోను | ....... | 103 |
| 38. | యొర్ధానునది | ....... | 104 |
| 39. | యొర్ధాను లోయ | ....... | 106 |
| 40. | హేరోదు ఊట | ....... | 107 |
| 41. | ధన్యతల కొండ | ....... | 108 |
| 42. | నజరేతు | ....... | 112 |
| 43. | ఎన్ కరీమ్ | ....... | 114 |
| 44. | సమరయ ప్రాంతము | ....... | 115 |
| 45. | నాడు షెకెమ్ నేడు నాబ్లస్ | ....... | 116 |
| 46. | మొనారా | ....... | 117 |
| 47. | షోమ్రోను వివరణ | ....... | 118 |
| 48. | గెరెజీమ్ పర్వతము | ....... | 119 |
| 49. | యెరికో | ....... | 120 |
| 50. | శోధన పర్వతము | ....... | 122 |
| 51. | యూదా ఎడారిప్రాంతము | ....... | 124 |
| 52. | బేతనీ | ....... | 125 |
| 53. | యొప్పె | ....... | 127 |

# పరిచయం

పవిత్రక్షేత్రాలలో మధ్యప్రాశ్చ్యంలో గల ప్రాంతాలు అతి ప్రాముఖ్యత గలవి. వీటి లో ప్రాముఖ్యమైనది ప్రపంచానికి మధ్యస్థానంలో ఉన్న యెరూషలేము. శాంతికి నిలయము. ప్రవక్తల పుట్టినిల్లు. ప్రపంచ వ్యాప్త విశ్వాసుల పుణ్యభూమి. ఆధ్యాత్మిక కేంద్రం. క్రీస్తు తల్లిదండ్రులకు దూరంగా దేవాలయంలో ప్రవేశించడం. చివరిగా మరణ సమయంలో వేసిన అడుగుల ప్రాంతాలు, పట్టణ గమ్యాలు దాటి వెళ్ళిన దారిలో నడుస్తూ, ప్రతి ప్రాంతము ప్రతి రాయి క్రీస్తును ఘనపరుస్తూ అరచిన అరుపులు వింటున్న భావం కల్గిస్తాయి. చెప్పనశక్యమైన అపురూప అందాలు చిందే ప్రాంతము. ఎన్నోవేల సంవత్సరాల నిధులు ఇటీవల వెలికి తీసారు.

న్యూయార్కు పట్టణంలో ప్రముఖ బాప్టిస్టు సంఘ కాపరిగారైన శ్రీ సాయరు గారితో పరిచయం ఒక గొప్ప భాగ్యంగా భావిస్తున్నాము. 45 మంది బృందంతో టర్కీ దేశాన్ని ప్రకటనలో ఏడు సంఘాల నుద్దేశించి యేసు క్రీస్తు సందేశాల్ని వ్రాసిన యోహాను రచనలు చేసిన ప్రాంతాల్ని, ఇశ్రాయేలు దేశాన్ని రెండు ప్రాంతాలకు తరలింది. అద్భుత ఆధ్యాత్మిక సత్యాల్ని నేర్పిన పాస్టరు గారి పరిచయం దేవుని కృప.



## యెరుషలేము పట్టణ చరిత్ర!

యెరుషలేము హెబ్రీ పదము. Jeru అనగా యిల్లు అని అర్థము. salem అనగా శాంతి. శాంతి నిలయం అని అర్థము. దీనిలో Jebus యెబూసీయులు అనే తెగవారు ఆ ప్రాంతంలో చాలా కాలము జీవించారు.

దావీదు మహారాజు యెబూసీయుల దగ్గరనుండి అరౌనా కళ్ళమును 50 తులముల వెండినిచ్చి కొన్నాడు. ఆది. 14:18 లో ప్రధమంగా యెరుషలేము పేరు వ్రాయబడింది. షాలేము రాజు అను పేరున గుర్తించారు. పాతనిబంధనలో యెరుషలేము పేరు 600 సార్లు వ్రాయబడింది. యిది అత్యంత సుందరమైన పట్టణము. అతిపవిత్ర పుణ్యక్షేత్రము. క్రైస్తవులకే కాక మహమ్మదీయులకు, యూదులకు కూడా యిది పుణ్యక్షేత్రమే!

ఇశ్రాయేలు దేశానికి స్వాతంత్ర్యము 14వ తేదీ మే 1948 మన దేశానికి స్వతంత్రం వచ్చిన 13 నెలలకు వచ్చింది. అది బ్రిటీష్‌వారి పాలనలోనే జరిగింది.

అబ్రహాము ఇస్సాకును బలి యివ్వబోతూ, యెహోవా యీరే అన్న మోరియాకొండపై సొలొమోను అతిపెద్ద దేవాలయాన్ని నిర్మించాడు. సొలొమోను 7 సంవత్సరాల వ్యవధిలో నిర్మించారు. దీనినే టెంపుల్ మౌంట్ అంటారు. యిది నిర్మించిన కాలము 961- 922 BC సొలొమోను గొప్ప మేధావి, జ్ఞాని. అతని జ్ఞానసంపద ప్రపంచములోనే గొప్ప గుర్తింపు పొందిన దేవుని ఆశీర్వాదఫలమే. అనేక భార్యల వల్ల అతని జీవితం పతనస్థితిలో రాజ్యంలో పన్నెండు గోత్రాలు చెదిరిపోయాయి. సొలొమోను తదనంతరము అతని రాజ్యంలో రెండు భాగాలు యూదా లేవీయులు స్వాస్థ్యం మాత్రమే రెహబాము సొలొమోను కుమారుడు పొందుకున్నారు. మిగిలిన పదిగోత్రాలు యెరోబాము పరమయ్యాయి. రెహబాము రాజ్యం బలహీనమైనది. దేవాలయనిర్మాణం 40 సం॥ ఈజిప్టురాజు షేషక్ దండయాత్ర చేసి కొంత సంపద కొల్లగొట్టుకున్నాడు. 400 సం॥ తర్వాత నెబుకద్నేజరు బబులోనునుండి వచ్చి దేవాలయాన్ని పడగొట్టి నిధులు, బంగారం, సంపద దోచుకున్నాడు. దాదాపు 50,000 మందిని చెరపట్టుకొని తీసుకొని వెళ్ళారు.

దేవుడు సైరస్‌కు కలలో దర్శనమిచ్చి కొన్ని ప్రణాళికలను ఆదేశించాడు. 'నిన్ను భూరాజులందరిలో అధికునిగా ఉంచాను. నీవు నా మందిరాన్ని పునరుద్ధీకరించాలి'. దేవుని మాటకు విధేయుడై రెండవ దేవాలయ నిర్మాణానికై ప్రజలను ప్రోత్సహించాడు. అదే స్థలంలో అత్యంత వైభవంగా ఆ దేవాలయ నిర్మాణము పూర్తిచేయగల్గాడు. దీనికి ప్రముఖ పాత్రవహించిన వారు యెరుబ్బాబేలు యెహోషువ సైరస్ తరువాత డారియస్ ఆర్యాన గొప్ప ప్రార్థనాపరులైన ఎజ్రా, హగ్గయి, నెహెమ్యాలు, దేవాలయ నిర్మాణానికి 'కట్టుదము రండి' అని పూనుకొని, సన్బల్లటు టోబీయా వారి హేళనలను భరించి, ఒక చేతితో తాపీని పట్టుకొని మరో చేతితో రక్షణాయుధం చేపట్టి దేవుని మందిర నిర్మించి చిరస్మరణీయులయ్యారు.

**రాతిమీద రాయి నిలువదు అని ప్రభువు చెప్పిన ప్రవచన నెరవేర్పు :**

రాతిమీద రాయి నిలువదని క్రీస్తు దేవాలయం గూర్చి పల్కిన ప్రవచనం నెరవేరింది. మార్కు 3:2. కొంతకాలానికి పర్షియావారు వచ్చి దేవాలయాన్ని పాడుచేశారు. 37 Bc వ శతాబ్దము హేరోదురాజు రెండవ దేవాలయాన్ని పెద్దరాళ్ళతో నిర్మించాడు. ఆ దేవాలయాన్ని విశాలపర్చాడు. 46 సం॥ కాలవ్యవధిలో పూర్తి చేశాడు.

70 AD లో అనగా క్రీస్తు 30 ADలో చనిపోయాడు. చనిపోయి 40 సం॥ తరువాత అనగా 70 AD లో రోమా చక్రవర్తి టైటస్ తిరిగి దేవాలయాన్ని ధ్వంసం చేసి దేవాలయం పూర్తి సంపదను దీప స్థంభము Manorah (7 రెమ్మలు గల దీపస్థంభం) ను కూడా తీసికొని వెళ్ళాడు. కాని ఏడ్పులగోడ పడగొట్టడం చేతకాలేదు. గొప్ప రాతి కట్టడము అతి బలమైనందున కుదరలేదు.

యెరూషలేము ముస్లిముల దండయాత్ర వరకు క్షేమంగా వుంది. యాత్రికులకు ఎన్నో విలువైన సేవలనందించాడు కాన్‌స్టంటైన్. సిలువ మరణశిక్షను తొలగించిన ఘనత కాన్‌స్టాంటైన్‌దే.

**పడమటి గోడ (ఏడ్పుల గోడ) :**

పడమర భాగంలో గోడ గొప్ప ప్రాధాన్యత వహిస్తూ నేటికి యాత్రికులకు ప్రధాన ప్రదర్శన ప్రాంతమై ప్రార్థించుకోగల పవిత్ర స్థలముగా నిలిచింది. మాటీము వారమంతా వేర్వేరు స్థానములో ప్రార్థించుకున్నారు. కాగితాలలో ప్రార్థనా విజ్ఞాపనలను పెట్టి నమ్మకంతో ప్రార్థించాము. పడమర ప్రాంతము గోడ పొడవు 500మీ. 1650 అడుగులు యీ గోడ నిర్మాణములో ఉపయోగించబడిన రాళ్ళు అతి పెద్దవిగా ఉండి దృఢంగా ఉండుటచే వీటిని ఛేదించుటకు ఎవరితరము కాలేదు. మేము ఆ రాళ్ళను తాకి చూచాము. ఎంతో భక్తి భావంతో ఆ ప్రాంతంలో దేవుని గొప్ప వాగ్ధానమును స్వతంత్రించుకొని నిర్మించిన భక్తులను స్మరించి దేవుని కొనియాడాము.

పురుషులు వేరుగా నిలిచి ఆరాధన ప్రార్థనలు చేస్తారు. జవాబు తప్పక దొరుకుతుందనే నమ్మకంతో నేటికి ప్రతివ్యక్తి ఆ చీటీల ప్రార్థనలు గొడలో ఇముడ్చుట అలవాటయింది. ఏడ్పులగోడ వద్దకు వెళ్ళి ప్రార్థించాలనుకునే వారు అక్కడ ఇచ్చే టోపి తప్పక ధరించాలి.

ఏడ్పులగోడకు 8 ద్వారాలున్నాయి. అవి దాటి సాగిపోతే, మోరియ పర్వతము అనగా Temple mount చేరగలము. నేడు సగభాగము పడమటి గోడ కృంగిపోయింది. దేవాలయపు పొడవు 90 +30+45 అడుగులు. వెడల్పు 30' ఎత్తు 45' అడుగులు. నేడు ఆ గోడ పుణ్యక్షేత్ర స్థలంగా అనేకులు ప్రార్ధనలు జరుపుతారు. ఉత్తరాలు ప్రార్ధనలు విజ్ఞాపనలను గోడ సందులలో ఉంచి ప్రార్థిస్తారు. అతిపవిత్రమైన గోడ పడమటి గోడ. ఈ ఏడ్పులగోడ వద్ద దేవుని ప్రసన్నత నిలిచి ఉందని యూదుల నమ్మకము. ఆ దేవాలయం పడమరగా నిలిచింది. ప్రతి ఒక్కరూ దక్షిణ భాగం నుండి ప్రవేశిస్తారు.

**యూదా మకబీ :**

యూదా మకబీ గ్రీకులను జయించి యూదులను విగ్రహాలను పూజించాలని యూదా దేవాలయంలో ఉంచిన గ్రీకులను బాధ పరిచాడు. యెహోషువ సూర్యుని ఆపిన లోయ Ayalom Valley లో జరిగిన యుద్ధ కాలంలో యూదా దేవాలయాన్ని శుద్ధీకరించాడు. ఆ దేవాలయన్ని చూడాలని దీపము వెలిగించగా ఒలీవనూనె గల బుడ్డి కన్పించింది. అది ఆశ్చర్యంగా ఒక్కరోజులో ఖర్చు కాగల దీపంలో నూనె 8 రోజులు. ఉపయోగించడానికి అనువైంది. అదొక అధ్భుత చరిత్ర 7 రెమ్మలు గల దీపస్థంభమే Menorah యిది బంగారు వస్తువు. మధ్య భాగంలో ఉంటుంది. యీ దేవాలయాన్ని 3,5,13,రెమ్మలు గల దీపాలు ఉంటాయి. మధ్యభాగంలో 7 రెమ్మలుగల దీపమే ప్రాముఖ్యమైనది. టైటస్ రాజు యూదులను బానిసలుగా చెరపట్టినప్పుడు దీనిని కొనిపోయాడు. అప్పుడే టైటస్ ద్వారము నిర్మించాడు. అది తీసికొని వెళ్ళిన దారిని ప్రత్యేకంగా యాత్రికులకు చూపించడం వింతగా ఉంటుంది. ఇశ్రాయేలు జాతీయ గుర్తు నక్షత్రము. యూదులు ఇశ్రాయేలు రాష్ట్రానికి అధికారికంగా మెనోరా దీపస్థంభము సింబల్‌గా నిలిపారు.




**యెరుషలేము చరిత్ర వివరాలు :**

దేవుని సృష్టిలో 10 భాగాలుంటే అందులో తొమ్మిది భాగాలు కేవలము యెరుషలేమునకు ప్రత్యేకించారా! అంటే నమ్మగల సత్యం. జ్ఞానం విషయంలో గాని శ్రమలపరంగా గాని అదే పరిమాణంలో నిలిపారు అనేది కూడా సత్యమే. యెరుషలేము గొప్ప అందాలతో పాటు విజ్ఞానము నింపుదలతో శ్రమలపాలైన ఘట్టాల చరిత్ర చిరస్మరణీయములు యెరుషలేము గాలిని పీల్చినంత మాత్రాన జ్ఞానులు కాగలరు అనే సామెత వర్తిస్తుంది. పురాతన రబ్బీలు అభిప్రాయములో యెరుషలేమును చూడనివారు ఎంతో అందాన్ని కనుగొననివారనవచ్చు.

1 రాజులు 11:36. నా నామమును అక్కడ ఉంచుటకు నేను కోరుకొనిన పట్టణమైన యెరుషలేములో నా యెదుట ఒక దీపం. నా సేవకుడైన దావీదుకు ఎల్లప్పుడు మందునట్లు అతని కుమారునికి ఒక గోత్రము నిచ్చెదను. శాశ్వతముగా నేను ఇశ్రాయేలు వారికి అప్పగిస్తాను. బాధపరుస్తాను గానీ, నిత్యము బాధించను.



**యెరూషలేము ఔన్నత్యము :**

1. ప్రపంచానికి మధ్యస్థానంలో యెరూషలేమువుంది. యెహెజ్కేలు 5:5.
2. ఆధ్యాత్మికంగా రక్షణకు ప్రపంచానికి కేంద్రీయ ప్రాంతము. యోహాను 4:22.
3. ప్రవచన పరంగా ప్రపంచంలో తుఫాను రేగిన కేంద్రీయ ప్రాంతము.
4. ప్రపంచ మహిమకు కేంద్రీయ ప్రాంతమని స్పష్టంగా చెప్పవచ్చు. యెషయా. 2:1-5



యెరూషలేము వివిధ నామములు :

1. Salem (peace) : ఆది 14:18 రాజులను ఓడించి వచ్చినప్పుడు సొదొమరాజు అతనిని ఎదుర్కొనుటకు రాజులోయ అను షావేలోయ మట్టుకు బయలుదేరివచ్చెను.

2.City of Peace : శాంతిపట్టణము యెహోషువ 10:17. యెరుషలేము రాజైన అదోనిసెదకు అతని జనులు భయపడిరి. సంధిచేసికొనుట అను శాంతి.

3. Jebusi : యెహోషువ 18:16. లోయ మార్గమున యెబీసీయుల ప్రాంతము యెరుషలేము బెన్యామీను గోత్రమునకు నిర్ధేశింపబడింది.

4. City of David : దావీదు పట్టణము. ఒక నది కలదు. దాని కాలువలు దేవుని పట్టణమును సంతోషపరచుచున్నది. సర్వోన్నతుని ముందర పరిశుద్ధ స్థలమును, అరుణోదయమున దేవుడు సహాయం చేయుచున్నాడు. యెషయ 2:3. కీర్తన 46:4

5. Mountain of the Lord : ప్రభుని పర్వతము. యెరుషలేము నుండి దేవునివాక్కు బయలుదేరును. యాకోబు దేవుని మందిరము నకు యెహోవా పర్వతమునకు మనము వెళ్ళుదము రండి.

6. Ariel : (Lion of God or hearth of God. Isaiah 29:1-2,7. అరియేలు పట్టణము దావీదు దండు దిగిన పట్టణము. యుద్ధం చేయువారు బాధపెట్టువారిని దేవుడు చేస్తాడు.

7. Holy City :పరిశుద్ధపట్టణమైన యెరుషలేమా నీ సుందరవస్త్రమును ధరించు కొనుము. యెషయ 52:1

8. Zion of the holy one of Isarel : యెషయ. 60:14. యెహోవా పట్టణమనియు, ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుని సీయోనని నీకు పేరుపెట్టబడును. యెషయ. 62:4. పాడైనదని నీ దేశముగూర్చి చెప్పబడదు. హెప్సీబా (ఇష్టురాలు) అనియు బ్యూలా (పతివ్రత) అనియు నీ భూమికి పేర్లు పెట్టబడును.

యెరుషలేముపై దండెత్తినవారు :

శాంతికి నిలయమైన యెరుషలేమును అశాంతి పాలు చేయడానికి దండెత్తిన వారనేకులు. 1.బబులోనువారు, 2.మాసిదోనియవారు, 3.టోలమిస్, 4. సెలూకయులు, 5.రోమన్లు, 6. బైజంటైనీయులు, 7.పర్షియన్లు, 8.క్రూసేడర్లు, 9. హెల్లేనిస్టిక్, 10. మంగోలియా, 11. Mamelukes, 12.టర్కీవారు, 13. బ్రిటీషువారు. యెరుషలేము నెదుర్కొని అశాంతి చేయగా రక్తభూయిష్టమైన చేదు అనుభవాలతో నిండిన చరిత్ర గలది. యెరుషలేము పరిశుద్ధమైన పవిత్ర పట్టణము. ఎన్ని దెబ్బల తాకిడికి తట్టుకున్న యెరుషలేము చారిత్రాత్మకంగా అన్ని ప్రాంతాలలో గుర్తింపుతో చిరస్మరణీయంగా గణనీయమైన గుర్తింపుగలది.

**యెరూషలేము దేవుని రాజరికము, ఔన్నత్యము గూర్చి విలువైన పాఠాలు నేర్పుతుంది.**

1. యెరుషలేము ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ఉత్తేజంతో, ప్రాముఖ్యమైన ప్రాంతాలతో, ప్రకృతి దృశ్యాలతో, వైభవంతో తులతూగే గొప్ప సంస్కృతి, వైభవాల పరంపర తరతరాలుగా నాటి నాగరికతను, గొప్ప చారిత్రాత్మక వివరాలను స్పష్టంగా అందిస్తుంది.

2. యెరుషలేము పవిత్రత గత వైభవాల సంపుటి ప్రతి అణువుగా స్పష్టీకరిస్తూ నవీన చరిత్రకు అనుబంధాన్ని కల్గిస్తూ గుర్తుంచుకో గల ప్రాంతం.

3. కీర్తన 122:6.దీనికోసం ప్రార్థించాలని అభివృద్ధి కాంక్షించాలని బైబిలులో స్పష్టంగా ఉంది. యీ అద్భుత సహజ సంపదలకు నిలయమై, అతి విలువైన ద్రవ్యకాలలో పొందిన నిధులతో అలరారు తుంది. వివిధ సంస్కృతులకు పుట్టినిల్లు.

4. ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులకు యూదులకు, మహమ్మదీయులకు యాత్రాస్థలమై ఒక ప్రత్యేకత సంతరించుకుంది.

5. తరతరాలుగా యెరుషలేము ఎందరో హృదయ తలంపులను ఆనందగానాలతో మీటి తరింపజేస్తుంది. మనస్సులను రంజింపజేసి ఆహ్లాదభావాలతో నింపుతుంది.

6. ఎందరో అధికారులను, రాజులను, ప్రవక్తలను కవులను, విశ్వాసులను రాజకీయవేత్తలను స్పందించి ఉత్తమ జ్ఞాపకాలను మిగిల్చింది.

7. దావీదు రాజు మొదలుకొని ప్రధాన పట్టణంగా స్థిరపరచినది మొదటిగా యూదులకు మాత్రమే కాదు సర్వప్రపంచానికి కలలపంటగా నిలిచింది. అనేక ప్రజల ప్రార్థనలకు పెన్నిధి క్రొత్తరాష్ట్రానికి ముఖ్యపట్టణము.

8. పునరావస్తు ప్రదర్శన శాలలు సహజ ప్రకృతితో అలరాలు అందమైన దృశ్యాల నిలయము రాబోవుతరాలకు కూడా యాత్రికుల అలరించే విలువైన కార్యక్రమాలు నిర్వహించగల సమర్థతగలది. 2000 సం॥ చరిత్ర గుర్తింపుగా యీ ప్రాంతంలో ఘనమైన వేడుకలు జరుపుకున్నారు.

9. ప్రపంచంలో అతి సుందర ప్రాంతమిదే ప్రాచీన నూతన వైభవాన్ని కన్నులారా తిలకించి మైమరచే స్థలము ప్రపంచంలో యెరుషలేమని నొక్కివక్కాణించ గలము.

10. రెండవ దేవాలయ నిర్మాణ విశేషాలు దాని ఉనికి, ఆనాటి western wall పడమర గోడ జగత్ ప్రఖ్యాతిగా ప్రార్ధనలకు నెలవుగా నిలిచింది. యిది దేవుడు ఆశీర్వదించిన పట్టణం.

**యెరూషలేము గుమ్మాలు :**

1. జాఫా రేవు పట్టణానికి దారితీసే జాఫా గుమ్మము, 2. చాల సంవత్సరాల క్రితం తుర్కులు మూసివేసిన బంగారు గుమ్మము, 3. స్తెఫను గుమ్మము, 4. ఏడ్పులగోడకు సమీపంగా వుండే పెంట గుమ్మము. 5.హేరోదు అంతిప ఇంటికి సమీపంగా వున్నందు వలన అలా పిలువబడుతున్న హేరోదు గుమ్మము 6. తూర్పు గుమ్మము, సీయోను గుమ్మము, 7. నూతన గుమ్మము, 8.దమస్కు గుమ్మము అని అరబ్బులు పిలిచారు.

**స్తెఫను ద్వారము**


శత్రువులను క్షమించు గొప్ప హృదయం స్తెఫను అంతిమయాత్రలో గ్రహించి స్తెఫను క్రీస్తువలె క్షమించు మనస్సు కల్గినట్లే ప్రతివ్యక్తి కూడా క్రీస్తును అనుసరించుట సాధ్యమని తెలుసుకున్నాను. రెండు దేవాలయాలను ప్రధమ హతసాక్షి అయిన స్తెఫనుకు అంకితమిచ్చారు. అపో. 6,7 అధ్యాయాలలో విరాలున్నాయి. యెరుషలేము ద్వారాలలో స్తెఫను ద్వారం త్యాగానికి గుర్తు. యీ స్థలంలో ప్రాచీన గ్రీకులు స్తెఫనుకు క్రీస్తుపై గల అపారప్రేమను గౌరవించి, గౌరవార్ధం నిర్మించారు. రెండవచర్చి దమస్కు గేటు వద్ద క్యాథలిక్కుల నిర్వహణలో ఉంది. యిది పాత యెరుషలేము ప్రాంతంలో ఉంది. బైబిలు చరిత్ర చదివే విధ్యార్ధులకు వేతనాలందించు భారముంది. పాత యెరుషలేము పూర్తిగా చూడాలంటే యాత్రికులీ స్థలమును ఎన్నుకొని చూచి ఆనందిస్తారు.

**యెరూషలేము నమూన :**


యెరుషలేము పట్టణ భూభాగాన్ని 1:50 నిష్పత్తిలో ప్రతి ప్రాంతాన్ని ఒక చక్కని నమూనా తయారుచేసి యాత్రికుల దర్శనార్ధం అతి వైభవంగా అతిస్పష్టంగా అందంగా నిర్మించారు. అది చూస్తే చాలు దాని ఘనత అవగాహనమగు రీతిగా చాల కృషి, తెలివితో నిర్మించారు. దాని నిర్మాణములో పాలరాయి, రాళ్ళు చెక్క, రాగి, ఇనుము ఉపయోగించారు. మాకు తోడుగానున్న గైడ్ యూదుడే. అతి నేర్పు ఓర్పుతో సవివరంగా తెల్పాడు.

**యెరూషలేము :**


పవిత్రప్రాంతాలలో అతి పరిశుద్ధమైన ప్రవక్తల పట్టణము. దేవునికోరినది, ప్రార్ధించవలసిన బాధ్యతగల విలువైన స్థలము. శాంతికి నిలయమైనది ఆశీర్వదింప బడిన పట్టణము. ఎన్నోవందల నామాలతో అలరారుతూ ప్రపంచ వ్యాప్తంగా పవిత్రంగా యూదులచే ఆరాధింపబడుతూ మూడు



1



2



3

జాతుల వారికి ప్రాముఖ్యత సంతరించుకొనిన పుణ్యక్షేత్రంగా అత్యంత వైభవంగా కొనియాడబడు స్థలము. క్రీస్తు అంతిమ యాత్రలో యెరుషలేమునందు, దీనికి సమీప ప్రాంతాలలో ఎక్కువకాలము గడిపారు.

ఒలీవకొండపై ఏకాంత ప్రార్ధనలతో గడిపారు. యెరుషలేములో బోధించారు. ఎంతో కాలంగా మెస్సియా కోసం ఎదురుచూచేవారికి తగిన జవాబిచ్చారు. వంకరలు తిరిగిన గరుకు రాళ్ళపై క్రీస్తు నడిచారు. చివరిగా యెరుషలేములో సంచరించారు. ఈ ప్రాంతాలలోనే ప్రతివ్యక్తి కోసం ఘోర బాధలు సిలువను మోస్తూ సాగి గొల్గొతాలో విలువైన రక్తం కార్చి విలువైన ఏడు అమూల్యమైన సందేశాలిచ్చారు. ఆరోహణమై 40 రోజుల వ్యవధిలో ఎన్నో అప్పగింతలు తెల్పుతూ పరిశుద్ధాత్మగూర్చి వాగ్దానమిచ్చి ఆరోహణుడై పావనుడయ్యాడు. తిరిగి వస్తానని చెప్పిన ప్రాంతమిదే.

యూదులు హెబ్రీభాషలో యెరుషలేము దీని పరమార్ధమేమనగా వారి గతాన్ని ప్రతిబింబింప చేసేది. వారి భవిష్యత్తును నిరీక్షింపజేసేది అని అర్ధము. యిదే దావీదు పట్టణము.


మోరియా పర్వతముపై అబ్రహాము ఇస్సాకును బలి అర్పించిన స్థలము. సొలొమోను దేవాలయము మొదటిగా కట్టబడినది. మహమ్మదీయులు మూడవ పుణ్యక్షేత్రంగా ఎన్నుకొని దీనిని స్వాదీనపర్చుకున్నారు. భూలోకమంతా ఘనంగా స్మరించే గొప్ప చరిత్ర కలిగి యాత్రికులను విపరీతంగా ఆకర్షించి ఆహ్లాదనిలయమైంది. యెరుషలేమునుద్దేశించి యెరుషలేమా... సలామా లేఖుం అనే పాట చాల ప్రాముఖ్యత వహించగా మా గైడ్ ఆనందంగా పాడుతూ మాతో



5



6



పాడించారు. ఎంతో ఉత్సాహంతో చప్పట్లు కొడుతూ గానాలు చేశాము.ఎందరో విశ్వాసులు దీని క్షేమము కొరకై, శాంతికై వాక్యాధారంగా లోబడి ప్రార్థిస్తూనే ఉన్నారు.

**యెరూషలేము పవిత్ర పుణ్యక్షేత్రం :**

1. ఏ మూల చూచిన, ఏ ప్రాంతంలోనైనా తరతరాల పరంపరఖ్యాతిని కళ్ళారా చూస్తూ తన్మయులై దేవుని స్తుతించి ఆరాధించుటలో ప్రముఖులుగా నిలుస్తారనేది సత్యం. నేడు ఆధునిక కళలకు పుట్టిల్లుగా అనేక దేశాల సంస్కృతులకు నిలయంగా ప్రపంచం నలుమూలల నుండి యాత్రికులు అవిరామంగా దర్శించి తరిస్తున్న ప్రాంతం. మూడు మతాల కలయికగల యీ ప్రాంతంతో సాటి మరొకటిలేదు.

2. యెరుషలేము శాంతి కోసం ప్రార్థించమన్నారు. దీనిని ప్రేమించువారు అభివృద్ధిలో ఉంటారు. కీర్తనలు 122:6. యింతటి మధురానుభూతి మిగిల్చిన అత్యంత సుందరపట్టణము. సహజ ప్రకృతి సంపదతోపాటు చరిత్రఘట్టాల పునాదిగా ఎన్నో సంస్కృతుల నిలయంగా సాంస్కృతిక కళాత్మక పెన్నిధిగా అలరారుతుంది.

3. ఎన్నో తరాలుగా ఎందరికో యెరుషలేము హృదయంగా, ఆత్మగా తేజరిల్లుతుంది.

7



8



4. యూదులకు క్రైస్తవులకు మహమ్మదీయులకు ఒక ప్రత్యేక గుర్తుగా, ఒక ప్రత్యేక వినోద యాత్రా స్థలముగా పవిత్ర పుణ్యక్షేత్రంగా, ఎన్నో మిలియన్ల ప్రజలు విచ్చేసి తరించే ప్రాంతమే యెరుషలేము. ఎందరో రాజులు, చక్రవర్తులు సైన్యాధిపతులు, ప్రవక్తలు, గాయకులు, పండితులు, కవులు, రచయితలు, విశ్వాసులు, రాజకీయ వేత్తలు రాణించిన పుణ్యభూమి.

5. 'ఎందరో మహానుభావులు వారి జ్ఞాపకాలు మన జీవితాలను వెలిగిస్తాయి'. వారి జ్ఞాపకాల్ని తరతరాలకు అందించే వీరి జీవిత పుటల్లో వారి అడుగుల్లో అడుగు వేస్తూ గత మహిమను గుర్తుంచుకోవాలనే దీన్ని పఠించే చదువరులకు మనవి.

6. రాజైన దావీదు చరిత్ర మొదలు యెరుషలేము ప్రాముఖ్యత సంతరించుకుంది. ప్రపంచ వ్యాప్తంగా అనేకమంది ప్రజలు యెరుషలేము కొరకు విజ్ఞాపన ప్రార్ధనలు చేస్తున్నారు.

7. యెరుషలేములో ఎటుచూచినా అత్యంత సుందర ఆధ్యాత్మిక దృశ్యాలు ప్రకృతి సౌందర్యాలు, పురావస్తు ప్రదర్శనలు అలరారుతుంది.

ప్రపంచమంతటినుండి యాత్రికులు విచ్చేసే యాత్ర స్థలంగా చారిత్రాత్మక స్థానాలు అపురూపమైనవిగా బైబిలు కాలంలో జీవిస్తున్న అనుభూతినిస్తూ బైబిలు సత్యాలను సుస్పష్టంగా చూచి తరించే భాగ్యాన్నిస్తుంది. యిటీవల 2000 సం।। వేడుకలు అతి వైభవంగా జరుపుకుంది. దీని ప్రాధాన్యత ప్రగతి, వైభవం యిదే విధంగా తరతరాలుగా కొనసాగాలనే తీవ్రప్రయత్నాలు చేస్తూ దీని సహజ సంపదను కనురెప్పలా కాపాడుతూ నిత్య కళ్యాణం పచ్చతోరణ వైభవంలో కొనియాడబడు యెరుషలేము. ప్రపంచంలో అత్యంత సుందరమైన పట్టణమే యెరుషలేము పట్టణవీదుల్లో ప్రయాణము, time tunnel, కాల సొరంగంగా పోలిస్తే ఆధునిక, పురాతన ప్రాంతాల కలయిక కాలం సుడులు తిరిగిన అనుభవం ప్రాచీన పవిత్రస్థలాలు సందర్శన, ఆధునిక కళాత్మక స్థలాలు మిళిత ప్రాంతాలు వింత అనుభవాన్నిస్తాయి.

**దావీదు పట్టణము :**

4000 BC సం।। క్రితం చరిత్రగలది. హిజ్కియా కాలంలో పరిశుద్ధమైన నీరు పట్టణంలోనికి సొరంగ త్రవ్వకాల ద్వారా నీటి సరఫరా అత్యంత ఆశ్చర్యచకితుల్ని చేస్తుంది. చేతితో సుత్తితో త్రవ్వితే వింత ఆరోహణమయిన ప్రాంతాన దేవాలయం ఒలీవల కొండ ప్రాంతం దర్శన అతి ప్రాముఖ్యమైనది. అతి ప్రాచీనమైన రాణి హెలెన్ చర్చి ఎఫస్సిస్ చర్చి. Mt. Olive బజారు ప్రముఖ ప్రాంతాలు దర్శనార్ధం నిలిచాయి. సమాధులు అబ్షాలోము దావీదు కుమారుని సమాధి. జకర్యా సమాధి, గెత్సమనె largest ఒలీవచెట్టు మేరీ మగ్ధలేనే చర్చి హిన్నోము లోయ కిద్రోనువాగు చూచాము.

9. యేసు యెరుషలేముతట్టు తిరిగి యేడ్చాడు. సొంతవారు అంగీకరించలేదు. Branches of olive గొప్ప పేరు. oil light వెలిగించబడింది. యూదా ముద్దుపెట్టుకొని అప్పగించిన స్థలము.

కయప యిల్లు. పొంతిపిలాతు అప్పగించిన స్థలం. పేతురు యేసును ఎరుగనంటే కోడి కూసిన స్థలం. యోహాను 21 యేసు మరణం కొరకు నడిచిన స్థలం. ఎలా ఆరోహణమయ్యాడో అలాగే తిరిగి వస్తాడు. మత్తయి 226:36.

## The high court

న్యాయస్థాన భవనం చాలా విశాలమైన అందమైన భవనము. ఇశ్రాయేలు చరిత్రకు ప్రముఖగుర్తుగా నిలిచింది.

Govt Center : ప్రధాన మంత్రి నివసించే భవనం, తదితర ఆఫీసర్ల భవంతులు అందంగా తీర్చి దిద్దబడి అనేకులు దర్శించి ఆనందించే రీతిగా కట్టారు.

Museuns : ప్రత్యేక ప్రదర్శన శాలలు వివిధ రంగాలలో ప్రజ్ఞను చాటించేవిగా ఆలరిస్తున్నాయి.

Exhibition hall : 1. (Israel) ఆధునిక యువతకు ఆకర్షణీయమైన ప్రాముఖ్య స్థలంగా పరిగణిస్తున్నారు. పెద్దగ్రంథాలయం ఎంతో వ్యయంతో నిర్మించారు. దీని గొప్ప రూపం చూడడానికే కాదు కళాత్మకమైన అందమైన తోటిదృశ్యాలు ఆహ్లాదాన్నిస్తాయి.

ప్రాచీన కళాఖండాలు, గతవైభవాన్ని చూపించే విలువైన ఖరీదైన అపురూపమైన వస్తువులను భద్రపరిచి ప్రదర్శనలో పెట్టారు. ప్రపంచమంతటిలో ఎక్కువ వస్తు సముదాయాన్ని ఒకేసారిగా చూడగల ఏకైక ప్రదర్శనాస్థలం యెరుషలేముకు గొప్ప పేరుతెస్తుంది.





## ఒలీవకొండపై దేవాలయము

అనేక దేవాలయాలు నిర్మించారు ఆ వివిధ దేవాలయాల్లో క్రీస్తు ఒలీవల ప్రాంతాల్లో గడిపిన సంఘటన వివరాలన్నీ లిఖించబడ్డాయి. బైజంటైన్, క్రూసేడర్ల కాలంలో కట్టబడిన. దేవాలయంపై పునరుద్ధీకరించిన అందమైన కట్టడాలు నేడు అనేక యాత్రికులను ఆకర్షించి ఉల్లసింపజేస్తున్నాయి. పాతవైభవాన్ని వెలికితీసి క్రొత్త అందాలు సంతరించుకున్న నూతన భవనాలు అత్యంతసుందరమైనవి.

**క్రీస్తు ఆరోహణ దేవాలయం :**

క్రీస్తు ఆరోహణ సమయంలో మీరు శక్తిని పొందుతారు అని చెప్పారు. 4వ శతాబ్ధపు AD లో అనేక దేవాలయాలను నిర్మించారు. తెరువబడినట్లున్న గోపుర కట్టడంలో క్రీస్తు పాదాలు ఒక రాయిపై ముద్రించినది నిలిపారు.

12 శతాబ్దంలో ముస్లింలు స్వాదీనపర్చుకొని దానిని మసీదుగా మార్చారు. గోడలు


అబ్షాలోము నిలిపిన స్థంభం, రాజ్యకోసం కన్నతండ్రి దావీదు మీద తిరుగుబాటు చేసి చివరికి అతడు సంపాదించు కొన్నది ఇదొక్కటే!

మూసారు. వాస్తవంగా క్రూసేడర్లు నిర్మించిన ప్రాంతము అట్లే భద్రంగా ఉంది. క్రీస్తు అపురూప పాదాలు ముద్రలను చూచు ధన్యత ఎంతైన గొప్పది!

**ఒలీవల కొండ :**

నిరీక్షణ కల్గి ఉండాలనే పాఠం నేర్పుతుంది. క్రీస్తు భూలోకాన్ని విడిచిన భూభాగం ఒలీవల కొండ ప్రాంతమే. యెజ్రెయేలు లోయలో హర్మగెద్దోను యుద్దము జరుగనై యుంది. ఒక నది మధ్యధరా సముద్రము నుండి యెరుషలేము ఆ తర్వాత మృతసముద్రానికి ప్రవహిస్తుంది. అన్ని దేశాలనుండి జనులు రాజాధిరాజును ఆరాధించడానికి వేంచేస్తారు. "తూర్పుతట్టు ద్వారమునకు తొడుకొని పోయెను యెహెజ్కేలు 43:44 అధ్యాయము తూర్పు ద్వారమైన బంగారు ద్వారం ద్వారా క్రీస్తు యెరుషలేముకు వస్తారు. ప్రకటన 22:20. క్రీస్తు రమ్ము అని యోహాను భక్తునితో సహకరించి ఆహ్వానించు ధైర్యము నీకు ఉందా? నిరీక్షణ అనే పాఠాన్ని నేర్పుతుంది. క్రీస్తు ఆరోహణమైన స్థలానికే తిరిగి వస్తారన్నది నిరీక్షణ.

**ఒలీవల కొండ (తోట)**

జెకర్యా 12:14, ప్రకటన19 అధ్యాయం. కెద్రోను వాగుమీదుగా యెరుషలేముకు తూర్పుగా ఉంది. సముద్రమట్టానికి 2640 అడుగుల ఎత్తులో, టెంపుల్ మౌంట్‌కు 318 అడుగుల ఎత్తులో

నిలిచింది. దక్షిణభాగంలో రష్యన్లు నిర్మించిన సనాతన చర్చి ఉంది. క్రీస్తు ఆరోహణమగు ప్రాంతమిదే. అపో. 1:9–11, ఏరీతిగా పరలోకమునకు వెళ్ళుట మీరు చూచారో అదేరీతిగా తిరిగి వచ్చును. అప్పుడు వారు ఒలీవలవనము నుండి యెరుషలేముకు వెళ్ళిరి. 'ఆ దినమున యెరుషలేము ఎదుట తూర్పు తట్టుననున్న ఒలీవకొండ మీద ఆయన పాదములుంచగా, ఆ భూభాగము విభాగింపబడి లోయ ఏర్పడును. దేవుడైన యెహోవా ప్రత్యక్షమగును'. జకర్యా 14:4. ఎంత గొప్ప నిరీక్షణాధార వాగ్ధానము!

**ఒలీవకొండ వివరాలు :** యెరుషలేము పవిత్ర క్షేత్రాలలో అతి ప్రాముఖ్యతగల ప్రాంతంలో ప్రజాదరణ పొందింది. యేసు జీవితము ఆ ప్రాంతంలో కేంద్రీకృతమైంది. యిదే కొండపై దేవాలయం పడగొట్టబడుతుందన్నారు. మార్కు 14:26,42 . క్రీస్తు ఒలీవలకొండపై ప్రార్థించడానికి వెళ్ళారు. యోహాను 18:1–2. యూదా ఇస్కరియోతు ముద్దులతో క్రీస్తును అధికారులకు అప్పగించిన స్థానము. ఆరోహణమందు దూత శిష్యులతో చివరిగా వాగ్ధానమిచ్చిన స్థలమిదే. భవిష్యత్తులోపవిత్రమైన, ప్రాముఖ్యత గల ప్రాంతం. యెహె. 11:23. యెహెజ్కేలు బబులోను దర్శనము ఆధారంగా ఆ పర్వత తూర్పు భాగంలో దేవుని మహిమ ఆ దేవాలయము నుండిదూరమగునని తెల్పారు. ఆయన మహిమ పట్టణములో నుండి పైకెక్కి పట్టణము తూర్పుదిశనున్న కొండకు పైగా నిలిచెను. ఆ కొండ ఒలీవకొండ. ఆ దినమున యెరుషలేము ప్రాంతము కెద్రోనువాగు, యెహోషాపాతు లోయ, యూదులను విమోచించగల నిరీక్షణ కల్గించునని యోవేలు ప్రవచించాడు. యోవేలు. 2:30,3:3. సీయోను కొండ పరిసరాల్లో యూదుల సమాధులున్నాయి.

**పాతనిబంధనలో కొన్ని వివరాలు :**

1. మోరియాకొండ ప్రాంతమంతా 35 ఎకరాల విస్తీర్ణతగలది. ఆది 22:1–2. ఒక మోరియా కొండపై అబ్రహాము ఇస్సాకును బలిగా అర్పించాడు. యెహోవా యీరే, యెహోవా చూచుకొనును అన్నమాటను బట్టి ఇస్సాకు రక్షించబడి గొర్రెను సిద్ధపరిచిన చోటు.

2. దావీదు యెబూసీయుల వద్ద సొమ్మిచ్చి ఆ ప్రాంతంలో కళ్ళము ప్రాంతము కొన్నాడు. 2 సమూయేలు 24:18–25, సొలొమోను కట్టిన దేవాలయాన్ని 586 AD లో బబులోను వారు పూర్తిగా ధ్వంసం చేశారు. 2 రాజులు 25, ప్రజలు చెరపట్టబడ్డారు. ఎన్నోవేల గొర్రెలు ఎద్దులు దహనబలిగా అర్పించ బడ్డాయి దీనిని 7 సం॥ల కాలంలో కట్టారు.

3. 2 దిన. 3:1–2, 1 రాజులు 8:62 యిది 10 శతాబ్ధం AD లో నిర్మించారు. సొలొమోను మొదటి దేవాలయాన్ని ఇదే సర్వ ప్రపంచానికి కేంద్రస్థానం. విశ్వానికే పునాది అని యూదుల నమ్మకము.

4. రెండవ దేవాలయ నిర్మాణము. ఎజ్రా 3:8–13, 4:23–24, 5:1–5. జెరుబ్బాబేలు కట్టించిందన్న వివరాలు ఎజ్రాలో చూడగలము.

5. హేరోదు 5–5 AD లో నిర్మించారు. 20 AD లో ఆ దేవాలయన్ని విస్తరించి రెండవ దేవాలయాన్ని పునరుద్దీకరించారు.

6. లూకా 2:2, లూకా 2:42 యేసు దేవాలయములో ప్రవేశించుట.

7. యోహాను 2:13–14 క్రీస్తు క్రయవిక్రయం చేయువారిని తరుముట.

8. యేసు పర్ణశాల పండుగలో ప్రవేశించుట. యోహాను 7:10.

9. మత్తయి 21:3 23:36, పరిసయ్యులను సద్దూకయ్యులను విమర్శించుట.

10. హేరోదు దేవాలయం గూర్చి శిష్యులు క్రీస్తుకు తెల్పుట. మత్తయి 24:1–2

11. క్రీస్తు శిష్యులు దేవాలయములో ప్రార్థించుటకై ప్రవేశించుట. అపొ. 3:1. హేరోదు 37యూదయ రాజుగా నమోదు చేయబడిన తర్వాత క్రీస్తు పుట్టుకకు పూర్వం, ఆ దేవాలయాన్ని అతివైభవంగా ఆ దేవాలయాన్ని అత్యంత వెలవిచ్చింది. రమ్యమైన అరాధనా ప్రాంతంగా మలచాడు. సరిహద్దులను విశాలపరచి అర్ధ వలయాకారాలతో కళాత్మకంగా ఆకర్షణీయంగా అలంకరించాడు. అప్పటినుండి యిప్పటివరకు వీరి ఆధీనంలో ఉన్నాయి. ఆరాబిక్‌లో దీనినే El Haramesh Sharif  Noble Santuary, ఉన్నత పవిత్ర ఆరాధనా స్థలం

**త్రవ్వకాలలో నిధులు** :

ఈ దేవాలయ క్రింది భాగములో త్రవ్వకాలలో విలువైన సత్యాలు కనుగొన్నారు ఒట్టోమన్ కాలంలో యీ వివరాలన్నీ బహిరంగంగా వెలుగులోనికి వచ్చాయి. దేవాలయపు గోడలు, కొన్ని పరికరాలు కాలము వివరాలున్నాయి.

Church of St. Ann

బేతస్థ కోనేరునకు అత్యంత సమీపంలో 1130 సం॥లో క్రూసేడర్లు పెద్ద చర్చి భవనాన్ని నిర్మించి మరియ తల్లి అన్నమ్మ గార్కి అంకితమిచ్చారు. దీనిని రోమన్ల పద్దతిలో నిర్మించారు. పవిత్రప్రాంతాలలో క్రూసేడర్లు ఎన్నో దేవాలయాలను నిర్మించారు. వీటిలో ప్రాముఖ్యమైన చర్చిభవనమే అన్నమ్మ దేవాలయము. క్రూసేడర్లు ఓడిపోయిన తర్వాత ముస్లిము పరిపాలనలో సలాడిన్ చర్చి ప్రాంగణాలన్ని ఇస్లాం విశ్వాసం ప్రబలుటకు పాఠశాలలుగా మర్చాడు. 1856లో యుద్ధము రాగా ఒట్టోమన్ టర్కీలు ప్రాన్సు వారికి కృతజ్ఞతగా యిచ్చారు. యుద్ధంలో సహకారం కోసమే యిచ్చారు. దేవుని దయవల్ల అది పూర్వ వైభవాన్ని పునరుద్దీకరించారు. Stephens Gate Sheep gate or lions gate, అపో. 7:56–60 యిదే స్థలంలో స్తెఫను హతసాక్షిగా మరణించాడు.

## The tower of Daniel Musem The catedel

రాజకట్టడం దావీదు కోట దాని మ్యూజియం ప్రదర్శనా స్థలం. జివ్వాగేటుకు సమీపంగా పడమర కొండ దాపుగా ఈ రాజకోట నిలిచివుంది. యెరుషలేమునకు కొండ గుర్తుగా నిలిచిన గతంలో ఘనతవహించిన రాజులు కట్టినదే ఈ రాజకోట. యిది గత వైభవాన్ని చరిత్రను చాటుతుంది. అన్ని తరాలలో ఒకొక్క మెట్టుగా జరిగిన అనుభవాల పరంపర చాటే ప్రదర్శన కడువింతగా ఉండి యాత్రికులను తన్మయుల్ని చేస్తుంది.

ప్రాచీన వస్తువులతో నిండిన తోట ఆకర్షణీయంగా ఉంటుంది. వేసవిలో ఆధునిక పరికరాలతో చూపే చూడముచ్చట గొల్పే సినిమా ప్రదర్శనలు నాటి నేటి వైభవాన్ని చాటుతాయి. ప్రతి రాయి ఏదో ప్రభోదాన్ని అందించగలవనే విశ్వాసాన్ని కల్గిస్తాయి. యెరుషలేము పట్టణ గత చరిత్రా విశేషాలు చూచిన వారికి నోరు తెరచి ఆహా! ఎంత గొప్ప విలువైన చరిత్ర అని సంబరంతో ఆశ్చర్యచకితులౌతారు.

## New City of Jerusalem

### Mishkenot Sha'ananim

ప్రాముఖ్య నివాసస్థానం పడమర సీయోను కొండప్రాంతంలో ఉంది. 1860 లో Moses Monlefore, Yehowda Towro యిద్దరూ కలిసి కనుగొన్నారు. వారి ప్రధమ యిండ్లు, కళాత్మకమైన వారి అంతస్తుల నమూనాలు ఆకర్షణీయంగా ఉంటాయి.

### Mishkenot shanam

నివాసంతో పాటు వారు ప్రబలిన పరిస్థితిని బట్టి పెద్ద ఇశ్రాయేలు ప్రాంతంగా మారింది. యెరుషలేములో రాళ్ళచేతనే అనేక గృహాలు నిర్మించబడ్డాయి. యిదే యెరుషలేము అందానికి చిహ్నం.

### The Knesset

ఇశ్రాయేలు పార్లమెంటు అంటారు. 120 Members ఉంటారు. అది ప్రత్యేక భవనం. James De Roluschild కుటుంబమిచ్చిన ధనంతో నిర్మించారు. 1966లో యిది నేటి స్థానంగా మార్చారు. దీనికి సమీపంలో Knesset or enorelh 7 రెమ్మలు గల దీపస్థంభము. ఇశ్రాయేలు రాష్టానికి గుర్తు. బ్రిటన్ వారు ఇశ్రాయేలువారికిచ్చిన బహుమానం. ప్రముఖ శిల్పకారుడైన Benno Elkan చే రూపొందింపబడింది. ఇశ్రాయేలు మొత్తం చరిత్ర నాటి పట్టాలు, ప్రముఖఘట్టాలన్నీ వివరంగా చిత్రరూపంలో లిఖించారు.




# హెబ్రోను

పవిత్ర క్షేత్రాల అతి ప్రాచీన పట్టణమే హెబ్రోను. అది సారవంతమైన భూమిగా అనేక నీటి ఊటలతో, పర్వతప్రాంతాలు రహదారులలో నిర్మితమైనందున చాలా మందికి నివాస యోగ్యమైంది. యెరుషలేముకు 35 కిమీ (22మైళ్ళ) దూరంలో కాస్త దక్షిణంగా సరిహద్దు ప్రాంతంగా ఉంటుంది. అబ్రహామును బట్టి దీనికి ప్రాముఖ్యతవచ్చింది. ఆది 13:18. Oaks of manre 3 member (Elonoi manre). దేవుని పక్షంగా ముగ్గురు సమీపించి శారాకు కుమారుడు పుట్టునని ప్రవచించారు. 2సమూయేలు 2:11

దావీదు యెరుషలేము ముఖ్యపట్టణంగా చేయడానికి ముందుగా $7^{1}/_{2}$ సం॥ హెబ్రోను ముఖ్యపట్టణముగ (యూదా) ను ఏలాడు. ఆ తరువాత Hellenstc perod నుండి Othoman period వరకు పవిత్రప్రాంతాలలో యూదులకు యెరుషలేము, సాఫిద్ తిబిరయా యివన్నీ పవిత్ర ఆరాధనా ప్రాంతాలే.

The cave of Machpelah

ఆది 23. హెబ్రోను ప్రాంతానికి ఎదురుగా ఉన్న స్థలాలను Ephron the Hithite శారా కొరకు కొన్నాడు. ప్రాముఖ్య స్త్రీలకు ప్రత్యేకింపబడిన సమాధుల తోటయిదే రిబ్కా, లేయా వీరంతా అక్కడే సమాధి చేయబడ్డారు. ఆది 49:29-32. రెండవ దేవాలయ కాలంలో జ్ఞాపకార్ధంగా పెద్దకట్టడం కట్టబడింది. దానికి చాల మంది ద్యాన మార్గాలు చేయబడింది.




# బెతెస్త కోనేరు.

యోహాను 5:1-15 అసహాయుడిగా నిల్చిన 38 సం॥ వ్యాధిగ్రస్తుడిని క్రీస్తు స్వస్థపర్చుట.

A lesson on compassion of Jesus for the helpless people

అసహాయులపట్ల దేవుని అపార దయ ప్రేమ పాఠం తెల్పుతుంది.

యిది బెరాకా లోయ వద్ద ఉంది. యీ ప్రాంతము రెండవ దేవాలయ నిర్మాణమైన (sheeps pool) ప్రాంతంలో గొర్రెల సరస్సును పోలివుంటుంది. యీ సరస్సులన్నీ స్వస్థతకై ఏర్పాటు చేయబడినవి. Byzantine బైజెంటైన్ కాలంలో పక్షవాతరోగులు స్వస్థత పొందినవారి గౌరవార్థము విశాలమైన దేవాలయాన్ని నిర్మించారు. యిదే ప్రాంతంలో క్రీస్తు తల్లి మరియ జన్మ స్థలముగా గుర్తించారు.

## Mode of Jerusalem

second temple period. 1:50 Scale లో యెరుషలేము పట్టణం నమోను అతి సుందరంగా అద్భుతంగా చిత్రించారు. విలువైన పదార్థంతో సహజ అందాలతో అలరారుతుంది. యిది రెండవ దేవాలయ కాలంనాటి ఉనికిని సూచిస్తుంది. అన్నిగోడలు కట్టడాలు వివరంగా నిర్మించ బడ్డాయి. బహిరంగ భవనాలు దుకాణాలు,, నివాస గృహాలు అన్నీ వున్నాయి. Jevel in the crour. కిరీటంలో ఆణి ముత్యమున్నట్లు హేరోదు రాజు కాలంలో తిరిగి నిర్మించిన వైభవం యిది 70 AD లో Titir చే నాశనం గావింపబడింది. తిరిగి అదే వస్తుసామాగ్రిని ఉపయోగించి పునరుద్దీకరించారు. పాలరాయి, కలప, రాగి, యినుము ఉపయోగించి కట్టిన ఆ పట్టణం యేసుక్రీస్తు బ్రతికిన కాలంనాటి పూర్తి ప్రతిబింబము ఆ ప్రాంత Hotel వారిచే యీ Model నిర్వహించబడుతుంది.

## Jerusalem widows

యాకోబు సంతతి 12 మంది కుమారులు ఇశ్రాయేలు పన్నెండు గోత్రాలకు గుర్తు. వారి ఆశీర్వాద చిహ్నాలుగా ప్రతి కుమారుడు ఒక్కొక్క గోత్రానికి గుర్తుగా 12 గళ్ళు గల కిటికీలు నిర్మించారు. హెబ్రీ విశ్వవిద్యాలయ వైద్య, కేంద్రం పడమర యెరుషలేము ఉంది. ఎన్ కరిమ్, యోహాను పుట్టిన స్థలం కనుచూపు మేర కన్పిస్తాయి.

నేడు యూదుల అనేక గృహాలున్నాయి సినగోగులున్నాయి. Yeshivas అని అంటారు. చిన్న ప్రార్ధన గృహాలు నేటికీ Torah వాటి లేఖన వివరణలు తెల్పే గృహాలు వున్నాయి. యూదులు మారణకాండ వివరాలు తెలుపు ప్రాంతం holocanst. మరణమొందిన వారి గౌరవార్ధం నిర్మించారు. ప్రత్యేకంగా ఒక పెద్ద హాలు కేటాయించారు. Ohel yizkor. చిన్న పిల్లల జ్ఞాపకార్ధ చిహ్నాలతో వివరాల్ని కొన్నివేల ఫోటోలు ఉత్తరాలు ఆ చరిత్ర వివరాలు యాత్రికులకు కన్నీరు తప్పిస్తాయి. మిలటరీ సమాధుల తోట. బెంజిమన్ Ze'er Herzel సమాధి చేయబడిన స్థలము యూదుల స్వస్థత నిర్ధేశించిన మూల పురుషుడు సీయోను నివాసి. ప్రధాని ఇత్జాక్ రాబిన్ 1995 పదవిలో ఉండగ చంపబడ్డాడు. ఇంకా ఇతర ప్రముఖుల సమాధి స్థలాలున్నాయి.

### ఒలీవ తోట

యెరుషలేముకు దక్షిణంగా Kubbut Ramat rahel, Olive colunms Park పార్కు ఉంది. మూడు స్థంభాలు ఎత్తుగా నిలబెట్టి ఉంటాయి. దానిపై ఒలీవ చెట్లున్నాయి. ప్రతి సంవత్సరం ఒలీవ పండ్లు కాస్తాయి. యూదా ప్రాంత ఎడారి నుండి బెత్లెహేము నుండి చూడముచ్చటగా ఉండే దృశ్యము.

## Herodian

యెరుషలేముకు దక్షిణంగా ఉన్న గొప్ప భవనం హేరోదియన్ భవనం 1వ శతాబ్ధంAD లో కోట గోడలతో గొప్ప భవనం హేరోదు కాలంలో కట్టారు. చరిత్రకారులు దీనిని చాలా ఘనంగా వర్ణించారు. 200. పాలీష్ రాళ్ళ సోపానాలతో పెద్ద స్థంభాలతో విశాలమైన తోటలు, స్నానవాటికతో విలాస భవనాలు కట్టబడ్డాయి అన్నారు. దేవాలయం కూడా త్రవ్వకాలలో దొరికాయి.

### ఎడారిలో ఆశ్రమాలు

యెరుషలేముకు తూర్పుగా బెత్లెహేము యోర్ధాను యెడారి యోర్ధాను లోయకు ఓరగా ఉంటుంది. ఆ యెడారి చిన్న పరిమాణరో ఉన్నప్పటికీ దాని చరిత్ర ఎంచలేనంత విశాలమైనది అనాది నుండి ఎందరో వివిధ వ్యక్తులను ఆకర్షిస్తుంది. 4వ శతాబ్ధము AD లో పవిత్ర క్షేత్రాలకు ప్రాముఖ్యతవహించింది. వందల కొలది మఠనివాసులకు ఆశ్రమముగా నిలిచింది. అందమైన ఏకాంతం, సహజంగా నిలిచిన గుహలు, మంచి వాతావరణం, వారి పుస్తక పఠనానికి, ప్రార్ధనలకు ఆధ్యాత్మిక ధ్యానాలకు అనువుగా నుండి నేటికి ఎందరో నివసిస్తూ ఉన్నారు.

### ఖుమ్రాన్

1940 – 5 సం॥ బెడోయిన్, పురావస్తు పరిశోధనా కార్యాలు యెడారిలోని గుహలలో కొన్ని వ్రాతప్రతులు కుండలలో భద్రము చేయబడినవి కనుగొన్నారు. రెండవ దేవాలయ కాలం నుండి యీ చర్మంపై వ్రాయబడిన ప్రాచీన ప్రతులను మృతసముద్ర ప్రతులు అని పిలిచారు. రాగిరేకులు, జంతుచర్మం వాటిపై వ్రాయబడిన ఈ వ్రాతలుగల ప్రతులు జాడీలలో భద్రపరిచారు.

2 వేల సం॥ క్రితం దాచబడినను వాతావరణానికి పాడవలేదు. ఆ పుస్తకాలలో హెబ్రీ బైబిలు, వాక్యానికి వ్యాఖ్యానాలు, బైబిలులో లేని కొన్ని ప్రాముఖ్య ఘట్టాలు అన్నీ వివరంగా వ్రాసి ఉన్నాయి. అన్నింటిలో అతిప్రాముఖ్యమైనది యెషయా పుస్తకము. 1000 సం॥ క్రితము వ్రాయబడిన వివరణ ఉంది. ఈ శిధిలాల మధ్య కనుగొన్న విశేషాలను ఖుమ్రాన్ అన్నారు. యెషయా 40:3. దేవుని రాకను ముందుగా కొందరు సిద్ధపరచినట్లు వ్రాయబడి ఉంది. Shrine of the book అనే స్థలంలో ఈ వ్యవహారాలన్నీ పొందుపరిచారు. ప్రప్రధమంగా కనుగొన్న వ్రాతలన్నీ ఉన్నదున్నట్లుగా భద్రంగా ప్రదర్శనకు నిలిపారు. ఆ వ్రాత ప్రతులన్నీ ఆశ్చర్యచకితుల్ని చేస్తాయి.



### టెల్ ఆవీవ్

1909 లో Tel aviv స్థిరపడింది. యూదుల ఆధునాతన పట్టణము. యొప్పాకు ఉత్తరంగా నిలిచింది. తో కలిసి మునిసిపాలిటీ ఆద్వర్యాన సరిహద్దులతో అతి వైభవంగల గొప్ప పట్టణంగా వెలుగుతుంది.

ఎన్నో వ్యాపార సంస్థలకు నిలయం. ప్రముఖ బ్యాంకుల పెన్నిది. విదేశ ప్రతినిధుల నివాసాలు క్రొత్త కార్యక్రమాలకు, ప్రముఖ పరిపాలక వర్గాలకు, వారు నిర్వహించే కార్యక్రమాలకు సంప్రదింపులకు కార్యాలయాలన్నియు విద్యాపరంగా, కళాత్మకంగా, సాంస్కృతిక కార్యక్రమాలకు



**కయపు యిల్లు :**

మార్కు 14:53– 62. యేసును సిలువ శిక్షానేరమును నిర్ణయించు తరుణములో ప్రధాన యాజకుని సమక్షానికి తీసికొని వెళ్ళారు అధికారులు. మత్తయి 26:69–75. నీ మీద నేరమేమని అడిగారు. క్రీస్తు మౌనంగా నిలిచారు. నీవు క్రీస్తువా? మెస్సయ్యవా? నీవన్నట్లే అని జవాబిచ్చారు. మేఘాలమీద రావడం చూస్తారని కూడా క్రీస్తు చెప్పారు.



## Shrine of the book

ఇశ్రాయేలు వైభవం తెల్పే ఒకభాగం. Musew ప్రత్యేకంగా మృత సముద్రము సమీపంలో దొరికిన బైబిలు భాగాల Scrolls చర్మంపై వ్రాసిన బైబిలు భాగాలు

ఖుమ్రాన్, మృతసముద్ర సమీపంలోగల గుహల్లో దొరికిన లేఖనాలు చేతితో వ్రాయబడ్డాయి. యూదయ ఎడారి ప్రాంతంలో దొరికాయి. 2 వేల సంవత్సరాల క్రితం యూదయ చరిత్రకూడా లిఖించారు. అది ప్రప్రధమంగా చేరిన సమాచారం ఆ ప్రాంతంలో నిర్మితమైన వింతైన ఆకృతి, యాత్రికులకు వినోదాన్ని కల్గించి వింతగా చూచి ఆనందిస్తారు. ఎందుకనగా గత చరిత్ర తెలిపే లేఖనాలు మట్టికుండలలో పెట్టబడి ప్రత్యేక ఆకృతి గల మూతతో భద్రపర్చబడ్డాయి. అదే ఆకృతిలో ఆ మ్యూజియం నిర్మించడం విశేషము.

## Bible lands Museram

ప్రాచీన బైబిలు కాలంనాటి సంస్కృతి, నాగరికతను తెలిపే ప్రముఖ ఘట్టాలను ఆధారాలతో చూపించే ప్రదర్శన యిదే. 6000 BC కాలంనాటి వస్తువులు మొదలు Byzanlne కాలము. 6000 AD వరకు ఎన్నో వివరాలలో విలువైన వింతవస్తువులను

**దక్షిణ భాగం**

## పవిత్ర భూమి

పవిత్రభూమిలో దక్షిణ భాగమంతా ఎక్కువ ఎడారిమయమే Negev and Araba భాగము ఎర్రసముద్రమునకు దక్షిణంగా ఉంటుంది. అందమైన దృశ్యాలుగల ప్రాంతం. యాత్రికులకు ప్రాముఖ్యమైన యాత్రాస్థలం. చూపు మరల్చలేని ఎడారి అందం ఒయాసిస్సుల ఉనికి, పాత క్రొత్త కట్టడాల వైభవం మైమరపిస్తాయి. యాత్రికులు భూగర్భశాస్త్ర నిపుణులు విజయవంతమైన ఫలితాల సంపుటిని యీ పవిత్రక్షేత్రాలలో మెండుగా చూడగలం. నీటిఊటలు, అందమైన దృశ్యాలు పవిత్ర ప్రాంత వైభవ అందాలన్నీ గమనించి చూడగల అవకాశముంది. ఐగుప్తునుండి విడుదలైన ఇశ్రాయేలీయులీ ప్రాంతంగుండా క్రీస్తుపూర్వం 13 వ శతాబ్దములో ప్రయాణించారు. హెబ్రీ బైబిలులో చాలాసార్లు నెగెబు ప్రస్తావించబడింది. దక్షిణ ప్రాంతం అని దీన్ని అన్నారు.

ఆసియా, ఆఫ్రికాకు సంబంధాలతో యీ స్థలానికి ప్రత్యేకత ఉంది. అంతర్జాతీయ రహదారి ఎర్రసముద్రాన్ని కలుపుతూ మధ్యధరా ప్రాంతంగుండా నెగెబు తాకుతుంది.
1948 లో క్రొత్తగా ఇశ్రాయేలీయుల స్వతంత్ర దేశమైన తరువాత దీని ప్రాముఖ్యత హెచ్చింది.

## Yotvate wild life Reserve

## (flai bar yotvate)

గతంలో నేల పగుళ్ళ రాళ్ళ సందుల్లో పెద్ద గంట్లుపడి లోతైన పొరల్లో గొప్ప భూగర్భ పరిశోధనల ఫలితంగా Romon crater బహిరంగ, భూగర్భపరిశోధన కేంద్రంగా పురాతన వస్తు ప్రదర్శన శాలలో అపురూపంగా దాచిన జంతువృక్షజాలని ప్రదర్శించారు. : యిలాత్ అనే ప్రాంతం యెడారిని సముద్రాన్ని సంధించే స్థలము.

1. ఎర్రసముద్రానికి తీరప్రాంతంగా ఉంది. 2 దిన 2:8. ఇశ్రాయేలీయులు ఈ ప్రాంతాన్ని దాటి వెళ్ళారు.

2. రాజైన సొలొమోను దక్షిణతీరాన అనేక పడవలను నిర్మించి వ్యాపార సరళిలో నిల్పాడు. 1రాజులు 9:26. ఇశ్రాయేలుకు దక్షిణంగా ఐగుప్తుకు తూర్పు భాగముగా యోర్ధాను వంతెనగా పనిచేస్తుంది.

టిమ్నా పార్కు టిమ్నా లోయలో ఉంది. అద్భుతమైన ప్రదర్శనగా యాత్రికులు పరిశుద్ధ పట్టణ ప్రాంతంలో ప్రత్యేకత గలదిగా పరిగణిస్తారు. సొలొమోను కట్టించిన స్థంబాలు, Mush room పుట్టగొడుగు వంటి రాళ్ళు. ఎర్రరాళ్ళు సహజంగా వెతికి పైకి రాబడినవి 4000 BC లో రాగి గనుల త్రవ్వకాలు ఆరంభమయ్యాయి.

## పాతనిబంధనలో మోరియా కొండ వివరాలు :

1. మోరియా కొండ ప్రాంతమంతా 35 ఎకరాల విస్తీర్ణతగలది. ఆది 22:1-2. ఒక మోరియా కొండపై అబ్రహాము ఇస్సాకును బలిగా అర్పించాడు. యెహోవా యీరే, యెహోవా చూచుకొనును అన్నమాటను బట్టి ఇస్సాకు రక్షించబడి గొర్రెను సిద్ధపరిచిన చోటు.
2. 2 సమూయేలు 24:18-25, దావీదు యెబూసీయుల వద్ద సొమ్మిచ్చి ఆ ప్రాంతంలో కళ్ళెము ప్రాంతము కొన్నాడు. సొలొమోను కట్టిన దేవాలయాన్ని 586 AD లో బబులోను వారు పూర్తిగా ధ్వంసం చేశారు. 2 రాజులు 25 ప్రజలు చెరపట్టబడ్డారు. ఎన్నోవేల గొర్రెలు ఎద్దులు దహన బలిగా అర్పించ బడ్డాయి దీని 7 సం॥ కాలంలో కట్టారు.
3. 2 దినవృత్తాంతాలు 3:1-2, 1 రాజులు 8:62 యిది 10 శతాబ్ధం AD లో నిర్మించారు. సొలొమోను మొదటి దేవాలయాన్ని ఇదే సర్వ ప్రపంచానికి కేంద్రస్థానం. విశ్వానికే పునాది అని యూదుల నమ్మకము.
4. రెండవ దేవాలయ నిర్మాణము. ఎజ్రా 3:8-13, 4:23-24, 5:1-5. జెరుబ్బాబేలు కట్టించిందన్న వివరాలు ఎజ్రాలో చూడగలము.
5. హేరోదు 5-5 AD లో నిర్మించారు. 20 AD లో ఆ దేవాలయన్ని విస్తరించి రెండవ దేవాలయాన్ని పునరుద్ధీకరించారు.
6. లూకా 2:2, లూకా 2:42 యేసు దేవాలయములో ప్రవేశించుట.
7. యోహాను 2:13-14 క్రీస్తు క్రయవిక్రయం చేయువారిని తరుముట.
8. యేసు పర్ణశాల పండుగలో ప్రవేశించుట యోహాను 7:10.
9. మత్తయి 21:3 23:36, పరిసయ్యులను సద్దూకయ్యులను విమర్శించుట.
10. హేరోదు దేవాలయం గూర్చి శిష్యులు క్రీస్తుకు తెల్పుట. మత్తయి 24:1-2
11. క్రీస్తు శిష్యులు దేవాలయములో ప్రార్ధించుటకై ప్రవేశించుట. అపొ. 3:1. హేరోదు యూదయ రాజుగా నమోదు చేయబడిన తర్వాత క్రీస్తు పుట్టుకకు పూర్వం, ఆ దేవాలయాన్ని అతివైభవంగా ఆ దేవాలయాన్ని అత్యంత వెలవిచ్చింది. రమ్యమైన అరాధనా ప్రాంతంగా మలచాడు. సరిహద్దులను విశాలపరచి అర్ధ వలయాకారాలతో కళాత్మకంగా ఆకర్షణీయంగా అలంకరించాడు.




మృతసముద్రం సముద్రమట్టానికి 400 మీటర్లలోతుగా నిలిచింది. (1290) The Salt of sea హెబ్రీ నామము సముద్రపు ఉప్పు. జీవించే వృక్షజాలము, జంతుజాలము శూన్యం గనుక మృత సముద్రమన్నారు.

నేడు మృతసముద్రంలో నిలిచిన ఖనిజ లవణాలు వ్యాపారరీత్య చాలా విలువైన ప్యాక్టరీలకు నిలయమవుతుంది. భారీఎత్తున సాగుకు మాత్రమే కాక వ్యాపార సంస్థలకు సహకరిస్తుంది. ఎందరో యాత్రికులకు విలాస యాత్రా స్థలము. సహజ వైద్యానికి పేరు పొంది ఆరోగ్య నిలయంగా ఉంది.

సముద్రపు ఒడ్డున బీచ్ ప్రాంతలలో నిలిచి చూస్తే, సముద్రంలో తేలి కేరింతలు కొడ్తూ పేపరు చదువుట ఆహ్లాదకరంగా ఉల్లసించే స్థలం. Arad అనే పట్టణం 25 కిమీ (15) యూదయ ఎడారి ప్రాంతంలో Negev లో ఉంటుంది. Tel Arad కనానీయులకు ఇశ్రాయేలీలకు ప్రాముఖ్యత గలదు. దక్షిణప్రాంతంలో సొదొమ పర్వతము ఆకాశాన్నంటినట్లుంటుంది. సొదొమ గొమొర్రా ప్రాంతంలో లోతు నివసించింది. ఆది. 19:24-26 ఉప్పు స్థంభం కూడా అబ్రహాము బంధువుడైన లోతు భార్యది ఉంది. శపించబడిన ఆ ఉప్పు ఉనికి మృత సముద్రానికి చెంది వుండవచ్చుననే ఊహ కొందరు చరిత్రకారుల అభిప్రాయం.




**జాఫా (యొప్పే)**

హెబ్రీలో (Jaffa, or Yafo) ప్రాచీన జఫా (యొప్పె) అతి ప్రాచీన ప్రాంతాలలో పవిత్ర క్షేత్రాలలో ఎన్నో శతాబ్ధాలుగా విచ్చేసే అనేక యాత్రికులకు ఆహ్లాదకరమైన స్థలముగా పరిగణిస్తారు. 15వ శతాబ్ద BC లో Thutmose 3 వీరు జయించారని ఐగుప్తులు చరిత్రను బట్టి తెలుస్తుంది. ఓడ రేవు పట్టణంగా పరిగణించబడుతుంది. యాత్రికులు ప్రప్రధమంగా దీనినే చేరుకొనేవారు యిది పవిత్ర క్షేత్రాలకు ప్రవేశద్వారంగా వర్తిస్తుంది.

1. పాతనిబంధనాకాలంలో హీరాము రాజు సొలొమోను దేవాలయ నిర్మాణానికి కావలసిన కేదారు మ్రానులను ఓడల ద్వారా పంపారు. 2 దినవృ 1:2-16

2. యోనాకూడా దురదృష్ట ప్రయాణాన్ని తర్షీష్‌కు యీ రేవుగుండా తరలి వెళ్ళాడు. యోనా 1:3.

3. క్రొత్తనిబంధనలో పేతురు యొప్పె దొర్కాను బ్రతికించాడు. అపొ. 9:36-42

4. సీమోను చర్మకారుని యింటిలో పేతురుకు దర్శనం కల్గింది. కొర్నేలికి సువార్త అందించవలసి ఆదేశం కల్గింది. అపొ. 10:9-16. ఓడరేవుకు సమీపంగా పాత పట్టణంలో సీమోను చర్మకారుని యిల్లుంది. Olloman కాలములో వలె నేటికీ వాతావరణములో మార్పులేదు. అదే రీతికట్టడాలు వీధులు నిలిచిఉన్నాయి.

పాత క్రొత్తకలయికలతో ఆధునిక భవనాలు పెద్దదుకాణాలు, విలువైన వస్తుసముదాయాలు నాటి నాగరికత చిహ్నాలు ఘనమైన రీతిగా పురావస్తు ప్రదర్శన శాలలో పొందుపరచారు.

Fisheraman's whart వద్ద సముద్ర సమీపాన రకరకాల పద్ధతులలో సముద్ర చేపలతో వంటకాలు ఆ ప్రాంతీయ పద్ధతిలో వసతి గృహాల్లో బహుసుందరంగా ప్రదర్శన పెట్టి విక్రయిస్తారు. యాత్రికులు విపరీతంగా ఆకర్షితులై ఎన్నడూ తినని మంచి రకాల వంటకాలు ఆరగిస్తారు. Flea masrut అనే ప్రాంతంలో ఎంత వరకైన బేరమాడి వస్తువులకు కొనుగోలు చేయవచ్చు. ప్రపంచమంతటిలో అతిఎక్కువ వ్యాపారం చేయగల ప్రాంతమిదే అంటారు.

# బెయెర్షెబా

యుద్ధము ద్వారా హెబ్రోను నివాసులు వారి మతము స్థానిక స్థితి అర్ధముకానివారైరి. హెబ్రోనుకు సమీపంగా 28 మైళ్ళ దక్షిణంగా బెయేర్షాబా ఉంది. యీ ప్రాంతంలో అనేక నీటి బావులున్నాయి నెగెవ్ అరణ్యప్రాంతాలకు చివరగా లభించే నీటి ఊట పేరే బెయేర్షాబా. పచ్చని పర్వతాలు క్రమేణ మట్టిరంగు ఎడారి రూపాంతాలుగా రూపొందే స్థలము. హెబ్రోను సముద్రమట్టానికి 3042 అడుగుల ఎత్తులో ఉండగా, బెయేర్షాబా ఉన్నది. 950 అడుగులు మాత్రమే.

Dodgecity అనే పేరు యీ ప్రాంతానికుంది. యిది నెగెబు ప్రాంతాలకు సింహద్వారము సందడిగల ఈ ప్రాంతాన్ని నేడు మునిసిఫల్ భవనాలు ఆక్రమించాయి.

1948 సంవత్సరములో ఇశ్రాయేలీయులు ఐగుప్తువారినుండి దోచుకున్నారు. అప్పుడు 300 మంది జనసాంద్రత గల ప్రాంతం ఆ స్థల సహజ సంపదల నిలయంగా విలువైనదిగా గ్రహించి అభివృద్ధి పథంలో నేడు 1,13000 మంది జనముగల ప్రాంతంగా అలరారుతుంది.

దీని ప్రాచీన చిహ్నాలను వెలికి తీయడానికి 106లో ప్రారంభమై నేటికీ క్రొత్త వింతలు ఛేదిస్తూనే ఉన్నారు. యీ ప్రాంతం ప్రాచీన నవీన సంస్కృతుల నిలయమై చాలా ప్రాముఖ్యత సంతరించుకుంది. బైబిలు గ్రంధంలో బెయేర్షాబా. దీని అసలు పేరు యేడు బావులు లేదా నిబంధన బావి అబీమెలెకు, అబ్రహాము రాజైన గెరారు, ఒప్పందము కుదుర్చుకొన్న ప్రాంతము. ఆదికాండము 21:31 అక్కడ వారిద్దరు అట్లు ప్రమాణము చేసికొనినందున ఆ చోటు బెయేర్షెబా అనబడెను.

2. యిది యూదావారి దక్షిణ ప్రాంతసరిహద్దు. యెహోషువ 24:28 అప్పుడు యెహోషువ ప్రజలను తమ స్వాస్థ్యములకు వెళ్లనంపెను. న్యాయాధిపతులు 10:1 అబీమెలెకునకు తరువాత ఇశ్శాఖారు గోత్రికుడైన దోదో మనుమడును పువ్వా కుమారుడునైన తోలా న్యాయాధిపతిగా నియమింపబడెను. అతడు ఎఫ్రాయిమీయుల మన్యమందలి షామీరులో నివసించినవాడు. 1 సమూయేలు 3:20 కాబట్టి సమూయేలు యెహోవాకు ప్రవక్తగా స్థిరపడెనని దాను మొదలుకొని బెయేర్షాబా వరకు ఇశ్రాయేలీయులందరు తెలిసికొనిరి. దక్షిణ ప్రాంతమైన పవిత్రక్షేత్రాల ఉనికి దానునుండి బెయెర్షెబా వరకు గుర్తింపదగిన ప్రాంతము.

హెబ్రోను వలె యీ ప్రాంతము కూడా చాలా ప్రాముఖ్యత గలది. ఆది 22:19 లో యిది అబ్రహాము స్వగ్రామము. ఆది 21:22-34, ఆది 26:23-33. అబిమెలెకుతో అబ్రహాము ఇస్సాకు నిబంధన చేసిన స్థలము. ఆది 26:23-35. ఆది 46:1-7. ఇస్సాకునకు యాకోబునకు యిద్దరికీ దేవుడు కన్పించిన ప్రాంతము. యాకోబు బెయెర్షెబా నుండి హారానుకు పారిపోయాడు. అన్నయగు ఏశావును ఎదుర్కొను సందర్భంలోనూ ఆది 28:10.మరొకసారి యోసేపు ఐగుప్తులో నున్నప్పుడు యీ ప్రాంతంలో యెహోవాకు బలియర్పణ చెల్లించిందీ ప్రాంతమే. చివరిగా ప్రవక్త ఏలియా కర్మేలు పర్వత ప్రాంతాన్ని వదలి యెజెబెలు రాణికి భయపడి మరణ భయముతో దాగిన చెట్టు క్రింద స్థలము. అదే ప్రాంతంలో దూత ఆదరించి భోజనమిచ్చి 40 రోజులు పగలు రాత్రి హోరేబు పర్వతము వైపు పయనించిన ప్రాంతమిదే. 1 రాజులు 19:1-8

చివరిగా దక్షిణప్రాంతానికి ముగింపులోగల ఒకే ప్రాంతము ఎలాతు. బెయేర్షాబా నుండి దక్షిణంగా ప్రయాణిస్తే. ఎడారి ప్రాంతాన్ని చూడగలము. అది 12కి అత్యంత వేడిప్రాంతం. దీనికి 18 మైళ్ళ దూరంలో తిమ్నాలోయ ఉంది. సొలొమోను స్థంభాలున్నాయి. గాలికిగల శక్తి ఎంత గొప్పదో సూచించు ప్రాంతము. ఆ రాళ్ళు లోయలో గాలి విసురుకు చూపురంగులు అత్యంత రమణీయ దృశ్యమే. గులాబీరంగు, పసుపు, తెలుపు, బంగారురంగులు యీ ప్రాంతంలో టెమ్నా రాగిపనులున్నాయి. 1955 సం॥లో నిర్మించిన యీ కార్మిక ప్రాంతంలో కృషి 1980లో పునరుద్ధీకరించారు. పవిత్రక్షేత్ర ప్రాంతాలలో కనుగొన్న ప్రాముఖ్య నిధులలో ప్రధమమైన వ్యాపారకేంద్రము ప్రాచీన కాలంలో రాజైన సొలొమోను జనులు అన్నారు. ప్రాచీన ఐగుప్తు ఉనికి కన్పిస్తుంది. యినుము, రాగి పనిముట్లయితే తయారీలు యీ ప్రాంతంలో ఖర్కానాలను గనులను ఉపయోగించిన చరిత్ర గలదు.

Eilat లేదా ఇలాత్ యివి రెండు ప్రత్యేక పట్టణాలు. సొలొమోను వ్యాపార ప్రాంతాల మొదలు ఎఱ్ఱ సముద్రము వరకు వ్యాపించిన ప్రాంతాలు 1 రాజులు 9:26 ఎదోమ్ ప్రాంతంలో కొన్ని నౌకా సౌకర్యాలు నిర్మించాడు.

ఇశ్రాయేలురాజులు సుగంధద్రవ్యాలను కొనుగోలు చేసేవారు, విలువైన బంగారము మొ॥ వస్తువుల మార్పిడీ జరిగేది. యీ ప్రాంతమే షేబా దేశపురాణి సొలొమోనును దర్శించి కానుకలు సమర్పించింది.

యిదే ప్రాంతంలో సూర్యుడు 365 రోజులు కాంతివంతంగా కన్పించు ప్రాంతము. ఐరోపా వారికి చలిప్రాంతము నుండి తప్పించుకొని సహజ ప్రకృతి సౌందర్యాన్ని తిలకించాలని ఆరాటపడే ప్రాంతం పవిత్రక్షేత్రాల ప్రాంతాలన్నీ చాలా ప్రాముఖ్యతగల విలువైన సంపదగల ప్రాంతాలు.




ABRAHAM'S WELL AT BEERSHEBA




# మస్సదా

మస్సద ధైర్యసాహసాలకు ప్రతీక. సమర నినాదానికి చిహ్నం. శతాబ్ధాల చరిత్రకు సజీవ సంకేతం. మస్సద పేరు వింటూనే ప్రతి ఇశ్రాయేలీయుడు పులకరించిపోతాడు. ఆవేశంతో ఊగిపోతాడు. ప్రతీకారంతో రగలిపోతాడు. విజయం కొరకు తపించిపోతాడు. పోరాట స్ఫూర్తితో ఉరకలేస్తాడు. కార్యదీక్షతో నింపబడతాడు. త్యాగానికి, సమర్పణకు, పట్టుదలకు మాదిరిగా పెట్టుకుంటాడు.

యూదులు A.D.66 లో గొప్ప తిరుగుబాటు చేసి రోమీయులను తరిమివేసి యెరుషలేమును ఆక్రమించుకున్నారు. అయితే యీ ఆక్రమణ ఎక్కువ సంవత్సరములు నిలబడలేదు. రోమా చక్రవర్తి "టైటస్ వెస్పేసియన్" A.D.66 లో తన పేరున్న "టైటస్" అనే జనరల్‌ను 80,000 సైనికులతో యెరూషలేము మీదికి పంపాడు. అతడు యూదుల తిరుగుబాటును అణచివేసి యెరూషలేమును సర్వనాశనం చేయాలని బయలుదేరాడు. అప్పుడు యెరూషలేములో దాదాపు 60 లక్షల మంది జనులు నివసిస్తున్నారు. అతడు ఎంతో దర్పంతో వచ్చి తన సైన్యంతో యెరూషలేమును ముట్టడించాడు. యూదులు చాలా ధైర్యంగా ప్రతిఘటించారు. నాలుగు నెలలు గడచిపోయాయి. ఇక ఎక్కువ కాలము ప్రతిఘటనలన్నింటిని ఎదుర్కొని టైటస్ యెరూషలేములో ప్రవేశించాడు. రోమన్ సైనికులు అతిక్రూరంగా యూదులను చంపారు. లెక్కలేనంత మందిని పట్టుకొని భయంకరంగా సిలువ వేశారు. వేలాదిమంది చిన్నపిల్లలను మిద్దెల మీద నుండి నేల మీదకు విసిరేసారు. ఆ ఒక్క దినముననే 1,10,000 మందిని ఖడ్గముతో చంపారు. వారి రక్తము యెరూషలేము వీధులలో మోకాలు లోతు వరకు ప్రవహించిందని చరిత్రకారుడు "జోసిఫస్" వ్రాశాడు. యూదుల పవిత్రమైన దేవాలయమును పడగొట్టి దానిని కాల్చివేశారు. అందులో ఉన్న బంగారము కరిగి రాళ్ళ మధ్య ఇరుక్కుంటే సైనికులు దాని కొరకు ఒక్కొక్క రాయిని పెళ్ళగించారు. ప్రభువు తన శిష్యులతో చెప్పిన మాటలు అక్షరాలా నెరవేరాయి. **"యేసు దేవాలయము నుండి బయలుదేరి వెళ్ళుచుండగా ఆయన శిష్యులు ఆ దేవాలయపు కట్టడములు ఆయనకు చూపింప వచ్చిరి; అందుకాయన – మీరు ఇవన్నియు చూచుచున్నారు గదా. రాతిమీద రాయి యొకటియైనను ఇక్కడ నిలిచియుండకుండ పడద్రోయబడునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాని వారితో అనెను."** (మత్తయి 24:1–2) ప్రభువు మాటలు సత్యముతో కూడుకొన్నవి. అవి ఎన్నడూ తప్పిపోవు. **"ఆకాశమును భూమియు గతించును గాని, నా మాటలు ఏ మాత్రమును గతింపవు"** (మత్తయి 24:35) అని ప్రభువే సెలవిచ్చాడు. దేవుని మాటలు వాటి వాటి కాలములో నెరవేరుతాయి. కనుక మనము ప్రభువు అల్పవిశ్వాసముతో గాక పూర్తి విశ్వాసముతో నమ్ముకోవాలి. టైటస్ దాదాపు 20 లక్షల మందిని బానిసలుగా చెరపట్టి, గొలుసులతో బంధించి, వారిని రోమ్‌కు తీసికొని వెళ్ళాడు. వారందరిని రోమా సామ్రాజ్యములో జంతువులను అమ్మినట్టుగా బానిసలుగా అమ్మారు.

టైటస్ యెరూషలేమును ధ్వంసం చేస్తుంటే కొంతమంది యూదులు అతని చేతి నుండి తప్పించుకున్నారు. వాళ్ళు దాదాపు వెయ్యిమంది వరకు వున్నారు. అరణ్యము గుండా భార్య, పిల్లలతో ప్రయాణము చేసి "మస్సద" అనే కోట చేరుకున్నారు. స్వాతంత్ర్యము కొరకు పోరాడాలనే తలంపుతో తప్పించుకున్నారు. వీరందరూ జెలోతీయులు. ఆ కాలములో యూదులలో సద్దూకయ్యులు, (Sadducees), పరిసయ్యులు (Pharisees) శాస్త్రులు (Scribes) హేరోదీయులు జెలోతీయులు,

ఎస్సేనీయులు అను అనేక తెగలు ఉన్నట్టు చరిత్రకారులు వ్రాశారు. ఈ తెగలన్ని దేవుడైన యెహోవాయందు విశ్వాసముంచినా, ధర్మశాస్త్ర వివరణలో మట్టుకు విభిన్నమైన అభిప్రాయములు కలిగి వుండినారు. వీరిలో జెలోతీయులు మట్టుకు గొప్ప దేశభక్తులు. చాలా రోషము, పౌరుషము గలవారు. పరదేశ పాలనకు ఏ మాత్రమూ ఒప్పుకోరు. స్వాతంత్ర్యము కొరకు ప్రాణాలయినా అర్పించాలని దృఢసంకల్పము కలిగినవారు. వీరికి మతాభిమాన మెక్కువ. మొండి పట్టుదల గలవారు. ఎటువంటి త్యాగము కొరకైనా వెనుకాడనివారు. ప్రభువు ఏర్పరచుకొనిన 12 మంది శిష్యులలో యీ తెగకు చెందిన జెలోతే అనబడిన సీమోను కూడ వున్నట్టు వైద్యుడైన లూకా వ్రాశాడు. (లూకా 6:15).

మృత సముద్రమునకు పడమరగా $2^1/_2$ మైళ్ళ దూరములో “మస్సద” అనే కోట వుంది. దీనిని కొండమీద పెద్ద పెద్ద రాళ్ళతో నిర్మించారు. కోట పైభాగము మరలా ఎంతో వెడల్పుగా పెద్దగోడ నిర్మించారు. గోడ ఎత్తు దాదాపు 20 అడుగులు. ఆ గోడపైన 38 గోపురములు ఉన్నాయి. ఒక్కొక్క గోపురము ఎత్తు 75 అడుగులు. కోట దాదాపు 23 ఎకరాల విస్తీర్ణములో వుంది. భూమి నుండి కోట ఎంతో ఎత్తుగా కనబడుతుంది. శత్రువులకు దుర్భేధ్యమైనది. ఏవిధంగా గాని కోట గోడపైకి ఎగబ్రాకి, లోపల ప్రవేశించలేరు. కోటను నిర్మించిన రీతి ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యచకితుల్ని చేస్తుంది. దాని వాస్తు నైపుణ్యం ఎంతో గొప్పది.

యూదులు తప్పించుకొని మస్సద కోటలోనికి ప్రవేశించారని రోమన్ చక్రవర్తికి తెలుపబడింది. అతను ఉగ్రుడైపోయాడు. శత్రువులు మస్సద కోటలో ఉన్నంత కాలము తనకు విరోధముగా పనిచేస్తూనే వుంటారని, తన పతనానికి మార్గాలు వెతుకుతూనే వుంటారని భావించాడు. వారిని పూర్తిగా జయించే వరకు యెరూషలేము మీద తన విజయము సంపూర్తి కాదని చెప్పాడు.

మస్సద కోటను పడగొట్టి, అందులో ఉన్న యూదులను చెరగొని రమ్మని “ఫ్లావియస్ సిల్వ” అనే రోమన్ జనరల్‌ను పంపాడు. అతడు (A.D) 72లో శీతాకాలములో తన క్రింద, తన అజమాయిషీలో ఉన్న సైన్యమును తీసికొని, వేలాది వేల బానిసలును (చెరగొన్న యూదులను) వెంటబెట్టుకొని మస్సద కోటను చుట్టుముట్టాడు. పూర్తిగా రాయితో కట్టబడిన కోటను ఎలా పడగొట్టాలో అతనికి అర్థం కాలేదు. ఆ కోట భూమి నుండి ఎంతో ఎత్తుగా కొండమీద ఉంది. వీరేమో క్రింద లోయలో ఉన్నట్టు వున్నారు. కోట గోడలపైకి ఎగబ్రాకి, లోపలకు దిగి, కోట ప్రధాన ద్వారమును పగులగొట్టి, లోపల ఎలా ప్రవేశించాలో, అతనికి అంతుబట్టలేదు. కోటగోడను కూల్చే దానికి పెద్ద పెద్ద రాళ్ళను ప్రయోగించే యంత్రాలతో సైనికులు ప్రయత్నించారు. పెద్ద అగ్ని కాగడాలు కోట పైకి విసిరారు. పెద్ద పెద్ద దూలాలతో రాతిగోడను ఢీకొట్టి అది కూలిపోతుందని ఆశించారు. ఏదీ సరియైన ఫలితము ఇవ్వలేదు. దినాలు, వారాలు, నెలలు గడిచిపోతున్నాయి. ఒక్క అడుగైనా ముందుకు వేయలేకపోయారు. జెలోతీయులు కోటపైనుండి బాణములు, ఈటెలు విసిరినందున



సైనికులనేకులు చనిపోయారు. అవి కొన్నిసార్లు బానిసలకు తగిలి వారు చనిపోతుంటే విసిరినందున సైనికులనేకులు చనిపోయారు. అవి కొన్నిసార్లు బానిసలకు తగిలి వారు చనిపోతుంటే తామే తమ వారిని చంపుతున్నట్టు జెలోతీయులు కుమిలి పోయారు.

రోమన్లు కోటపైకి ఎక్కి జెలోతీయులతో నేరుగా యుద్ధము చేయడము సాధ్యము విషయమని ఇరుపక్షముల వారు గ్రహించారు. అలాగని రోమన్లు వెనుకకు తిరిగి వెళ్ళిపోలేదు. ఏ తంత్రముతో కోటలో ప్రవేశించాలో ఫ్లావియస్ సిల్వా దీర్ఘముగా ఆలోచించాడు. అతడు రణతంత్రములు బాగుగా ఎరిగిన వ్యక్తి. అందుకనే రోమన్ చక్రవర్తి ఇతనిని ఈ పనికి నియమించాడు. కడకు అతనికి ఒక ఆలోచన తట్టింది. క్రింద భూమి నుండి కోట పైభాగము వరకు ఏటవాలుగా మట్టితో ఒక బాట వేయాలనుకున్నాడు. ఆవిధంగా వేస్తే సులభముగా యీ బాట పైననే వెళ్ళి కోటపై భాగము చేరుకోవచ్చుని పథకము వేశాడు. తన క్రింద వేలకొలది బానిసలున్నారు. వారు టన్నులకొద్దీ మట్టి త్రవ్వి బాటపై పోయాలి. కోట నుండి ఎంతో దూరము వెనక్కు వెళ్ళి, అక్కడ నుండి ఏటవాలుగా పై వరకు బాట వేయాలని సంకల్పించాడు. వెంటనే పనికి ఉపక్రమించారు. సైనికులు బానిసలచేత రాత్రింబగళ్ళు పనిచేయిస్తున్నారు. ఒక పెద్ద కొండంత ఎత్తుగా మట్టిపోయాలి. ఈ పని సంపూర్తి చేయుటకు చాలాకాలము పడుతుందని తెలిసినా కోటను జయించుటకు వేరొక మార్గము లేదని యీ తంత్రాన్నే ఎన్నుకున్నారు. సైనికులు బానిసలచేత బహు కఠినంగా పనిచేస్తున్నారు. వారు

తమ వారికి విరోధముగా పనిచేస్తున్నామని తెలిసికూడా కొరడా దెబ్బలకు తాళలేక నోరు మెదపకుండ సైనికులు చెప్పినట్టు చేస్తున్నారు. ఎవరైనా కొంచెము అవిధేయత చూపినా వెంటనే అతనిని అందరి ముందు ఖడ్గముతో పొడిచి చంపుతున్నారు.

లోపల ఉన్న జెలోతీయులు పరిస్థితి అంతా గమనిస్తున్నారు. కొన్ని నెలలు గడచిపోయాయి. రోడ్డు పని పూర్తి కావస్తూ వుంది. వాళ్ళు లోపల ప్రవేశిస్తే వాళ్ళను ఎదిరించే శక్తి తమకు లేదని రూఢీ చేసుకున్నారు. జెలోతీయులందరూ కలిసి వెయ్యిమంది కూడ లేరు. వారేమో కొన్ని వేలమంది ఉన్నారు. శత్రువును నేరుగా ఎదుర్కొని పోరాడే శక్తి తమకు లేదని గ్రహించారు. ఎదిరించినా ఎక్కువ కాలము నిలదొక్కుకోలేమని, అపజయము తప్పదని రూఢి చేసుకున్నారు. రోమన్లు నిర్మించే బాట దాదాపు పూర్తికావచ్చింది. ఏ క్షణంలోనైనా రోమన్లు లోపల ప్రవేశించవచ్చు.

ఆ రాత్రి జెలోతీయుల నాయకుడు "ఎలాజారు" అందరినీ సమావేశపర్చాడు. అందరూ కుటుంబముల వారీగా తమ తమ భార్య పిల్లలతో వచ్చి కూర్చున్నారు. అందరికీ పరిస్థితి వివరించి చెప్పాడు. రేపు ఏ సమయంలోనైనా శత్రువు లోపల ప్రవేశించేది ఖచ్చితము అని చెప్పాడు. శత్రువులు వారికంటె అధికసంఖ్యలోఉన్నారు. గనుక వారికి అపజయము ఖచ్చితమని చెప్పాడు. వారి నుండి తప్పించుకొనుట కష్టమని చెప్పాడు. వారినందరిని ఇనుప గొలుసులతో బంధించి, కొరడాలతో కొడుతూ, వీధుల వెంబడి ఈడ్చుకుంటూ వెళ్తారని చెప్పాడు. కొందరిని అతిక్రూరంగా సిలువ వేస్తారని చెప్పాడు. మరికొందరిని ఒక్కసారిగా చంపకుండ, ఒకసారి చేతులు నరికి, తరువాత కాళ్ళు నరికి, ఇలా చిత్రహింస చేస్తారని చెప్పాడు. వాళ్ళ చేతులు, కాళ్ళు కట్టేసి వారి భార్యలను వారి ముందే వివస్త్రలుగా చేసి మానభంగము చేస్తారని చెప్పాడు. వాళ్ళ పిల్లలను కోటపైనుండి విసిరేసి చంపుతారని చెప్పాడు. గర్భిణీ స్త్రీల కడుపులు కత్తితో చీల్చి చంపుతారని చెప్పాడు. శత్రువు చేతిలో చిక్కి యీ అవమానము, యీ హింసలు పొందాలో లేక ఇష్టపూర్వకముగా ప్రాణత్యాగము చెయ్యాలో నిర్ణయించుకోమని చెప్పారు. దేవుని బిడ్డలు అవమానము పొందకుండునట్లు, అపహాస్యము చేయబడకుండునట్లు నిర్ణయము తీసికోమని చెప్పాడు. బానిసలుగా పట్టుబడాలో లేక స్వతంత్రముగా ప్రాణాలు అర్పించాలో ఆలోచించుకోమని చెప్పాడు. వారి నాయకుడు చెప్పి మాటలు అందరూ శ్రద్ధతో ఆలకించారు. ఆయన చెప్పినదంతా యధార్థమేనని వారికి తోచింది. అందులో అతిశయోక్తి ఏమీ లేదని గ్రహించారు. ఇదివరకు యెరూషలేములో బంధించిన యూదులను బానిసలుగా చేసికొని రాత్రింబగళ్ళు వారిచేత ఎంత కఠినమైన సేవ చేయిస్తున్నారో వారే చూస్తున్నారు. తమ గతి కూడ అంతేననుకున్నారు.

అందరూ బాగుగా ఆలోచించుకొని బానిసలుగా శత్రువు చేతిలో చిక్కి తమ శరీరాలను అవమానమునకు చిత్రహింసలకు అప్పగించుకొనుట కంటే గౌరవప్రదంగా ప్రాణత్యాగము చేయుట మేలని చెప్పారు. ప్రతి కుటుంబము తమ నిర్ణయాన్ని నాయకునికి తెలియజేసారు. ఎవరూ దుః



ఖపడటము గాని విలపించడము గాని చేయలేదు. అందరూ ఎంతో ప్రశాంతంగా, గంభీరంగా కనపడ్డారు. రానున్న అతిథిని ఆహ్వానించినట్టు చావును సంతోషముగా ఆహ్వానిస్తున్నట్టు కనబడ్డారు.

వాళ్ళందరూ లేఖన భాగములు చదువుని తరువాత ఒక కీర్తన పాడారు. తరువాత వాళ్ళందర్నీ ఎవరు చంపాలో చీట్లువేసి నిర్ణయించుకున్నారు. పదిమంది పేర్లమీద చీట్లు పడ్డాయి. ఈ పదిమంది అందరినీ చంపిన తర్వాత వాళ్ళను తిరిగి ఎవరు చంపాలో దానికొరకు కూడ మరలా చీట్లు వేసుకున్నారు. ఒక వ్యక్తి పేరున చీటి పడింది. అతను తొమ్మిదిమందిని చంపి, తర్వాత తనను తాను చంపుకోవాలి. శత్రువుకు సజీవముగా ఒక్కరు కూడ దొరకకూడదని తీర్మానము చేసికున్నారు.

అందరూ తమ భార్యాబిడ్డలతో కుటుంబము, కుటుంబముగా ప్రక్క ప్రక్కనే పండుకున్నారు. అనుకున్న ప్రకారము ఆ పదిమంది కత్తులు ధరించి అందరినీ చంపారు. తరువాత పదిమందితో ఒక్కడు మిగతా తొమ్మిదిమందిని చంపి తరువాత అతను కూడ అదే కత్తితో తనను తాను చంపుకున్నాడు. మస్సద కోటంతా విషాదం అలుముకుంది. కోటలోని శిలలన్నీ మృతవీరులను స్మరిస్తూ విలాపగీతం అలపించాయి. కోటంతా భయంకర నిశ్శబ్దం ఆవరించింది.

జెలోతీయులు ఊహించిన విధంగానే ఆ మరుసటి దినమే (ఏప్రిల్ 15, 73) రోమన్లు కోటపైకెక్కి లోపల ప్రవేశించారు. వాళ్ళను ఎదుర్కొనుటకు ఏ శత్రువూ కత్తిదూసి ఎదురుగా రాలేదు. వాళ్ళ ఆశ్చర్యానికి అవధులు లేకుండా పోయింది. శత్రువు ఏ వ్యూహంతో ఉన్నాడో అర్థంగాక ప్రతి గది బహు జాగ్రత్త గాలించారు. గదులన్నీ నిర్మానుష్యంగా ఉన్నాయి. ఎలాంటి అలికిడి లేదు. ప్రతి గది మౌనంగా రోధిస్తున్నట్టు వుంది. చివరకు ఒక పెద్ద హాలులోకి ప్రవేశించారు. అక్కడి దృశ్యము చూచి అందరూ నిశ్చేష్టులై నిలబడిపోయారు. 960 మంది పురుషులు, స్త్రీలు, పిల్లలు చనిపోయి ఉన్నారు. రోమన్ జనరల్ ఫ్లావియస్ సిల్వ వారి ప్రక్కనే చూస్తూ నిలబడ్డాడు. విజయము తనదా? లేక చనిపోయిన వీరిదా? అతనికి సమాధానము దొరకలేదు. తను కోటను ముట్టడించింది యీ శవాల కొరకేనా? తనను పంపిన చక్రవర్తికి విజయ సంకేతంగా ఏం బహూకరించాలి? ఈ

శవాలనా? రోమన్ సైనికులు ఆ శవాలముందు వినమ్రులై నిలబడ్డారు. "మీ ముందు మేమే ఓడిపోయాం" అని చెప్తున్నట్టుగా వారి ముఖాలున్నాయి.

తరువాత సైనికులు కోటలో ఉన్న ప్రతి గదినీ గాలించారు. దాదాపు 110 కంటె ఎక్కువ గదులున్నాయి. ఒక గదిలో వేలకొలది బాణములను కాల్చివేసిన గుర్తులున్నాయి. మరొక గదిలో వాళ్ళ బట్టలు, వండుకొనుటకు ఉపయోగించిన పాత్రలు మిగతా వస్తువులు ఒకచోట కుప్పపోసి కాల్చివేసిన గుర్తులున్నాయి. మరికొన్ని గదులలో ఆహార పదార్ధములు అలాగే ఉన్నాయి. వాటికి నిప్పు పెట్టలేదు. యూదులకు ఆహారము లేక ఆకలికి తాళలేక చనిపోయారని శత్రువులు తలంచకుండునట్లు వాటిని అలాగే వదిలేసారు. మరొక గదిలో వారి పవిత్ర లేఖన భాగములు కాల్చకుండ వదిలేశారు. అందులో ఆదికాండము, లేవీయకాండము ద్వితీయోపదేశకాండము, కీర్తనలు, యెహెజ్కేలు, ప్రసంగి గ్రంధములోని కొన్ని భాగములు ఉన్నాయి. వీటినిబట్టి వారు యెహోవా దేవునియందు ఎంత భయభక్తులు గలవారో సులభముగా గ్రహించవచ్చును. మరొక గదిలో ఇద్దరు స్త్రీలు, 5 మంది చిన్నపిల్లలు కనబడ్డారు. ఆ గుంపుపొరబాటున కత్తివేటు వారిమీద పడలేదని ఇప్పుడు చంపమని ముందుకు వచ్చారు. కొంత సైన్యమును కోటకు కాపలాగా వుంచి, ఫ్లావియస్ సిల్వా వచ్చిన దారినే వట్టి చేతులతో తిరిగి వెళ్ళాడు.

మస్సదా ఒక ఎన్నడూ ఓడిపోదని, మస్సద ఎన్నడూ జయింపబడదని ఇశ్రాయేలీయులందరూ చెప్పుకుంటారు. ఇది చరిత్ర నిరూపించిన సత్యమని వారు నమ్ముతారు. ఇశ్రాయేలీయుల సాంస్కృతిక వైభవాన్ని చాటుతూ గత కాలపు ప్రాధాన్యతను తెలియజేస్తూ మస్సద కోట నేటికీ నిలిచివుంది. అది జాతీయ ప్రాముఖ్యతగల యాత్రాస్థలమని అనేకమంది సంవత్సరము పొడుగునా దానిని దర్శిస్తున్నారు.

**పవిత్ర ప్రాంతాల పర్యటన!**

ఇశ్రాయేలు దేశము వంటి ప్రాంతము ప్రపంచములో మరొకటి లేదంటే అతిశయోక్తి కాదు. ఇక్కడ ప్రతి సూక్ష్మమైన వాటిలో కూడా దేవుని స్పష్టమైన చిత్తము కన్పిస్తుంది. ప్రపంచ దేశాలకు యిది ప్రధాన ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచింది. ప్రతి కొండ, నది, సరస్సు, లోయ, అణువణువుగా దేవునిచే నిర్దేశింపబడి దీవించబడిన ప్రాంతం. కొన్నివేల సంవత్సరాలుగా యాత్రికులు పురాతన యెరుషలేములో పవిత్ర స్థలాలను ఘట్టాలను గుండెల్లో పదిలపర్చుకొని తరించే యాత్రికులతో నిత్యము కోలాహలంగా విరజిల్లే ఇశ్రాయేలు దేశం నిజంగా పుణ్యభూమి.

ప్రతి వ్యక్తి వ్యక్తిగతంగా దాగిన ఆణిముత్యాల జ్ఞాపకాలను ఏరుకొని, అట్టి అమూల్య సంపదను భద్రపరచుకుంటారు. సహజప్రకృతి సంపదల నిధులతో, వింత కాంతులు ప్రజ్వరిల్లు పచ్చని కంబళ్ళు కప్పిన పర్వతశ్రేణి, హెర్మోను తెల్లని హిమముతో కప్పబడిన సౌందర్యంతో, యొర్దాను, గలిలయ, నైలునది ప్రాంతాలు స్వచ్ఛమైన నీటి ధారలతో వెచ్చని ఊటలుగా సాగిపోయే

శవాలనా? రోమన్ సైనికులు ఆ శవాలముందు వినమ్రులై నిలబడ్డారు. “మీ ముందు మేమే ఓడిపోయాం” అని చెప్తున్నట్టుగా వారి ముఖాలున్నాయి.


తరువాత సైనికులు కోటలో ఉన్న ప్రతి గదినీ గాలించారు. దాదాపు 110 కంటె ఎక్కువ గదులున్నాయి. ఒక గదిలో వేలకొలది బాణములను కాల్చివేసిన గుర్తులున్నాయి. మరొక గదిలో వాళ్ళ బట్టలు, వండుకొనుటకు ఉపయోగించిన పాత్రలు మిగతా వస్తువులు ఒకచోట కుప్పపోసి కాల్చివేసిన గుర్తులున్నాయి. మరికొన్ని గదులలో ఆహార పదార్ధములు అలాగే ఉన్నాయి. వాటికి నిప్పు పెట్టలేదు. యూదులకు ఆహారము లేక ఆకలికి తాళలేక చనిపోయారని శత్రువులు తలంచకుండునట్లు వాటిని అలాగే వదిలేసారు. మరొక గదిలో వారి పవిత్ర లేఖన భాగములు కాల్చకుండ వదిలేశారు. అందులో ఆదికాండము, లేవీయకాండము ద్వితీయోపదేశకాండము, కీర్తనలు, యెహెజ్కేలు, ప్రసంగి గ్రంధములోని కొన్ని భాగములు ఉన్నాయి. వీటినిబట్టి వారు యెహోవా దేవునియందు ఎంత భయభక్తులు గలవారో సులభముగా గ్రహించవచ్చును. మరొక గదిలో ఇద్దరు స్త్రీలు, 5 మంది చిన్నపిల్లలు కనబడ్డారు. ఆ గుంపుపొరబాటున కత్తివేటు వారిమీద పడలేదని ఇప్పుడు చంపమని ముందుకు వచ్చారు. కొంత సైన్యమును కోటకు కాపలాగా వుంచి, ఫ్లావియస్ సిల్వా వచ్చిన దారినే వట్టి చేతులతో తిరిగి వెళ్ళాడు.

మస్సదా ఒక ఎన్నడూ ఓడిపోదని, మస్సద ఎన్నడూ జయింపబడదని ఇశ్రాయేలీయులందరూ చెప్పుకుంటారు. ఇది చరిత్ర నిరూపించిన సత్యమని వారు నమ్ముతారు. ఇశ్రాయేలీయుల సాంస్కృతిక వైభవాన్ని చాటుతూ గత కాలపు ప్రాధాన్యతను తెలియజేస్తూ మస్సద కోట నేటికీ నిలిచివుంది. అది జాతీయ ప్రాముఖ్యతగల యాత్రాస్థలమని అనేకమంది సంవత్సరము పొడుగునా దానిని దర్శిస్తున్నారు.

**పవిత్ర ప్రాంతాల పర్యటన!**

ఇశ్రాయేలు దేశము వంటి ప్రాంతము ప్రపంచములో మరొకటి లేదంటే అతిశయోక్తి కాదు. ఇక్కడ ప్రతి సూక్ష్మమైన వాటిలో కూడా దేవుని స్పష్టమైన చిత్తము కన్పిస్తుంది. ప్రపంచ దేశాలకు యిది ప్రధాన ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచింది. ప్రతి కొండ, నది, సరస్సు, లోయ, అణువణువుగా దేవునిచే నిర్ధేశింపబడి దీవించబడిన ప్రాంతం. కొన్నివేల సంవత్సరాలుగా యాత్రికులు పురాతన యెరుషలేములో పవిత్ర స్థలాలను ఘట్టాలను గుండెల్లో పదిలపర్చుకొని తరించే యాత్రికులతో నిత్యము కోలాహలంగా విరజిల్లే ఇశ్రాయేలు దేశం నిజంగా పుణ్యభూమి.

ప్రతి వ్యక్తి వ్యక్తిగతంగా దాగిన ఆణిముత్యాల జ్ఞాపకాలను ఏరుకొని, అట్టి అమూల్య సంపదను భద్రపరచుకుంటారు. సహజప్రకృతి సంపదల నిధులతో, వింత కాంతులు ప్రజ్వరిల్లు పచ్చని కంబళ్ళు కప్పిన పర్వతశ్రేణి, హెర్మోను తెల్లని హిమముతో కప్పబడిన సౌందర్యంతో, యొర్దాను, గలిలయ, నైలునది ప్రాంతాలు స్వచ్ఛమైన నీటి ధారలతో వెచ్చని ఊటలుగా సాగిపోయే




సెలయేటి ఒంపుసొంపులతో, అనేక రోగులు స్వస్థతపై వాగులలో స్నానాలుచేసే వాటి కలలతో, గొప్ప భవనాలతో, పార్కులతో, గొప్పప్రవక్తల సమాధులతో, పురాతన వస్తు ప్రదర్శన మ్యూజియములతో రంగుల వలయముగా ఆధునాతనంగా కట్టబడిన గొప్ప హోటళ్ళు వసతి కేంద్రాలతో, మృతసముద్ర ఖనిజాలతో యిటీవల తయారీలో వెలువడిన గొప్ప విశేష సంపదలతో ప్రత్యేక షాపింగు కేంద్రాలతో యెరుషలేములో ఎత్తైన రెండవ దేవాలయ గోపురాలు, ఒలీవల చెట్ల పచ్చదనాలు, ఎడారి ఒంటరితనాలు, బైబిలు ప్రతులు దాచబడిన గుహల సమూహంతో, క్రీస్తు తాకిన, వీక్షించిన ప్రతి ప్రాంతాన్ని, ఆధ్యాత్మిక సద్భావాలతో, భక్తితో పరవశించే యాత్రికులను సహృదయాలతో ఉదారంగా 'షాలోం' అనే పలుకరింపులతో అలరారు పవిత్రక్షేత్రం పరిశుద్ధ ప్రాంతమే.

ఆధునిక, ప్రాచీన సంస్కృతులు మిళితమై, ప్రాంతాల ఆప్యాయతతో 'షాలోం' పలుకరింపులతో ఆహ్లాదకర మైన యాత్రికుల యాత్ర వినోదయాత్ర మాత్రమే కాక విజ్ఞానయాత్ర, పుణ్యక్షేత్ర యాత్ర.

అనాదిగా నివసించిన విశ్వాస వీరుడైన అబ్రహాం, దేవుని యిల్లంతటిలో నమ్మకస్తుని జ్ఞాపకాలు 4000 సంవత్సరాలక్రితం జీవించిన ప్రాంతాలు దర్శిస్తాము. 3000 సం॥ క్రితము దావీదు మహారాజు పరిపాలించిన కాలవిశేషాలన్నీ ఆ గొప్ప విశిష్టతల్ని కొనియాడి తరించగలము.

పవిత్ర క్షేత్రాల సందర్శన

క్రీస్తు జీవితానికి, వ్యక్తిగతంగా ప్రతివ్యక్తికి వర్తిం



# నజరేతు

యెరూషలేముకు దక్షణ ప్రాంతం బెత్లెహేము క్రీస్తు పుట్టిన ప్రాంతము. దావీదు స్వీయప్రాంతం. యీ ప్రాంతంలోనే గొల్లలు దూత క్రీస్తు జనన సందేశంతో సంభ్రమ మెందారు యూదాప్రాంత పర్వతశ్రేణితో ఆవరింపబడి వింత సొగసులతో ఠీవిగా నిలిచినపట్టణమే యెరుషలేము. యూదా ఈ ప్రాంతానికి ఉత్తరంగా సమరయ ప్రాంత ముంది. యూదయ ప్రాంతానికి తూర్పుగా యూదా అరణ్య ప్రాంతం. ఎడారి ప్రాంత దిగువ అతి లోతైన దిక్కుగా మృత సముద్రం నిలిచింది. యెరుషలేముకు పడమర దిశగా ఎతైన ప్రాంతాలతో అతిసారవంతమైన పరిచయాలతో తెల్లని యిసుక విస్తరించి మధ్యధరా ప్రాంతపు ఒడ్డు అతిరమ్యంగా తిలకించుట కింపుగా ఉంటుంది.

మధ్యభాగంలో టెల్ ఆవీవ్, జాఫా నిలిచింది. చూపుమరల్చుకోలేని వింత అందాలు గల యీ ప్రాంతంలో ప్రతిభాగం ప్రాముఖ్యత గలదిగా గమనించాలి. ప్రాచీనవస్తు సంపదల సమృద్ధితో ప్రాచీన చరిత్రలో ఘనమైన ఘట్టాల అపూర్వ చారిత్రాత్మక వివరాలు, స్పష్టమైన ఆధారాలతో, సంఘటనలన్నీ బైబీలులో పొందుపర్చిన సత్యాలకనుగుణంగా నిలిచి నేడు యాత్రికుల్ని ఆశ్చర్యభరితుల్ని చేస్తాయి.

# బెత్లెహేము

పవిత్రక్షేత్ర ప్రాంతం క్రీస్తుమయం ప్రపంచ చరిత్రలో ప్రముఖ పాత్ర వహించిన ఏకైకవ్యక్తి నజరేయుడైన క్రీస్తుగాక మరెవ్వరు? అనామక గ్రామంలో, సామాన్య కుటుంబములో జన్మించిన క్రీస్తు, కోటానుకోట్ల ప్రజలు కొలిచే రాజుగా, ప్రభువుల ప్రభువుగా ఆరాధనకు యోగ్యుడుగా అత్యవసరకాలంలో, అవసరమైన ప్రపంచ కేంద్రప్రాంతంలో జన్మించారు. చరిత్రకారుల కథనం బట్టి 4 నుండి 6 BC లో క్రీస్తు జన్మించారు. రోమనుల కాలంలో రోమను పద్ధతిలో 30 AD లో క్రీస్తుసిలువ వేయబడ్డారు. క్రీస్తు జన్మ వివరం.

3.క్రీస్తుతల్లి కన్యకయైన మరియకు నజరేతులో గాబ్రియేలు దూత దర్శనము బట్టి జన్మించే క్రీస్తు వివరాలు తెలిసాయి. మరొక స్త్రీయైన ఎలిజబెత్ మరియు సమీపబంధువు గొడ్రాలైననూ కుమారునికని యోహానుగా క్రీస్తుకు మార్గం సరాళము చేయువాడిగా చేసింది. పరిశుద్ధాత్మవల్ల కన్యకగా ఉండి గర్భవతిగా ఉన్న స్థితిలో ఆదరణకై బంధువైన ఎలిజబెతును చేరడానికి యూదయ ప్రాంతానికి దూరప్రయాణం చేసి వచ్చిన మరియను చూచి గర్భవతిగా నున్న ఎలీసబెతు గర్భంలో బిడ్డ గంతులువేయగా స్తుతిగీతాలతో మరియను ప్రశంసించింది.

జనాభా లెక్కలలో పేర్లు వ్రాయించదలచి బెత్లెహేము ప్రయాణమయ్యారు. మరియు యోసేపులు క్లిష్టపరిస్థితులలో సత్రాలలో స్థలంలేక పశువులపాకలో గడపగా క్రీస్తు జన్మించారు. క్రీస్తు జన్మించిన ప్రాంతాల్ని దర్శించేందుకు సర్వమానవాళికి రక్షకుడు పుట్టిన స్థలం పరవశించిన ప్రయాణికులతో నాడు, నేడు పావనమయింది. తూర్పు జ్ఞానుల సందర్శనం వీరందరి జ్ఞాపక చిహ్నాలుగా గొప్ప దేవాలయాలు నిర్మాణం చేసారు. మరియు యోసేపులు క్రీస్తుతో హేరోదు చనిపోవు వరకు ఈజిప్టు పారిపోయారు. ఆ తర్వాత యవ్వనకాలము వరకు నజరేతులో క్రీస్తు గడిపాడు. ఒకసారి 12వ యేట పులియని రొట్టెల పండుగనాడు యెరూషలేము దేవాలయ ప్రవేశము, క్రీస్తు మాటలు చూచి యూదామత బోధకులు ఆశ్చర్యచకితులయ్యారు.

30 సంవత్సరాల వయస్సులో క్రీస్తు యోర్ధాను నదీప్రాంతాలకు విచ్చేసి బాప్తీస్మమిచ్చు యోహానుతో బాప్తీస్మం పొందాడు. ఈయన నా ప్రియకుమారుడని ఆకాశం నుండి స్వరము, పరిశుద్ధాత్మ పావురమువలె ప్రత్యక్షమైన వైనం చూచిన యోహాను పరిశుద్ధాత్మలో బాప్తీస్మ మిచ్చువాడు క్రీస్తు అని తెల్పాడు.



# పవిత్ర క్షేత్రాల సందర్శన !

**ఇశ్రాయేలు బైబిలు చరిత్ర ఆధారంగా సేకరించిన చరిత్ర విశేషాలు,**
**యెరుషలేము పరిపాలనా చరిత్రాత్మక విశేషాలు-స్థలాలు,**
**మన రక్షకుడైన క్రీస్తు భూమిపై సంచరించిన పవిత్రక్షేత్రాలు**

1. షాలేం టవర్ ద్వారా ప్రతివారం టెల్ ఆవీవ్ సిటీచూపుతారు. 50,60 సం॥ నుండి మరింత ఘనత హెచ్చింది విమానాశ్రయం చాల ఆకర్షణీయంగా ఉంది. రంగురంగుల కాంతిలోనున్న ఇశ్రాయేలు యాత్రా వివరాలు. నాటి ఏడు సంఘాల పరిస్థితులు నేటి క్రైస్తవ విశ్వాసములో విభిన్న రూపాలుగా లోకంలో రాజీపడు క్రైస్తవులు శ్రమలకోర్చిన విశ్వాసులు మొదలగు అనుభవాలు ప్రతివ్యక్తికి మేల్కొలుపుగా నుండి ఆధ్యాత్మిక లోతుల్లోకి నడిపించి క్రీస్తూ రమ్ము, అని రాకడకై ఆహ్వానించు సిద్ధపాటు కావాలి.

యెరూషలేము ఇశ్రాయేలంతటిలో పెద్దపట్టణము. ఇశ్రాయేలీయులలో 3,10,000 యూదులున్నారు. ఇక బైబిలు కాలంనాటి విలువైన స్థలాల సందర్శనార్థం గొప్ప ఉత్సాహంతో రంగంలో అడుగుపెట్టాము. నేటి యొప్పే చూడాలని బయలు దేరాము. యొప్పె చేరుదారిలో సముద్రపు తీరాన పయనం. ఆనాటి యొప్పె ప్రాధాన్యతను మనస్సారా తలంచాము.



**కైసరియా :**

హేరోదు కాలంనాటి (సిరియా) కైసరియా ఓడరేవు ప్రాంతము చాల పెద్దదిగా ఆకర్షణీయుడైన సుందర ప్రాంతము. అందరము జ్ఞాపకచిహంగా ఫోటోలతో బృందమంతా ఉత్సాహంగా పరికించాము. బైజాంటిన్ కాలం నాటి 'వీదులు, ఆనకట్ట, ఆ ప్రాంతం రోమన్ల థియేటరు నాటకశాల, క్రూసేడర్ల పట్టణము ప్రత్యేక ఆకర్షణ. పవిత్ర క్షేత్రాల రేవుపట్టణాలన్నిటిలో తల మానికంగా పురాతన వస్తువుల పెన్నిధి నిధి కైసరియాలో చూచాము.

1. రోమన్లకు ప్రాముఖ్యమైన ప్రాంతం. పొంతిపిలాతు యిల్లు యీ ప్రాంతమే.
2. అగ్రిప్పరాజు చనిపోయినది పురుగు పట్టిన ప్రాంతమిదే. అపో 12:19-23. కేవలం దేవుని కివ్వవలసిన ఘనతను తానే అపాదించుకున్న విధానానికి ప్రతిఫలంగా దేవుడిచ్చిన తీర్పు.
3. కైసరియా శతాధిపతి కొర్నేలి యిల్లుగల ప్రాంతము. అపో. 10 అధ్యాయములో పేతురు ప్రసంగము ద్వారా ఆత్మీయంగా బలపడి బాప్తీస్మ అనుభవం పొందాడు.
4. పేతురు చెరసాలనుండి తప్పించబడిన అద్భుతము. దూత పరిచర్య అపో. 12:19 రెండవసారి ఆ పట్టణాన్ని దర్శించాడు. క్రీస్తు శిష్యుడైన ఫిలిప్పు అతని నలుగురు కుమార్తెలు నివసించిన ప్రాంతమిదే. అపో. 8:40. ఫిలిప్పు కుమార్తెలు భక్తిగలవారు ప్రవచించువారు. అపో 21:8,9.

పౌలుదైవసేవలో విగ్రహారాధికుల మధ్య గొప్పసేవ చేయనారంభించగా శ్రమకల్గింది. శోధనలు వ్యతిరేకతలో నలిగిపోయాడు.

అపోస్తులకార్యాలలో గొప్ప సవాలుతో కూడిన పౌలు జైలులో గడిపిన దినాలు చిరస్మరణీయాలు. గొప్ప నిర్ణయాలతో కూడిన సంజాయిషీ అధికారులను కదిలించింది ఫెలిక్స్ ముందు, యూదయ గవర్నరుగారి ముందు అపో. 24:1–22 ప్రకారము గొప్ప సవాలుతోకూడిన ధీరత్వ సాక్షము విలువైనది. రెండు సంవత్సరాల తర్వాత ఫేస్తు సమక్షంలో అపో 15:1–12 ఆ తర్వాత అగ్రిప్పరాజు వద్ద ధైర్యంతో పౌలు నిలిచాడు తన విశ్వాసాన్ని ప్రకటించాడు.

అపో. 26 అధ్యాయంలో వివరాలున్నాయి ఆ తర్వాత రోమన్ల చిత్రహింసలు యూదులపట్ల బహుభయంకరం కాగా 70 లో రోమన్లదాడితో యెరూషలేము నాశనమయింది.

3 శతాబ్ధపు A D లో క్రైస్తవ జ్ఞానము ఆధ్యాత్మిక వేదాంతము మతాచారాలను గూర్చిన ఆద్యయనము ఆరంభమయింది. అలెగ్జాండ్రియాను బట్టి తూర్పు ప్రాంతంలో గొప్ప ప్రాముఖ్యతగల క్రైస్తవ లైబ్రరీలు ఉనికి ఎన్నదగినవి 4 శతాబ్దంలో యూదా పాఠశాలలు క్రైస్తవ సమాజము వెలుగులోనికి వచ్చాయి. 9వ శతాబ్దంలో అరబ్బును జయించు కాలంలో రాజ్యాంగంగా ఆర్థికంగా పరిస్థితులు దిగజారినా, క్రూసేడర్ల కాలంలో పాతచరిత్రను భద్రపరుస్తూ పునరుద్ధీకరించి వైభవాన్ని కాపాడారు. 4వ శతాబ్దం BC లో తూర్పు యూసీబియస్ ప్రధమ క్రైస్తవ రచయిత కైసరియా బిషప్పుగా నియమించారు. యూదా తరం కూడా స్థిరపడింది.

కైసరియా, అన్యులకును సువార్త బోధించు కైసరియా మధ్యధరా సముద్ర ఒడ్డు ప్రాంతంలో ఉంది. యిది దెకపొలిస్ రోముతో సంది చేయబడింది. పిలాతు యిక్కడనే నివసించాడు. బైబిలు చరిత్రలో యీ ప్రాంతం ప్రాముఖ్యత వహించింది.

1. అపో 8:40 ఫిలిప్పు కూడా సువార్తను కైసరియాకు అందించాడు. ఫిలిప్పు కైసరియకు వచ్చువరకు సువార్త ప్రకటించుచు వచ్చెను.
2. అపొ 10. పేతురు కొర్నేలికి సువార్త అందించిన వివరాలున్నాయి. కొర్నేలి భక్తిపరుడు మొదటి అన్యుడు క్రీస్తును వెండించుట.
3. అపొ. 12:19–23 రాజు పురుగులు పడి చనిపోయిన విధం వ్రాయబడింది. హేరోదు కైసరులో నివసించెను. దేవుని మహిమ పర్చనందున పురుగులుపడి మరణించాడు.
4. అపొ 9:30 యీ ప్రాంతం నుండి పౌలు తార్సుకు ప్రయాణమయ్యాడు. కైసరయకు పౌలును తోడుకొని వచ్చి తార్సునకు పంపారు..
5. అపొ 18:22 ఎఫెసి నుండి యెరూషలేము ప్రయాణించిన పౌలు యీ ప్రాంతం చేరాడు. కైసరియా రేవున దిగి అక్కడి నుండి యెరూషలేము వెళ్ళాడు.

6. అపో 21:10-13 అగబు ప్రవచనం ద్వారా పౌలు శ్రమలు బందీగూర్చి తెల్పాడు. అగబు ప్రవక్త చెప్పాడు. కైసరుకు వచ్చి పిలిప్పు యింటిలో ఉన్నాడు. అపో. 7:10, రోమా15:27 అన్య జనులు వీరి ఆత్మ సంబంధమైన విషయములో పాలివారైయున్నారు గనుక సహాయం చేయాలి.
7. అపో 23:23 కైసరియ వరకు వెళ్ళుటకు ఇన్నూరుమంది సైనికులు 70 మంది రౌతులతో పౌలును పంపారు.
8. పౌలు నేరస్తునిగా నిలిచి ధైర్యముగా విశ్వాసాన్ని గూర్చి సాక్షమిచ్చాడు.

**లుద్ద :** మేము దిగిన హోటలుకు ప్రాంతానికి 11మైళ్ళదూరంలో ఉంది. బైబిలులో ఉన్న పేరుగల ప్రాంతం దర్శించే భాగ్యానికి మేమంతా సంబరంగా హృదయంలో స్తుతిగానాలతో ప్రయాణంలో ఆనందభరితులముగా సాగిపోయాం. వాస్తవంగా లుద్ద ప్రాంతము ప్రముఖ విమానాశ్రయము బెన్‌గురియన్ విమానాశ్రయానికి యెరూషలేము 36 మైళ్ళుదూరంలోనే లుద్ద ప్రాంతముంది.

సంఖ్యా 11:35 లోయ అనుభవంలోను నివసించిరి. నెహెమ్యా ఈ ప్రాంతాన్ని దర్శించాడు. పేతురు సకల ప్రదేశములో సంచారము చేస్తు లుద్దలో కాపురమున్న పరిశుద్ధుల యొద్దకు వచ్చాడు. ఐనెయాను 8సం॥. మంచంపట్టిన వ్యక్తి బాగుచేసాడు. అనేకులు ప్రభువు తట్టు తిరిగారు.

**మెగిద్దో :**

సొలోమోనుచే కట్టబడిన పట్టణాలలో ఒకటి. మూడు రధాలు పట్టణాలు శిధిలాలు చూచాము. వీటి చిహ్నాలు అత్యంత ఆశ్చర్యచకితుల్ని చేశాయి. రాబోవు దినములలో మంచికై పోరాడి సాతాను పై యుద్దంలో జయం పొందాలనే పాఠం త్రవ్వకాల్లో వెలికి తీసిన వింతైన విశేషాలు మ్యూజియంలో పొందుపరిచారు. బైబిలు గ్రంథంలో చాలచోట్ల వివరాలున్న ప్రత్యేకత గలది.

1. రాజులు 9:15 1 రాజులు 4:12. మెగిద్దో గెజెరు పట్టణాలు సోయరు వెనుక కట్టించాడు. 2. రాజులు 9:14-28, 23,29,31.ఆహాబు మెగిద్దోకు పారిపోయి మరణమాయెను. 4. ప్రకటన 16:16 మహాదినపు యుద్ధస్థలము .న్యాయాధిపతులు 5:19. నూతన నిబంధనలో ప్రక. 16:14-16. దేవుని మహాదినమున జరుగు యుద్ధమునకు లోకమంతట ఉన్న రాజులు పోగుచేయవలెనని వారియొద్దకు బయలు వెళ్ళి హెబ్రీభాషలో మాక్ మెగిద్దోనను చోటుకు వారిని పోగుచేసెను.

Jazeel (యెజ్రేయేలులోయ) లోయకు పడమర అంచున మెగిద్దో ఉంది. పురావస్తు పరిశోధనకారులు దీనిని 20 విభిన్న పొరలుగా వెలికితీయగా Tel magidda టెల్‌మెగిద్దో ఎన్నో వేలసంవత్సరాల చరిత్ర బయలుపడింది. దీని అర్థము మెగిద్దో పర్వతము. ఎందరో యుద్ధాలు చేసిన ప్రసిద్ధ ప్రాంతము. 15వ BC లో శతాబ్ధం ఐగుప్తీయుడైన Thutmose 111 తుట్‌మోస్ ఐగుప్తుకు ఆధారంగా నిలిపాడు. మెగిద్దో కాలువలవద్ద తనకు న్యాయా. 5:19 న్యాయాధిపతుల కాలంలో యుద్ధం చేసారు. కనానీయులకు ఈ లోయ ప్రముఖ పట్టణంగా ఉండేది. సొలొమోను రాజు దీనిని అధికార ప్రాంతంగా ప్రకటించాడు.



1 రాజులు14:12 అనేక రాజులు వచ్చి యుద్ధం చేశారు.

**యెజ్రెయేలు లోయ :**

6. ప్రకటన గ్రంథంలో 16:16లో రాబోవు సంఘటనలో ప్రాముఖ్యమైన యుద్ధాలు తాకిడి ఆరంభమని భక్తులు వివరిస్తున్నారు.

A Lessou our prepare for Comeng judyament & to ony to God in vaay to get abundance

**బైబిలు గ్రంథంలో ఉనికి :**

1. న్యాయాధి 6:33, 7:1 గిద్యోను కాలంలో యెజ్రెయేలు మైదానములో దిగిరి లోయలోనికి దిగి యుద్ధం చేశారు.

2. 1 రాజులు 18:46 యెహోవా హస్తము ఏలియాను బలపర్చగా యెజ్రెయేలు గుమ్మము నొద్దకు వచ్చెను.

3. హోషెయా 1:10–11, 2:21–23 యెజ్రెయేలు దినము మహా ప్రభావముగల దినముగా నుండును. నేను దాని భూమియందు నాకొరకై ఎత్తెదను.

4. ప్రకటన 16:13–16 మహా దినము యుద్ధము జరుగనైయున్న స్థలము వివరణ. రెండు పర్వతముల మధ్య స్థలమే యీ లోయ గలిలయకు ఉత్తరంగా సమరయకు దక్షిణంగా నిలిచింది. యూప్రటీసునది, నైలునది ప్రాంతంలో యుద్ధాల సమయంలో దీని మీదుగా



పయనిస్తారు.  అనేక దేశస్తులు యుద్ధాలు చేసారు. ఐగుప్తు ఫరోలు, హిత్తీయులు, ఇశ్రాయేలీయులు, ఫిలిష్తీయులు, అస్సీరియులు, పర్షియన్లు, గ్రీకులు రోమన్లు, క్రూసేడర్లు, టర్కీలు బ్రిటీష్ వారు యుద్ధం చేసిన ఆధారాలున్నాయి.

**కర్మేలు పర్వతము**

దేవుని ద్రాక్షతోట 450 బయలు దేవతలను దేవుని పట్ల ప్రేమలో రోషంలో ఏలియా సవాలుచేసి చంపిన స్థలం దేవుడు అన్నా పంపి బలిపీఠంపై బలిని దహించిన గొప్ప అద్భుత

స్థలం. ఈ పర్వత ప్రాంతం బహు పవిత్రత సంతరించుకొని దేవుని మహాబల ప్రభావాన్ని బయలుపర్చిన గొప్ప స్థలము యిది ఏలియా ప్రవక్త పర్వతము. తేనెపట్టు ఆకృతిలో గుహల మయమైన ప్రాంతం చాలా వింతగా కన్పించింది. యీ గుహలలోనే మహా భక్తులు ఏకాంతంగా నివసించారు. చరిత్ర యీ పర్వతానికి దక్షిణంగా Place of burning (EL muhraqia) ఉంది. యీ పర్వత చరియల్లో ప్రవహించినది. కీషోను. 1 రాజులు 18:40. యిదే ప్రాంతములో పురాతనమైన నీటి ఫౌంటెన్ ఉంది. ఈ నీటిఊట నుండి ఏలియా బలిపీఠంపై ప్రోక్షింపబడిన నీటిని ఉపయోగించారు. గుండ్రంగా పేర్చబడిన 12 రాళ్ళు దహనబలికి పీఠంగా ఉంది.

1883 సం॥ కర్మేలు చర్చికి ప్రారంభోత్సవం జరిగింది. చర్చికి మధ్యలో 12 రాళ్ళు పేర్చారు. ఆ ప్రాంగణపు తోటలో ఎత్తైన శిలా విగ్రహాన్ని ఏలియా రోషంతో కత్తిదూస్తున్న భంగిమ అత్యంత ఆశ్చర్యచకితుల్ని చేసింది. ఆనాటి ఏలీయా ముఖ కవళికలలో దేవుని కొరకు తపన రోషము సవాలు చేసిన తీరు సుస్పష్టమైంది. యిట్టి విశ్వాసానికి దేవుని పక్షంగా నిలిచినవారు హతసాక్షులయ్యారు. ఏలియా గుహ ప్రాంతంలో నేడు ఫ్రెంచివారు18 వ శతాబ్ధంలో చాల పెద్ద చర్చిని నిర్మించారు. నెపోలియన్ కాలంలో ఆ చర్చి వినాశనమయింది. 1886 సం॥లో ఆ చర్చి ఆరంభించారు. 1 రాజులు 18:19 బైబిలు చరిత్ర వివరాలను బయలు దేవతలను బట్టి ఆబద్ధప్రవక్తల సంఖ్య 450. అషేరా దేవి ప్రవక్తలు నాలుగువందల మందిని పిలువ నంపించారు.

1 రాజులు 18:23 రెండు ఎద్దులలో ఒక దానిని ఎన్నుకోవాలి. 2 మానికలు గింజలుపట్టు కందకము త్రవ్వాలి. యాకోబు 12 మంది కుమారుల గోత్రాలకు గుర్తుగా 12 రాళ్ళు పేర్చాలి. ఆ దహన బలిపీఠాన్ని సరి చేసిబాగు చేయాలి. నాలుగు తొట్లనిండ నీరు 2,3 సార్లుగా మునిగి పోవునట్లు పోయాలి. అగ్ని లేకుండానే కట్టెల మీద ఉంచాలి. రెండవ ఎద్దు సిద్ధం చేసి కట్టెలమీద ఉంచాలి. దేవత పేరు పెట్టి ప్రార్థించండని ఏలియా సవాలుచేశాడు. సాయంత్రం వరకు అరచి అలసిపోగా ప్రార్థించిన ఏలియా దహించిన అగ్నిని చూచిన ప్రజలు అద్భుతాన్ని చూస్తూ యెహోవాయే దేవుడు అని కేకలు వేసిరి. ఒక్కరినైనా తప్పించుకొని పోనీయక బయలు ప్రవక్తలను కీషోను వాగుదగ్గర వారిని వధించాడు.

**హైఫా పట్టణము.**

యిది అతిసుందర తీరప్రాంతము. ఇశ్రాయేలు పట్టణాలలో మూడవ పెద్దపట్టణము. 2,07,000 మంది నివసిస్తారు. వ్యాపార కేంద్రము. అంతర్జాతీయ వ్యాపారం, యంత్రాంగ పరికరాల ఉత్పత్తి కేంద్రం. ఎన్నో వివిధ షాపుల నిలయం యీ ప్రాంతాలన్నీ మధ్యధరా సముద్రం కర్మేలు పర్వత శోభ మితంగా ఉంటాయి. సహజ ప్రకృతి నిలయము ఎన్నో వృక్షాలు,

పుష్పాలు రకాలు ఒకవైపు గలిలయి సముద్ర తీరం, మ్యూజియముల నిలయముగా, విశ్వ విధ్యాలయాల కేంద్రంగా పేరుగాంచింది. సాంస్కృతిక కార్యక్రమాలు కేంద్రం తూర్పు దిశగానున్న పర్వత శిఖరాలపై పార్కు చాల అందమైన వివరాల నిలుస్తుంది. కర్మెలు నిర్వాహకుల పాలనలో ఉంది.

1. బైబిలు చరిత్రధారంగా ప్రసిద్ధిగాంచిన ప్రాంతం 1 రాజులు 18:17-40 అక్కడనే రెండు గ్రామాలు పేరుగాంచాయి. Diliyat - el Carmel & Istiya Sletha మేరి మఠ కేంద్రముంది. ఎలీషా గుహ ఉంది. కర్మెలు దేవుని మహాశక్తిని గూర్చి పాఠం తెల్పుతుంది. . Morent Carmel one yard of God. దేవుని ద్రాక్షాతోట అని పేరు. 2 దినవృ 26:10. రాజు అనేక బావులు తవ్వించాడు. వ్యవసాయప్రాంతం. కర్మేలులో అనేకమంది వ్యవసాయకులుంటారు.

2. పరమగీతం 7:5 నీ శిరస్సు కర్మెలు పర్వతరూపం వర్ణననుబట్టి కర్మెలు అందమైన పర్వతశ్రేణి.

3. యెషయా 35:2 కర్మెలు షారోనులకున్న సొగస్సు దానికుండును.

4. యిర్మియా 46:18, 50:19 సముద్రప్రాంతంలో కర్మెలు ఎట్టిదో అట్టివాడై ఉండవచ్చును. వారు కర్మెలు మీద బాషానుమీద వేయుదురు. దేవుని న్యాయతీర్పు తెలుపుతుంది. నహూము 1:4 బాషాను కర్మెలును వాడిపోవును దేవుని ఉగ్రతకు జరుగు పనులివే. ఆమోసు 1:2 దేవుడు గర్జింపగ కర్మెలు శిఖరములు ఎండిపోవును. యెషయా 33:9 భాషాను కర్మెలు తమ చెట్ల ఆకులు రాల్చును. బయలుదేవతలో సవాలు. 1 రాజులు 18:19-39, కర్మెలు పర్వతము వద్దకు పిలువనంపుట. 1 రాజులు 18:41-45 కర్మెలు పర్వతముపై ప్రార్థించాడు. ఏలియా పరుగెత్తుట 1 రాజులు 18:46 ఏలియా గుహ కర్మెలు ముఖద్వారంలో ఉంది. ఆహాబు కోపానికి భయపడి దాగాడు.

**అక్కో (అక్రో).**

A lesson on resting Place విశ్రాంతి స్థలము. మత్తయి 11:28 అక్కో నివాసులను గూర్చి బైబిలులో ఉనికి న్యాయాధిపతులు 1:31 అక్కోనివాసులను, సీదోను నివాసులను, కనానీయులను వెళ్ళగొట్టక వారిమద్య నివసించిరి. యెహోషువా 19:24 అయిదవ వంతు చీటి అషేరీయుల పక్షమున వచ్చెను. అపొ 21:7 తూరునుండి వచ్చి తొలెమాయికి వచ్చి ఒక్కదినముంటి మి. టోలమిస్ మరొకపేరు. హైఫా ప్రాంతానికి 9 మైళ్ళ దూరంతో అర్ధచంద్రాకారముగా నున్న రేవుతీరం దీనికాపేరు టోలమిస్ అను ఈజిప్టు ప్రాంతంనుండి వచ్చింది. 1799లో నెపోలియను ఆక్రమించాడు. నేడు ఆ ప్రాంతం Akko పౌలు తన చివరి ప్రయాణముగా యెరుషలేము చేరుటకు యిక్కడే ఆగాడు. ప్రయాసపడి భారము మోయువారికి క్రీస్తు విశ్రాంతినిస్తాడని భావం గుర్తించాము. క్రూసేడర్ల కాలంలో 100 సంవత్సరాలుగా



ముఖ్యపట్టణంగా వ్యవహరించారు. మధ్యదరా తీరప్రాంతంలో వింత అందాలతో నిండిన ప్రాంతం. కొన్ని వేల సంవత్సరాల చరిత్ర దారమైన స్థలము.

కనానీయులు స్థిరపడిన ప్రాంతము. 3సం॥ లో గ్రీకులు దీనిపేరు మార్చారు. 12 శతాబ్ధములో యెరుషలేమును పోగొట్టుకున్న తర్వాత ఎన్నో భవనాలను కోల్పోయారు. త్రవ్వకాల్లో బయలుపడిన పెద్దహాలుకు Knight hall నైట్స్ హాలు అంటారు. 12వ శతాబ్ధంలో పరిశుద్ధ యోహాను పేర చాల  పెద్ద ఆహ్వానమందుకొని వేడుకలు సమీపించు నిర్వహించగల పెద్ద ఆవరణముండేది. 1292లో మహమ్మదీయులు అక్కోను నాశనము చేశారు. వారే మసీదుకట్టారు. పాతక్రొత్త వస్తుసముదాయంలో వింత అందంగల ప్రాంతమే ACCO

**అర్బేలు.**

A Lesson that God is our hiding place in the time of trouble. ఆపత్కాలంలో దాగుచోటు పాఠం నేర్చుకున్నాము. యెహోవాయే అనే అర్బేలు పర్వత పరిచయాలు దీనినే కట్టాయ్ అంటారు. యీ పర్వత శ్రేణి అతి సుందరంగా నిలిచి గలిలయసముద్ర తీరాన నిలిచిఉంది. దీనిలో వింతైన గుహలున్నాయి. చరిత్రకారుడు Josephus జోసిఫన్ యూదులుపయోగించిన స్థలంగా వ్రాశాడు. ఆర్‌బెల్లా గుహ అని అంటారు. హేరోదు రాజు



సైనికులు త్రాళ్ళ ద్వారా గుహలు  చేరారని యూదుల యుద్ధాల చరిత్రలో ఉంది. రోమన్లు కాలంలో అతిపెద్దవైన సినగోగుల ఉనికిని త్రవ్వకాల్లో కనుగొన్నారు. మేమంతా ప్రకృతి దృశ్యాలను ఫోటోతీసికొని అందమైన సృష్టి దేవుని మహిమపర్చుట యిదేనా అని తలంచి స్తుతించాము.

**గలలియ సముద్రము :**

## A Lesson on giving

ఇలా పుచ్చుకొనుట కంటె యిచ్చుటలో ధన్యత ఉందని నేర్పిన పాఠము యిది. ప్రవహించు నీరుండు సముద్రము. చేపలు పట్టు వీలుగలది. బైబిలు చరిత్రలో క్రీస్తు జీవితం శిష్యులను మనుష్యులను పట్టు జాలరులుగా పిలిచిన స్థలము. క్రీస్తు ప్రసంగించుటకు సముద్రంలో బోటులో నిలిచారు. పవిత్ర క్షేత్రాల మధ్యభాగంలో కిరీటంలో పొదిగిన ఆణిముత్యాలను పోలి, చూపరులకు ఆనందాన్ని అంతులేని ఉత్సాహభరితులను చేసేప్రాంతమే గలలియ సముద్రప్రాంతము. తూర్పున హిమముకంటె తెల్లని మంచుతో తెల్లని టోపీలు పెట్టుకున్న పర్వతశ్రేణి హెర్మోను పర్వతాల అందం బైబిలులో వర్ణించారు. గోలాన్ ఎత్తులు, సుందరమైన పచ్చని ప్రకృతి, పక్షుల కిలకిలారావాలు, మధ్యధరా సముద్ర ప్రాంతానికి చేరిన నీలిరంగు నీటి గలిలయ సముద్రం అంచున పర్వతశ్రేణుల మధ్యగల సారవంతమైన భూమిగల హ్యూలా లోయ దానికనుబంధంగా యోర్దాను నది అతి ప్రాముఖ్యత సంతరించుకుంది. క్రీస్తు జీవితం, సేవ యీ ప్రాంతాలలో సమృద్ధిగా నిలిచి ప్రతిక్రైస్తవుని జీవితంలో యీ ప్రాంతాలు, మీ వివరాలు ఒక భాగంగా పెనవేసుకున్నాయని చెప్పవచ్చు.

**గలలియ సముద్రము దీని ఉనికి :**

దీని పొడవు 13 మైళ్ళు, వెడల్పు $7\frac{1}{2}$ మైళ్ళు, చుట్టుకొలత 32 మైళ్ళు కలిగి ఉంటుంది. యిది 700 అడుగుల సముద్ర మట్టానికి ఎత్తులో ఉంది. 200 అడుగుల లోతు ఉంది. సినగోగుల బోధకులైన రబ్బీల అభిప్రాయంలో యెహోవా ఏడు సముద్రాలను సృష్టిని చేసారుగానీ, గలిలయ సముద్రాన్ని అత్యంత సుందరంగా ఆహ్లాదాన్నిచ్చేందుకై సృష్టించారు. చరిత్రకారుడు Josephus జోసిఫస్ పకృతి అభిలాషకు ప్రకృతిలో బంధం గలతీ సముద్రము గలిలయ సముద్రంనకు కనీసము ఐదు పేర్లున్నాయని బైబిలు చరిత్రలో వివరించారు.

1. సంఖ్యాకాండము 34:11 Chinnereth.ఆ సరిహద్దు దిగి తూర్పున కిన్నెరెతు సముద్రము ఒడ్డును తగిలియుండును.

2. యెహోషువా 12:2 (ఆధునికంగా నున్న పేరు ) Kinnereth. తూర్పుదిక్కున కిన్నెరెతు సముద్రము వరకును..... అని వ్రాసిఉంది.

3. లూకా 5:1 Gennesaret. జన సమూహములు దేవుని వాక్యము వినుచు ఆయన మీద పడుచుండగా ఆయన గెన్నేసరెతు సరస్సు తీరమున నిలిచిరి.

4. Sea of Tiberias అటుతరువాత యేసు తిబెరియసముద్రము అనగా గలిలయ సముద్రము దాటెను. యోహాను 6:1,23, 21:1 అటుతరువాత యేసు తిబెరియ సముద్ర తీరమున శిష్యులకు మరలా తన్ను ప్రత్యక్షపరచుకొనెను.

5. Sea of Galilee మత్తయి 4:18 యేసు గలిలయ సముద్ర తీరమున నడుచుచుండగా పేతురనబడిన సీమోను అతని సహోదరుడైన అంద్రెయ సముద్రములో వలవేయుట చూచెను. మార్కు 1:16 ఆయన గలిలయ సముద్రతీరమున వెళ్ళుచుండగా సీమోను, సహోదరుడగు అంద్రెయయు సముద్రములో వలవేయుట చూచెను.

## గలిలియ సముద్రము – క్రీస్తు!

1. చేపలు పట్టు శిష్యులకు దోనెలో క్రీస్తు సహాయంచేయుట. లూకా 5:1-11 "నీ మాటచొప్పున వలలు వేతుమని చెప్పి, విస్తారమైన చేపలుపట్టిరి."

2. క్రీస్తు గాలిని అలలను గద్దించెను. మత్తయి 8:23-27. సముద్రమున తుఫాను లేచి అలలచే కప్పబడెను." అల్ప విశ్వాసులారా ఎందుకు భయపడుచున్నారు?" ఆయన లేచి గాలిని సముద్రమును గద్దింపగా మిక్కిలి నిమ్మళమాయెను.

3. క్రీస్తు నీళ్ళపై నడుచుట మత్తయి 14:22-26 ఆయన సముద్రము మీద నడుచుచు వారియొద్దకు వచ్చెను. భూతమని భయపడగా, నేనే భయపడకుడని గద్దించాడు. నిజముగా దేవుని కుమారుడవని మ్రొక్కిరి.

4. క్రీస్తు ఆరోహణమై తిరిగి పరలోకానికి వెళ్ళు సమయంలో సముద్రంవద్ద కలిశారు. మత్తయి 28:16 క్రీస్తు పదునొకండు మంది శిష్యులు యేసు తమకు నిర్ణయించిన గలిలయలోని కొండకు వెళ్ళిరి. యీ సముద్రము గూర్చి మరెన్నో విషయాలు బైబిలులో వివరించారు.

5. మగ్దలేని మరియ నివాసస్థానము మగ్ధాలా గలిలయి ప్రాంతమే. మత్తయి 15:39 క్రీస్తు జనసమూహములను పంపివేసి దోనెఎక్కి మగదాను ప్రాంతము వచ్చెను.

6. మత్తయి 14:34 వారద్దరికి వెళ్ళి గెన్నేసరెతు దేశం వచ్చిరి. మార్కు 6:53 వారు అవతలకు వెళ్ళి గెన్నేసరెతు ఒడ్డుకు వచ్చారు.

7. మత్తయి 14:13-21 అరణ్య ప్రదేశములో 5 రొట్టెలు 2 చేపలు ఆశీర్వదించి పంచుట.

8. తిబిరయ ప్రాంతము యోహాను 6:23.

సముద్రపు అద్దరిని నిలిచి దోనెలో కపెర్నహోముకు వచ్చిరి. ఆ ప్రాంతాలన్నీ కలిసే ఉన్నాయి. మత్తయి 5:7 మత్తయి సువార్త 5-7 అధ్యాయాలన్నీ కొండమీద చేసిన క్రైస్తవ జీవిత సారాంశం వివరాలు తిబిరయి ప్రాంతమే. మత్తయి 11:23 కపెర్నహోము  నీలో చేయబడిన అద్భుతములు సొదొమోలో చేస్తే నిలిచిఉండేదే అని హెచ్చరించారు.

9. గలిలయ ప్రాంతమంతా అతిసారవంతమైన ప్రాంతము. భూలోకంలో అందమైన ఏదెను వనము. ఈ నీటివద్ద క్రీస్తు శిష్యులను ఎన్నుకున్నారు. ఎందరో వ్యాధిగ్రస్తులను స్వస్థపరిచారు. బోటులో ప్రసంగించారు. ఆ నీళ్ళపై నడిచారు. గాలిని తుఫానును గద్దించారు. Tel kinnerot (Chinnereth) పుధిరావస్తు పరిశోధకులు వ్రాసిన వివరాలను బట్టి పురాతన ప్రాంతంగా, తిబిరయ సముద్రం లేదా హెబ్రీ పేరు Kinnereth కిన్నేసరెతు అన్నారు. మంచి పారెడి నీటి సరఫరా సదుపాయమువల్ల చేపలు అనేకం లభ్యంకాగా వ్యాపార కేంద్రంగా నిలిచి పోషణ కల్గిస్తుంది.

ఇశ్రాయేలీయులంతటికీ నీటి సరఫరాకు ఆధారం గలిలయ సముద్రపు నీరు అని చెప్పవచ్చు. అనేక యాత్రికులకిది కేంద్ర స్థానము. ఉత్తరంలో యోర్ధానునదితో సంబంధముంది (Ha Garden park) ఒక పార్కుతో కలుస్తుంది. నీటిలో పోటీలు, వినోద కేంద్రంగా ఉంది. ఆనకట్టకట్టి నీటిని నిలువచేస్తూ ఉపయోగిస్తున్నారు. దక్షిణొడ్డు ప్రాంతంలో Bet Gabriel బ్రెట్ (గాబ్రియేలు)అనే ప్రఖ్యాత సాంస్కృతిక సంస్థ ఉంది.

A Lesson  to expose our faith jast like a house built our nigh is shown

## Safed (Tzfat)

గలిలయ ఎత్తైన ప్రాంతాలలో ఒకటి సాఫెద్. మత్తయి 5:14 కొండమీద నుండుపట్టణము



మరుగైయుండనేరదు. అనే పాఠం సాక్ష్యంగా నిలిచిఉండాలి.  ఎత్తైన స్థలాల్లోనున్న పట్టణము అతిసుందరంగా నిలిచి ఎన్నో విచిత్ర పుష్పాలను తిలకించు అవకాశంగలది.
క్రూసేడర్ల గొప్ప భవానాలు, మసీదులు పాత పట్టణమసీదులు, యూదులందరికీ ఆధ్యాత్మిక నిలయమైన పట్టణము. 16వ శతాబ్ధముAD ఒక స్పెయిను నుండి యూదులు వచ్చి యిక్కడే స్థిరపడ్డారు. యూదుల విధ్యాభ్యాసం, సంస్కృతికి బంగారు (స్వర్ణ) యుగము అని తెల్పుతారు.

యెరుషలేము, హెబ్రోను, తిబిరయ అను మూడు ప్రాంతాలతోపాటు నాల్గవ అతి పవిత్రప్రాంతంగా సాఫెన్‌ను నిర్ణయించారు. యూదా వారి ప్రాధాన్యత స్పష్టంగా యాత్రికులు గ్రహించగలరు. శుక్రవారాలు సబ్బాతును ఆహ్వానించు కార్యక్రమాలు ఎన్నదగినవి ప్రతి సంవత్సరం యీ పట్టణము సుందరగీతాలలో వేడుక చేయుపండుగ “క్లైజిమర్ పండుగ”. క్రీస్తు ప్రేమించిన పేతురుకు ఎక్కువ ప్రాధాన్యతగల చిహ్నాలు ఉండుట, చర్చి నిలిచిఉండుట ముదావహనము. గలిలయ ప్రాంతము సంచరిస్తున్న మా బృందంతో బైబిలులో దాగిన స్థలాల ఉనికిని స్పర్శిస్తూ, స్మరిస్తూ స్తుతిగానాలతో దేవుని ఆరాధించాము.  Tiberias is a lesson on wonder working power of Jesus

**తిబిరయా ప్రాంతము**

అద్భుత శక్తులు గల వాడను పాఠం నేర్చుకున్నాము. మనుష్యులను పట్టుజాలరులుగా క్రీస్తు పామరులైన చేపలుపట్టువారిని శిష్యులుగా చేసిన అనుభవ పాఠం నేర్చుకున్నాము.




1. తిబిరయా గలిలయ సముద్రానికి పడమరగా నిలిచి, కపెర్నహోముకు 10 మైళ్ళు దక్షిణంగా ఉంది. 20 AD లో హేరోదు అంతిపాస్‌చే నిర్మింపబడింది. క్రొత్త ముఖ్యపట్టణమైంది.

2. యోహాను 6:23 యోహాను మాత్రమే యీ పేరు వాడారు. రొట్టెతిన్న ప్రాంతము. వేడి నీటి ఊటల నిధి. ఎందరో యూదులు వ్యాధిగ్రస్తులు యీ ప్రాంతంలో స్వస్థతకై వచ్చేవారు. క్రీస్తు న్యాయతీర్పులో పేర్కొన్న ప్రాంతాలలో తిబిరయ లేదు క్రీస్తు అయ్యో కొరాజీనా, కపెర్నహూమా, బెత్సయిదా అని పేర్కొన్నాడు. యీ ప్రాంతాలన్నీ నాశనమయ్యాయి గాని, తిబిరయా ప్రాంతం క్షేమంగా నిలిచింది. 20 AD లో యెరూషలేము వినాశనము తర్వాత యూదులకు విద్యా కేంద్రంగా నిలిచింది. యోహాను 6:1,21:1 లో తిబిరయా తీరము అన్నారు. యిది పడమర తీరంలో నిలిచి, AD 14,37లో పాలించిన తిబిరయాస్ రోమను అధినేత పేరున ఉంది. యూదాకు పొంతిపిలాతు గవర్నరుగా ఉన్న కాలము. రోమన్ల ప్రాంతంగా ప్రసిద్ధికెక్కినట్లు ఆ నాటి నాణెములు తెల్పాయి.

దక్షిణంగా Hammath Tiberias హమ్మత్ తిబిరయా అనే ప్రాచీన వస్తుప్రదర్శనా బృందాలు కనుగొన్న సత్యాలలో వేడినీటి ఊటలున్న స్థలము వైద్యపరంగానే కాక వినోదాత్మకంగా అనేక యాత్రికులను ఆకర్షించునవై త్రవ్వకాల నిధులలో కనుగొన్న సినగోగులు, మసీదులు, ఆ

స్థంభాలపై రంగుల వ్రాతలు ఆశ్చర్యాన్ని కల్గిస్తాయి.

Torah ark, Menorah

ఏడు దీపస్థంబాల పాత్ర, ఆర్కు, Zodiac signs జాడిక్ గుర్తులు నేటికి భద్రపరిచారు. మే 27, 2006 ప్రాతఃకాల ప్రాంతంలో గలిలయ ఒడ్డున హోటలు నుండి ప్రయాణమై తిబిరయా ప్రాంతానికి తరలి వస్తే కపెర్నహూము చేరడానికి క్రీస్తు కాలంలో వాడిన బోటుకు సరిగ 3 రెట్లు కొలతలు గల బోటులో ప్రయాణం అత్యంత ఆహ్లాద కరమైనవై మరుపురాని జ్ఞాపకంగా మిగిలించి ఎటుచూచినా నీలిరంగు నీరు పైన నీలి ఆకాశం, కనుచూపుమేర ఏ వసతి కానరాక ప్రకృతిలో లీనమైన వేళ ప్రభువుతో బోటులో శిష్యుల అనుభవం జ్ఞాపకం వచ్చింది. తీరం చేరిన తరువాత ఆ సముద్రంలో బోటుపయనం ద్వారా ఉల్లాసభరితులంగా ప్రాచీన బోటు2000 సం॥ చరిత్రగలదిగా గుర్తించి ఆధారాల వివరాలన్నీ ఫిల్మ్ ద్వారా చూచి తరించాము.

క్రీస్తు జీవించన కాలంలో బోటు 2000 సం॥ క్రితం నాటిది. యిటీవల కనుగొన్నారు. దీని పరిమాణం. 8.2 మీ (26.9 అడుగుల పొడవు, 2.3 మీ వెడల్పు (7.5 అడుగులు) ఎత్తు 1.2 మీ. (3.9మీ) మధ్యధరా ప్రాంతీయుల సాంప్రదాయంతో నిర్మించిన గుల్ల ఆ కృతిలో నున్న కట్టడం యినుప మేకులతో అంచులు బిగించబడింది. పన్నెండు రకాల చెక్క పదార్థాలు మిశ్రమముతో తయారు చేశారు. ఈ బోటు మొదటి శతాబ్ధములో ABCD, CE అని స్పష్టమయింది. 1986 సం॥లో యిద్దరి సహోదరులకు గలిలయ సముద్రంలో హెబ్రీభాషలో (Yam Kinneret) లో లభించింది. ఈ బోటు నీటిలో మునిగి పాతిపెట్టబడింది. ఇశ్రాయేలు దేశంలో పునరావస్తు పరిశోధనకారులు ఆధిపత్య బృందము సహకార బృందాలు కృషి ఫలితంగా ఆ బోటును సంరక్షించి పదకొండు రోజులు శ్రమించగా ఊడిపోతే విడిపోయే శిధిలావస్తతో చూచారు.

పోలితిన్ వంటి మైనపు పూతతో దట్టంగా చుట్టి, చుట్టూ నీరు అందించి ప్రయాణంచేయు వసతులు కల్పించి అతి జాగ్రత్తగా తేలుతూ ఒడ్డుకు చేర్చి ప్రత్యేక సౌకర్యాలు కల్గించి ప్రత్యేక ఉష్ణోగ్రతా వాతావరణంలో Polyetehylena glycd PEG ద్వారా (Synthetic wax) సింథటిక్ మైనము చెక్కపై పూసి నేటి ఆధునిక నిర్మాణమైన పెద్ద ఎగ్జిబిషన్ హాలుతో యాత్రికులు సందర్శనకై ప్రదర్శించారు.

"సుదీర్ఘ సంవత్సరాల కృషి ఫలితంగా ప్రపంచ వ్యాప్తంగా యాత్రికుల సందడితో షాపింగు సెంటరుతో సహా కలకలలాడుతుంది. యీ బోటుల ఉనికి గతంలో యూదులు రోమన్లు 67 లో యుద్ధకాలములో Migdal battle వాడినట్లు చరిత్ర తెల్పుతుంది. ఫిబ్రవరి 2000 లో 14 సంవత్సరాల పరిశోధనల ఫలితాలు ఎందరినో ఆశ్చర్యచకితుల్ని చేస్తూ ఆనందింపజేస్తుంది. గలిలయనివాసియైన క్రీస్తు చరిత్రలో యీ బోటు ప్రముఖ పాత్రవహించింది.

**Bethyigal Allon**

**Man in the Galilee Museum**

వ్రాయబడిఉంది. యీ ప్రాంతమంతా ప్రముఖ రాజకీయ వేత్త, మిలటరీ ఆఫీసరుగారైన (Yelgal Allon) (ఎలన్ గార్కి అంకితం చేసారు.)

**కపెర్నహోము :**

గలిలయ సముద్రానికి ఉత్తర పడమరల మధ్య నిలిచిన ప్రాంతము యోర్దానునది $2^1/_2$ మైళ్ళ దూరంలో గలిలయలో కలుస్తుంది. దేవుని స్వంతపట్టణము అంటారు. ఐగుప్తు, మధ్యధరా సముద్రతీరానికి దమస్కు దారిలో వర్తక ప్రాంతంలో ఉంది. సుంకం చెల్లించవలసిన మార్గ ప్రాంతము. మత్తయి 9:9 మత్తయి అనే శిష్యుని సేవకు పిలిచిన ప్రాంతమిదే. క్రీస్తు కాలములో 10,000 మంచి జనాభాలో రోమన్ల మిలటరీ కేంద్రంగా ఉండేది. బైబిలు గ్రంధంలో అనేక పర్యాయాలలో ఈ ప్రాంతం గూర్చి స్పష్టంగా వివరించారు.

**1. చేపనోటిలో సొమ్ముతో పన్నుకట్టుట :** "వారు కపెర్నహోమునకు వచ్చినప్పుడు అరషెకెలు పన్ను చెల్లించమన్నారు. గాలము వేసి చేప నోటిలో సొమ్ముతో పన్నుకట్ట మన్నారు. మత్తయి 17:24-27

**2. క్రీస్తు నివసించాడు :** మత్తయి 4:13-16, యోహాను చెరపట్టబడెనని విని గలిలయకు తిరిగి వెళ్ళి, నజరేతును విడిచి కపెర్నహోముకు వచ్చి కాపురముండెను.

**3. శతాధిపతి పనివాడి స్వస్థత :** మత్తయి 8:5-13 శతాధిపతి దాసుడు పక్షవాయువుతో మిగుల బాధపడగా వెళ్ళుము విశ్వసించిన ప్రకారము అగునుగాక అన్నారు. మాట మాత్రం సెలవిచ్చి స్వస్థపరచిన యేసు.

**4. పేతురు అత్తకున్న జ్వరమును గద్దించుట :** పేతురు యింటిలో ప్రవేశించి జ్వరముతో నున్న ఆమె చెయ్యిముట్టి క్రీస్తు స్వస్థత నిచ్చారు. మత్తయి 8:14-15.

**5. అనేకులు క్రీస్తుద్వారా స్వస్థత పొందారు :** దయ్యములను రోగులను మాట ద్వారా స్వస్థపరిచారు. మత్తయి 8:16-17.

**6. పక్షవాయువుగల వ్యక్తి స్వస్థత :** పాపములు క్షమించబడినవని స్వస్థపరిచాడు. మత్తయి 9:1-8

**7. రక్తస్రావ రోగిని స్వస్థపర్చుట:** జనసమూహాల మధ్య క్రీస్తు వస్త్రము ముట్టిన స్త్రీ విశ్వాసమును బట్టి స్వస్థపడ్డావని తెల్పిన క్రీస్తు. మత్తయి 9:20-22

**8. యాయీరు కుమార్తెను బాగుచేయుట :** మత్తయి 8:10-19.

**8. ఇద్దరు గ్రుడ్డివారిని బాగుచేయుట :** మత్తయి 27:30.



**10. దయ్యము నుండి స్వస్థత :** మత్తయి 9:32–34, మత్తయి 11:23–24

**11. న్యాయతీర్పులో కపెర్నహోము అపజయమగుట :** కపెర్నహోమా...అన్నారు క్రీస్తు.

**12. కపెర్నహోములో ప్రధాని కుమారుని స్వస్థత:** యోహాను 4:46–54

**13. యేసు జీవాహారమని తెల్పుట :** యోహాను 6:24–71

యేసును వెదకుచు కపెర్నహోము వచ్చారు. పరలోకమన్నా, జీవాహారం నేనే అన్ని విషయాలలో ప్రాంతంలోనె క్రీస్తు కపెర్నహోం వచ్చెను. 14. లూకా 7:1–6 రోమా శతాధిపతి 2వ శతాధి లో అదే స్థలంలో సినగోగును నిర్మించారు. జనులను ప్రేమించి సమాజమందిరం తానే కట్టాడని ప్రాధేయపడ్డారు. పై అనుభవాలన్నీ ఒక్క ప్రాంతంలోనె జరిగాయి. యీ ప్రాంతం చేపలుపట్టుచున్న గ్రామము పేతురు యిల్లును, దర్శించిన స్థలము వ్యవసాయ ప్రాంతంగా ఉంది. 8 ప్రక్కలు కల్గి పెద్దకట్టడమైన కపెర్నహోము సినగోగు చాల అందమైన కట్టడము క్రింద త్రవ్విన శిధిలాలు చాల విలువైనవి.

1. Peter House ప్రత్యేక ప్రాధాన్యత నిచ్చారు. మొదటి శతాబ్దం నుండి భద్రపరిచారు. 4వ శతాబ్దంలో పట్టణంనుండి ప్రత్యేకించి చాల అలంకరణలతో తిరిగి నిర్మించారు.

2. పేతురు యిల్లు దర్శించాము. క్రీస్తును పేతురు పొగడిన వ్రాతలు అన్నిభాషల్లో ఉన్నాయి.

3. 5వ శతాబ్ధంలో 8 సరిహద్దులుగల నేడు పెద్ద చర్చి నిర్మించారు. చిన్న తనంలో క్రీస్తు

పేతురు యోహాను కపెర్నహోములో ప్రాన్సు వారు పాతదానిపై క్రొత్తగా నిర్మించారు. యాకోబులకు సామాన్య జీవితాన్ని జీవించిన ప్రాంతాలన్నీ ఆనందంతో తిలకించి గొప్ప భక్తులు పాదాలు మోసిన స్థలాన్ని చూచి ధన్యులమయ్యాము.

**తెబ్గా, మూడు ప్రాంతాల సమ్మేళనము.**

1. పవిత్రక్షేత్రాలలో యీ ప్రాంతం అతి ప్రాముఖ్యతనొంది. పేతురును గొప్ప ఆత్మ పూర్ణునిగా అబద్ధికుడైన దుడుకు వ్యక్తిని మార్చిన క్రీస్తు అడిగిన మూడు ప్రశ్నలు ప్రశ్నించిన స్థలము.

2. రెండవ ప్రాముఖ్యత 5 రొట్టెలు రెండు చిన్న చేపలను ఆశీర్వదించి 5000 వేలమందికి పంచిపెట్టి 12 గంపలు మిగిల్చిన గొప్ప అద్భుత స్థలము.

3. దీనికి పై భాగంలో ధన్యతల కొండ అతి గొప్ప విలువగల పవిత్రక్షేత్ర ప్రాంతాలు. Tabgha Einsheva Seven springs. గలిలయ సముద్రము ఉత్తర పడమర ప్రాంతాలమధ్య ఒడ్డుగా గల ప్రాంతము. గ్రీకు పదము Heptapegon అనగా ఏడు ఊటలు గలది. అరామక్ నామము Tabgha నుండి సంక్రమించింది. యివి చాల ప్రాముఖ్యమైన క్రీస్తు సేవా ప్రాంతాలు.



ఐదురొట్టెలు చేపలను పంచిన అద్భుతము, దానికి సన్నిహితంగా నున్న పర్వతంపై ధన్యతల కొండపై క్రైస్తవ విలువలు తెల్పు కొండమీద చేసిన గంభీరప్రసంగ స్థానముంది. సీమోనుతో క్రీస్తు ఆరోహణసమయమునకు ముందు భూలోకసేవకై పేతురును హెచ్చరించి సిద్ధపరిచిన స్థానము. కపెర్నహోములో ప్రధాని కుమారుని స్వస్థత.

**పేతురు ఇల్లు :**

A Lesson on God of alpha & Omega

యోహాను 21:15-17 ఆదియందు అంతమునందు ఘనుడైన క్రీస్తు పరిచర్య గుర్తించుట క్రీస్తు శిష్యులను అద్దరికి పిలిచాడు. చివరిగా అదే ప్రాంతంలో పేతురును సేవకు అప్పగించు వేళ శిష్యులతో గడిపాడు. ఈ స్థలంలో ఉత్తర పడమరల మధ్యభాగమైన గలిలయ ప్రాంతంలో

అతి పెద్ద పరిశుద్ధ దేవాలయం నిర్మించారు. 1993 లో ఫ్రాన్సు వారి కృషి ఫలితం గలిలయ సముద్రానికి దారి తీస్తున్న పురాతన అడుగు జాడలు రాతిపై కన్పిస్తాయి.
ఆ రాతిని గర్భగుడిలో ఆరాధనా స్థలంలో నిలిపి యాత్రికులను ఆశ్చర్యచకితుల్ని చేస్తుంది.

యోర్ధానునది ఆరంభమయిన ప్రాంతాలు ఎత్తైన జలపాతాల నీటి అందాల్ని తిలకించాము.

Lesson on gods Creation adoring God in lonely place.

కీర్తన 19 దేవుని సృష్టి దేవునిని మహిమ పరుస్తుందని తెలుసుకున్నాము ఆశ్రిత పురము ఆదరణ ప్రాంతము. రెండవది గలిలయ సముద్రపు తూర్పు ఒడ్డున దక్షిణంగా యోర్దాను పైభాగంగా, హ్యూలా లోయద్వారా హెర్మోను పర్వతం మీదుగా ఉన్న ఎత్తైన ప్రాంతము. బైబిలు స్థలములో దాగిన స్థలము.

1. యెహోషువ 13:29-31 మనష్షే వంశం ద్వారా స్థిరపడింది యోర్ధాను ప్రదేశమిదే. నిలయగోలాను ప్రాంతము.

2. ద్వితి. 4:41-43 బాషానులోనున్న గోషాను ప్రాంతము ఇద్దరిని ఆశ్రితపురాలలో దేనిలోకైనా పోయి బ్రతుకవచ్చును.

## పవిత్ర క్షేత్రాల ఉత్తరభాగంలో మరికొన్ని ప్రాముఖ్య ప్రాంతాలు.

### The Golan heights

గోలాను ప్రాంతము అత్యంత సుందరదృశ్యాలతో చూపు మరల్చుకోలేనంత రమణీయమైనది. కొండ ఎగువ ప్రాంతాల నుండి సస్యశ్యామలమైన పంట ప్రాంతాలు హ్యూలా లోయలో రంగులలతో ఆహ్లాదాన్నిస్తుంది. దక్షిణంగా గలిలియ సముద్రము యోర్ధాను నదీజలాలతో అందంగా దారంతో గుచ్చబడిన పూలమాల వలెనుండి వింత అందాలనిస్తుంది.

సిరియాకు తూర్పుగా ఎందరో సైనికులు గాయపడ్డారు, మరణించారు. అనేకులకు ఆశ్రయస్థానంగా గోలాన్ ప్రాంతము ఉపయోగపడుతుంది. సహజ సౌందర్యంతో పాటుగా, వాల్లనీ రాయిపై దొర్లు నీటి ఊటలు ద్వారా నీరు పంటపొలాలను సస్యశ్యామలం చేస్తుంది. వన్యమృగాల నిలయంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా వేంచేయు యాత్రికులకు అతి ఆహ్లాదాన్ని కల్గించే జలపాతాలు, ఊటలు, నదులు పంటపొలాలు, వన్యమృగాల ఉనికి ప్రత్యేకత సంతరించుకుంటుంది.

**హ్యూలా లోయ**

A Lesson on Gods Protection, దేవుని రక్షణ భద్రత గూర్చిన పాఠము బైబిలు భాగంలో యెహోషువ 11:9-11 యెహోషువా అతనితో నున్న యోధులందరూ హఠాత్తుగా మేరోము

నీళ్ళ యొద్ద వారికి అప్పగించారు. పవిత్ర క్షేత్రాల ఉత్తరభాగంలో ఎత్తైన ప్రాంతమే సమీపంగా ఉన్నలోయ గోలాను హైట్సు 1957లో నీటి డ్రయినేజ్‌ని కట్టారు. హ్యూలాలోయలోని నీటికి మరొక పేరు Waters of Merom. యెహోషువా దేవుని భద్రత విజయాన్ని చవిచూచాడు. Hula national park. హ్యూలా జాతీయ పార్కు. వింత జ్ఞాపకాల నిలయము. అందమైన Swimming pool స్విమ్మింగ్ పూల్ ఉన్నాయి. పట్టణ అభివృద్ధికై గొప్పభవనాలు పాలకులకై నిర్మించారు. హూలా లోయనుండి పారు నీటికి మూడు ఊటలుగా ప్రవహిస్తుంది.

1. డాన్, 2. స్నిర్ 3. హెర్మోను (Banias), గారడీ చేసినట్లున్న రమణీయ అందాలు ప్రకృతిని ప్రేమించే యాత్రికులను సమ్మోహన భరితుల్ని చేస్తుంది. ఏ ప్రాంతంలో చూడని విభిన్న వృక్షజాతిని యీ ప్రాంతంలో చూస్తాము. రంగురంగుల పుష్పాల సంపుటి వినోదాన్నిస్తుంది.

**తెల్దాము**

A Lesson on building a town for father shows respect to elders.

యెహోషువ 18:29 తండ్రిపట్ల గౌరవము నేర్పు పాఠము. కనానీయుల పట్టణము. ఏడవ చీటి వంతున యెహోషువ 19:46-47 దానీయుల పక్షముగా వచ్చెను. దాను అను పేరు పెట్టారు. అది వారి స్వాస్థ్యము. దాను వంశీయులు పునర్నిర్మాణాన్ని చేశారు. న్యాయాధి 18:29 వివిధ జాతులవారు ఎలా స్థిరపడ్డారో వివరంగా తెలుసుకో గల ప్రాంతము. వారు ఒక పట్టణం కట్టారు. తండ్రి పేరు దాను అనుపేరు పెట్టారు.

1 రాజులు 12:28-29 యెరోబాము రెండుబంగారు దూడలు చేయించి ఒకటి దానుయందు ఒకటి బెతేలు నందు ఉంచెను.

గత పూర్వీకుల భక్తిగల కార్యాలను జ్ఞాపకం చేసికొని గౌరవించుట. ఈ లోయలో పునరావస్తు ప్రదర్శనలకు యోగ్యమైన వస్తు సముదాయం గత చరిత్రవైభవ చిహ్నాలుగల పురాతన పట్టణము. హాజారు 1200 సం॥ Bc లో యెహోషువ, ఇశ్రాయేలీయులతో వాగ్దాన దేశప్రవేశం ఈ ప్రాంతాన్ని జయించారు. యెహో 11:10 పూర్వపు హాసోరు సమస్త రాజ్యములకు ప్రధానము. 1 రాజులు 9:15 యెరూషలేముకున్న ప్రాకారమును హాసోరు పట్టణమును కట్టించెను. చాల పురాతన చరిత్రను గమనిస్తే ఎందరో దీన్ని స్వాధీనపరచుకున్నారు. 732 Bc లో అస్సీరీయులచే ఓడింపబడింది. (Assyrians) పెద్దకోట గోడలతో గల యీ పట్టణంగా సొలొమోను రాజు దీన్ని అభిమానించాదు.

**కైసరియ ఫిలిప్పి**

A Lesson on Confessing son of God as Jesus is the living God

1. మత్తయి 16:13. క్రీస్తును సజీవుడైన దేవుని కుమారుడని ఒప్పుకొనుట. 'నే నెవరినని




మీరనుకుంటున్నారని' శిష్యులను అడిగినప్పుడు పేతురు సరియైన జవాబిచ్చారు. నీవు సజీవుడవైన దేవుని కుమారుడవైన క్రీస్తువు అన్నాడు. జవాబుగా క్రీస్తు 'నీవు పేతురువు, యీ బండపై నా సంఘాన్ని కడతానని' చెప్పారు. హెర్మోను కొండకు దక్షిణ భాగంలో ఉన్న ప్రాంతాన్ని నేడు Banias బనియాన్ అంటారు. హెర్మోను మంచు తెల్లనిది కరిగి నీరుగా బినియాన్ ఊట ద్వారా యొర్ధానునది ప్రవహిస్తుంది.

2. హేరోదు రాజు పెద్ద దేవాలయాన్ని నిర్మించి Caesan Augustus సీజరు పేర నిర్మించి ఆయన కుమారుని ఫిలిప్పుపేర ఆ పట్టణానికి Caesaria Philippi అని పేరుపెట్టాడు.

3. క్రీస్తును మెస్సియాగా గుర్తించిన ప్రాంతం గనుక ప్రాధాన్యత వహించింది. మార్కు 5:24-34 రక్తస్రావరోగి యీ ప్రాంతీయ వాసి. ఈ ప్రాంతంలో క్రీస్తు రూపాంతరము పొందిన ప్రాంతమంటారు. చరిత్రాధారంగా వచ్చిన వివరము మత్తయి 7:1-8 దమస్కు మార్గంలో గల యీ ప్రాంతం ప్రాధాన్యత గలది. ఈ ఊటల ప్రాంతంలో గొప్ప కళావస్తువులు ప్రాచీన దేశాల ఘనత మ్యూజియం ఉంది.

హెర్మోను

A Lesson on reality, A Lesson on dependance




క్రీస్తు మత్తయి 16:13-17 “నేనెవరినని మీరు తలస్తున్నారు” అని కైసరియా ఫిలిప్పికు వచ్చినప్పుడు ప్రశ్నించారు. సహోదరుల ఐక్యతలో వుండే ఆశీర్వాదము సీయోను కొండలమీదికి దిగి వచ్చు హెర్మోను మంచువలె నుండును. కీర్తన 133:3

## కానా :

A Lesson on a great wonder working power in Jesus. గొప్ప అద్భుత కార్యాలు చేయువాడే క్రీస్తు అని పాఠం. యిది తిబిరయా దారిలో నజరేతుకు తిబిరయాకు మద్యగా ఉంది. 4 మేళ్ళ దూరంలో కానా ఉంది. నేటికి పాత కానాను శిధిలాలున్నాయి. అరబ్బు పల్లెటూరిగా నేడు Kafr Kana ఆ పాత శిధిలాలపై నిలిచింది.

అత్యంత మేలిరకం ఒలీవపండ్లు లభ్యమవుతాయి. ఆ ఊరిమద్యలో ప్రవహించు నీటి ఊటయే ఆ ఊరంతటికి నీరు సరఫరా ఆధారము. ఎత్తైన గోపుర శిఖరాలతో అనేక చర్చి కట్టడాలు క్రీస్తుచేసిన ప్రథమ అద్భుతానికి గుర్తు.

యోహాను 2:1-11 మొదటిగా క్రీస్తుచేసిన అద్భుతము.

2. యోహాను 4:46-54 కానానుకు తిరిగి వచ్చి కపెర్నహోము ప్రధాని కుమారుని బాగుచేస్తాడు.

3. యోహాను 21:2 క్రీస్తును వెంబడించిన నతానియేలు కానా ప్రాంతాయుడు.

**హెర్మోను పర్వతము**

A Lesson on unity of fellowmen

పవిత్ర క్షేత్రానికి ఉత్తర ప్రాంతంలో తెల్లని టోపీలున్నట్లు పర్వతశ్రేణి హెర్మోను పర్వతాలే. హ్యూలా లోయకు పైగా నిలిచింది. గోలాను ఎత్తులకు దగ్గరగా ఉంది. లెబనోను సిరియా వరకు ఉత్తర తూర్పు మద్యగా విస్తరించింది. కీర్తనలు 89:12 తాబోరు హెర్మోనులు నీ నామమును బట్టి ఉత్సాహ ధ్వని చేయుచున్నవి. ఈ ప్రాంతం పర్వతలోహణ కార్యక్రమాలు నిర్వహించబడు

స్థానము. వినోదంగా గడిపే స్థలాలు కట్టారు. అతి పవిత్రమైన పర్వతాలు పవిత్ర పర్వతారోహణ వినోదయాత్రలు జరుగుతాయి. దేవాలయాలు, చర్చి ప్రాంతాలన్నీ నిలిచాయి. ఎతైన ఒక కొండపై రూపాంతరంచెందిన స్థలమని మత్తయి 17:1-8లో తెలుస్తుంది. బలమైన గాలులకు నిలయము. నిండైన మంచుతో కప్పబడుప్రాంతం సహోదరుల ఐక్యత అను పాఠం నేర్పుతుంది.

## Bethsaida

యేసు మత్తయి 11:22-27 కోరాజీనా బత్సయిదా! అని సంభోదించి, విమర్శముంది సొదొమో స్థితి నీ స్థితికంటె ఓర్వదగినదై యుంటుంది అని బాధపడ్డారు.

మత్తయి 15:21 తూరు సీదోను ప్రాంతాలన్ని క్రీస్తు పయనించారు. ఉత్తరప్రాంతాలు నేటి తెబనాను ఆధునిక ఒడ్డుప్రాంతాల వరకు సువార్త బోధించారు.

Kovazim National park

జాతీయ పార్కు కపెర్నహోముకు ఉత్తరంగా ఉంది.

కొరాజీము పురాతన యూదుల పట్టణము. త్రవ్వకాల ఫలితాలను బట్టి అనేక గతచరిత్ర వెలికితీసారు. మధ్యభాగంలో సినగోగులు పెద్ద ఎత్తున భవనాలు నిర్మించారు. బెస్తయిదా మైదానల్లో గలిలయ సముద్రానికి ఉత్తర తూర్పు భాగాల మధ్యగా ఉంది. గోలాను ఎత్తులనుండి ప్రవహించు నీరు గలిలయ సముద్రంలోకి ప్రవహించుచూ, కాస్త విశాల డెల్టా భాగాలుగా నిలిచి అందమైన వృక్షాలు పుష్పాలతో సుందర దృశ్యాలతో యాత్రికులను ఆనందపరుస్తుంది.

క్రీస్తుకుగల దయ్యములపై అధికారముతోపాటు ఎంతపాపినైన పావనుని చేయు అధికారము ఆశ్రయించాలనే పాఠము. లూకా 8:26-33 యిది గెరాసీను ప్రాంతము క్రీస్తు అస్వస్థతగా నున్నవారిని స్వస్థపర్చుటేకాక దయ్యాలపై అధికారం కల్గి ఉన్నారు. నేడు 'కుర్సీ' అంటారు. మాత్రం గెరాసీను ప్రాంతమన్నాడు. మత్తయి దీనిని గెదరీనీయులున్నారు.

గలిలయ సముద్రానికి తూర్పు తీరాన ఉంది. నేటికి ప్రాచీన కట్టడాల చిహ్నాలు, ఆశ్రమాలు గొప్ప చర్చి భవనాలు 5వ శతాబ్దము AD లో ఎత్తుగా కట్టిన కోట గోడలు ఎత్తుగా కట్టిన కోటగోడలు చుట్టూగల భవనాలున్నాయి. ప్రజ భవనాలు, వ్యవసాయ కేంద్రాలు బెసిలికా పద్ధతిలో చర్చి నిర్మించారు. మెజాయికీ డిజైన్లలో ఆ ప్రాంతంలో పుష్పించు అందమైన పూల నమోనాలు చిత్రపటాలు అత్యంత రమణీయ కాందతులో యాత్రికులను ఆనందింపజేస్తున్నాయి.

ఆ ప్రాంతము ఆ శ్రమ వ్యవస్థాపకుడైన Stephanus స్టెఫను పేరనున్నట్లు గ్రీకులో వ్రాయబడిన వ్రాత ప్రతి ఆరంభ భాగంలో కన్పించింది. చతురస్రాకృతిలో గల గోపురముగల చర్చి అందంగా నిలిచింది. దానిపై క్రీస్తు దయ్యము పట్టిన గెరాసీమ వ్యక్తికి స్వస్థతనిచ్చుట సహాయమున వివరించారు. మేమంతా ఆసక్తితో ఆ వివరాలను చూచి దేవుని శక్తిని బట్టి

స్తుతించి ప్రార్థించాము.

గతమెంతో ఘనమైనది మరియు క్రీస్తు తాకిన ప్రాంతాలు ధన్యములు అని తెలిసికొనుట

క్రీస్తు నజరేతునుండి కపెర్నహోము వెళ్ళు దారిలో జిప్పోరి ప్రాంతాన్ని దాటి వెళ్ళారని చరిత్రాధారాలున్నాయి. నజరేతుకు సమీపంగా నున్న ప్రాంతము గలిలయకు ముఖ్యపట్టణంగా ఉండేవి. ఈ ప్రాంతం చారిత్రకంగా ప్రసిద్ధిగాంచింది. త్రవ్వకాలలో ఎన్నో విలువైన స్థలాలు వెలుగులోకి వచ్చాయి.

1. రోమన్ల నాటకశాల, 2. పబ్లికు బిల్డింగు. 3. యూదుల నివాసస్థలాలు 4. సినగోగులు 5. ఇరుప్రక్క ఎత్తైన స్థంబాలతో మద్య రాజబాటలు, 6. పెద్ద చర్చి భవనం. 7. ఉపయోగకరమైన నీటి సరఫరా పద్ధతులు యివన్నీ వారి త్రవ్వకాలలో బయటపడిన ప్రాంతాలలో ఒక భాగమె గలిలయ ప్రాంతాల దిగువ భాగంలో త్రవ్వారు.

యిది యూదులకు ప్రాధాన్యత గలది. రాజకీయవేత్తలు సాంఘిక, సంస్కృతిక వ్యవహారాలు యూదా పాలక వర్గం సన్‌హెడ్రిన్ సభవారి ప్రాముఖ్య సభల భవనాలు ఎందరో యూదా విద్యా వేత్తలు నివాసాలు నిర్మించుకున్నారు. వారిలో ప్రముఖుడు రబ్బీ యూదా హానాసి. 1187 AD లో జరిగిన యుద్ధంలో క్రూసేడర్లు జిప్పోరి వదలి వెళ్ళారు. ఆరాధనా దేవత Dionysus ద్రాక్షరస దేవత God of wine. ఆ దేవత జీవిత చరిత్ర, అతి సుందరంగా మెజాయిక్‌తో చిత్రలేఖన పద్ధతి కళాత్మక ప్రతిభతో అత్యంత ఆశ్చర్య చకితుల్ని చేసింది. యిదే పటము గలిలయి ప్రాంతంలో మెనాలిసాగా పేరుగాంచింది.

**తాబోరు పర్వతము.**

A Lesson to on get new vision of God with the fellowship of Jesus.

యేసుతో సహవాసంను బట్టి నూతన దర్శనానుభవం గలిలయ ప్రాంతంలో అత్యంత సుందరంగా ప్రత్యేక గోపురపు ఆకృతితో ఠీవిగా నిల్చిన పర్వతము సుస్పష్టంగా కన్పిస్తుంది. మీ ప్రాంతాల్ని కళ్ళు త్రిప్పుకోలేనంత ఆసక్తితో గమనించగల అందమైన ప్రాంతం. సర్వకాలాలలో యీ పర్వతము పచ్చని కంబళ్ళు పరిచినట్టుండి యాత్రికులకు కనుల విందు చేస్తుంది.

ఈ ప్రాంతం నీటి సదుపాయమును బట్టి వాతావరణ పరిస్థితులను బట్టి ఆ ప్రాంతమునకంతటి అందం కల్గింది. బైబిలు చరిత్రలో ప్రముఖ ప్రవక్తిని దెబోరా సిసిరాను చంపుటలో బారాకుతో కలిసి వ్యవహరించిన తీరు, దేవుని ఆజ్ఞలను పాటించి శత్రువు నాశనముకై దీక్షబూని సాగిపోయిన ప్రాంతమిదే. న్యాయాధిపతులు 4:15-16.

బైజన్ టైన్ కాలంలో క్రైస్తవ ఆచార వ్యవహారాల్లో క్రీస్తు రూపాంతరం చెందిన కొండయిదే అన్నారు. 1925 సంIIలో ఫ్రాన్స్‌వారు ఆధునిక రూపాంతర చర్చి నిర్మించారు. పాత చర్చి



నిర్మించిన స్థానంలోనె వీటిని నిర్మించారు.

మోషే ఏలియాలు క్రీస్తుతో నిలిచిన పటాలతో నిండుగా రంగురంగుల చిత్రపాటాలు కళాత్మక శోభతో వర్ధిల్లుతున్నాయి. అత్యంత గొప్ప చర్చి నిర్మాణంలో గొప్ప కళాత్మక నైపుణ్యంతో రూపొందించిన ప్రముఖులు మోషేను, ఏలియాను కూడా గౌరవించి ఒక్కొక్క చర్చి వేర్వేరుగా నిర్మించి వీరికి అంకితము చేస్తూ వీరిని ఘనపర్చారు. మిలటరీ వారికీప్రాంతం ప్రాముఖ్యత వహించింది. నేడు చాలమట్టుకు శిధిల రూపాలు మిగిలాయి.

2. మార్కు 9:9 లో రూపాంతర అనుభవంలో చూసిన దృశ్యం బట్టి పర్ణశాలలు నిర్మించి ఆ ప్రాంతంలో ఉండాలన్న కోరిక వెలుబుచ్చిన పీటరుతో మీరు యీ అనుభవాన్ని ఎవరితో చెప్పవద్దు అన్న క్రీస్తుమాటకు క్రీస్తు ఆరోహణ మీద వరకు రహస్యంగా ఉంచాలన్న ఆజ్ఞమేరకు ఆ ప్రాంతాన్ని పవిత్రంగా భావించి (Chapel of the Descent) చర్చి నిర్మించారు.

ఉత్తరభాగంలో పరిశుద్ధ ఏలియాకు చర్చి నిర్మించి, గ్రీకుల ఆధీనంలో ఆశ్రమము కూడా ఉంది. ఆదికాండము 14:17-20లో అబ్రహాము మెల్కెసెదకుతో పదియవ వంతు పన్ను కట్టు సంఘటనానుభవ జ్ఞాపక చిహ్నం నేటికి ఉంది.

## Cave of Melchizedek



3. పడమర ప్రాంతంలో అరబ్బుల గ్రామము (Debburiye) తో క్రీస్తు స్వస్థత చేసినదన్నారు. మత్తయి 17:14-21

**క్రీస్తుమూర్ఛరోగిని బాగు చేయుట**

4. దక్షణభాగంలో నాయీను పట్టణము Nain ఉంది. దీనిని అరబ్బుల గ్రామ మంటారు. లూకా 7:11-17 యవ్వనస్థుడైన కుమారుని కోల్పోయిన విధవరాలిపై జాలిపడి క్రీస్తు చనిపోయిన వ్యక్తి పాడెముట్టి నాయిను గ్రామస్తులకు ఆశ్చర్యం కల్గించిన అద్భుతము చేసిన ప్రాంతాన్ని చూచాము.

5. ఉత్తర భాగమునకు దిగువగా (Bodouin Village of shibli) శిబ్లి గ్రామముంది. బోడోయిన్ ప్రజలు ఆంధ్రప్రదేశ్‌లో లంబాడీ జాతివారితో సమానం ఊరూర తిరిగేవారు, కాని నేడు స్థిరపడ్డారు. కాఫీ గింజలు దంచి మంచి కాఫీయిచ్చి ఆతిద్యమిచ్చు ఔదార్యం గలవారి గ్రామముంది. బైబిలు చరిత్రాధారంగా వివరాలు యెహోషువ 19:22. వంశముల ప్రకారము తాబోరు అను స్థలము దాటి యోర్దాను వరకు వ్యాపించెను. లోయకు యెజ్రెయేలు, (Jazreel vally). ఉత్తరంగా 51/2 మైళ్ళ, దక్షణంగా నజరేతుకు 12 మైళ్ళు దూరంలో ఉంది. గిల్బోయా పర్వతానికి దక్షణంగా ఉంది. సముద్రనీటి మట్టానికి 1,8436దగు ఎత్తులో ఉంది. న్యాయాధి

4:14 యెహోవా నీకు ముందుగా బయలుదేరును కదా అని దెబోరా చెప్పగా 10 వేలమందితో తాబోరు కొండనుండి దిగివచ్చెను. న్యాయాధి 8:18-21 గిద్యోను చరిత్రలో మీరు తాబోరులో చంపిన వారెట్టివారు? అనే సందర్భములో యీ స్థలమునకు ప్రాధాన్యత ఉంది.

3. హోషియా 5:1 , ఇశ్రాయేలు వారలారా వినుడి మీరు మిస్పామీద ఉరిగాను తాబోరు మీద వలగాను ఉన్నారు. గనుక మిమ్ములను బట్టి తీర్పు జరుగును.

మత్తయి 17:1-13 ఎత్తైన కొండమీదికి క్రీస్తు ముగ్గురు శిష్యులతో వెళ్ళారు. అక్కడ రూపాంతరం పొందారు. ఎత్తైన కొండ తాబోరు అని గుర్తించారు.

తాబోరు కొండ పచ్చనిదై అందంగా యాత్రికులకు బైబిలులో విపులమైన ఘట్టాల జ్ఞాపకంతో ఆశ్చర్యచకితులమై దేవుని పట్ల మరువలేని నిండైన అనుభవాలతో తను ఎన్నుకున్న భక్తులను యుద్ధాలను సృష్టీకరించిన స్థలాలు పద్ధతులు తెల్పి విజేతలుగా నిల్పిన దెబోరా బారాకు చరిత్రను, ముగ్గురు శిష్యుల స్థలంలో మైమరిచిన భక్తితో దేవుని కొనియాడిన అనుభవంతో ప్రార్థించుకొన్నాము. మే 28వ తేదీ 2006 ఉదయాన్నే క్రొత్త క్రొత్త రుచులతో ఉదయాహారం వేడిగా 7 గం॥ అయ్యేసరికి సిద్ధమయ్యేది.

తెలుగువారమంతా మాకిష్టమైన పదార్థాలన్నీ తెచ్చుకొని, గత దినాల్లో చూచిన వింతలు విశేషాలన్నీ మననం చేసుకొని, ఆరోజెలా గడపాలో బైబిలులో చదివిన భాగాలు గుర్తుంచుకొని సంసిద్ధంగా తయారయి చురుకుగా వుండేవారం. ఏ ఒక్క గంటైనా అనవసరంగా వ్యర్థపర్చిందేలేదు. ఎన్నో ప్రసిద్ధిగాంచిన ప్రాంతాలు ఆహ్లాదంగా దర్శిస్తూ, బడలిక ఎరుగక ఓర్పుతో నడిచేవారం ఆనంద గానాలతో సాగిపోయాం.

మే 28వ తేదీ 2006 లో చూచిన ప్రాంతాలు యోర్దాను ప్రాంతాలు.

1. బాప్తీస్మమిచ్చు యోహాను ఆత్మీయ నేత్రాలు తెరువబడి క్రీస్తు ప్రియకుమారుడనే స్వరాన్ని పావురరూపంలో పరిశుద్ధాత్మను తిలకించిన స్థానాన్ని చూచాము.

2. క్రీస్తు బాల్యంలో మరియ తల్లితో యోసేపుతో గడిపిన ప్రాంతాల్ని నజరేతును ప్రత్యేకసమయం కేటాయించి చూడగల్గాము. ఆ తర్వాత

3. గిల్బోయా కొండ ప్రాంతాలు చేరాము. కొందరు ఊటల్లో స్నానాలు చేశారు.

3. బెత్‌షీన్ ప్రాంతాలకు తరలివెళ్ళాము. స్నానవాటికలు, విశాలమైన వీధులు అక్కడ దేవాలయ గోడలపై సౌలు తన కుమారులు, జోనాతానుతో సహా మరణించిన స్థలము చూచాము. గొప్పరాజైన సౌలు దుస్థితి, దావీదుకు చేయబడిన అభిషేకము, ప్రియతమ యోనాతానుపైగల మమతానురాగాలు మననము చేసికొని దుఃఖించాము.

4. గెరిజీము పర్వత ప్రాంతాలు సమరయా ప్రాంతంలో గొప్ప భవనాలు, యాకోబు బావి నాబ్లస్ యోర్దాను లోయను సమీపించాము. ప్రపంచంలో అతి పురాతనమైన ప్రాంతము దిగువగా

నున్న ఎరికోను దర్శించాము. ఆ సమీపమున గల శోధనకొండ ఎక్కాము. ఇక అత్యంత ఉత్సాహభరితపూర్ణులమై మహా పట్టణమైన యెరుషలేము ప్రవేశ మార్గంలో యేసు యెరుషలేము దుస్థితికై యేడ్చిన ప్రాంతాన్ని అక్కడ చర్చి కన్నీటి చుక్క రూపంలో ఉన్న చర్చి నొకదాన్ని చూచి ఆశ్చర్యపడ్డాము.

**హెర్మోను**

దేవునిపై ఆధారపడు అనుభవమిస్తుంది. నేను చెట్లకుండు మంచువలె ఉంటాను అన్న దేవుని వాగ్దానం గొప్పది. నిరంతరం కన్పించు మంచు వింత అందాల్నిస్తూ హిమముకంటె తెల్లగా కడుగు క్రీస్తు రక్తములో మునిగితే క్రీస్తిచ్చు జీవజలం త్రాగగా నా దప్పిక తీరెను. సిలువపై ప్రాణమర్పించిన యేసు నా భారము తొలగించెను. నే స్వరమెత్తి పాడుచు క్రీస్తుకు స్తోత్రము చెల్లించుచున్నాను. యీ కోరస్ బాల్యంలో నేర్చుకున్న అనుభవాల్లో మునిగిపోయాను. ఎన్నో నదులు ఆధారపడే అందమైన పర్వత మంచు విలువైనది.

మెగిద్దోను లోయలో హర్మగెద్దోను దగ్గర ప్రలాపింపవలెనె ఆ దినమున యెరూషలేములో బహుగా ప్రలాపము జరుగును. ప్రతికుటుంబము ఎదుర్కొనే సమస్య యుద్ధాలు తప్పవు. ఈ ప్రపంచమే స్వభావ సిద్ధంగా యుద్ధరంగము. యిహలోక యుద్ధ సైన్యాలు హర్మగెద్దోను యుద్ధానికి సంసిద్ధులగు సమయం సమీపంగా ఉంది. ఈ ఉత్తర ప్రాంతమైన యజ్రెయేలు లోయలో క్రీస్తు పుట్టుకతో ఆరంభమైన యుద్ధము రెండవ చివరగా యీలోయ ప్రాంతంలోనే అంతమగును. దేవుని స్వాధీనములో జీవించడానికే ప్రతి విశ్వాసి సైతాను పోరాటానికి సిద్ధపడి దేవుని చిత్తంలో రాకడకు తీర్పుకు సంసిద్ధపడాలని నేర్పు పాఠము. మే 28 లో మేము దర్శించిన ప్రాంతాల వింతలు విశేషాలు. యోర్ధానులోయ, యోర్ధాను నది, బాప్తీస్మమిచ్చు యోహాను యోర్ధానులో నిలిచిన స్థలాలు.

**యోర్ధానునది**

A Lesson on Simplicity and Obedience

నిరాడంబర సామాన్య జీవితం విధేయత వల్ల ఆత్మీయదర్శనం చూడగలము అనే పాఠం. మత్తయి 3:1-3 యోర్ధాను నదిలో క్రీస్తు బాప్తీస్మము పొందు అనుభవం. మార్కు 1:9-11, లూకా 2:8-18.

యోర్ధాను నది గలిలయ సముద్రానికి దక్షణంగా సిరియా, ఆఫ్రికా అంచులకు సమీపంగా మృతసముద్ర తీరాన్ని తాకుతుంది. పాతనిబంధన కాలంలో ఇశ్రాయేలీయులకు, ప్రవక్తలకు ఆధ్యాత్మిక చైతన్యాన్ని ఆహ్లాదాన్ని కల్గించిన ప్రాంతము

1. 1 రాజులు 17:3 వాక్యభాగంలో ఏలియా కెరీతు వాగువద్ద విశ్రమించిన స్థానమిదే.



2. క్రీస్తు సేవార్థము ముందుగా ఆత్మాభిషేకాన్ని పొందిన స్థానం యోర్థాను నదియే. క్రీస్తు బహిరంగ సేవకు నాంది ప్రస్తావన స్థానమిదే.

3. యెహోషువా కాలంలో 1200సం॥ BC లో ఇశ్రాయేలీయులు యోర్థాను నదిని దాటివాగ్ధాన దేశాన్ని చేరారు. మత్తయి 3:10 యోర్థాను సన్నగా యిరుకైన ప్రాంతాలలో దూసుకుపోయి ప్రవహిస్తుంది. వర్షాకాలంలో దీని నీటి సంపద అనేక ప్రాంతాల్ని సస్య శ్యామలం చేస్తూ గలిలయనుండి నెగెవ్ ప్రాంతంలో 100 మైళ్ళ వేగంతో ప్రవహిస్తూ 200 మైళ్ళకు పైగా విస్తరిస్తుంది. యెహోషువా, ఏలియా, యోహాను చరిత్రలో ప్రాముఖ్యత గలది. గొప్పపేరు పొందడానికి చిన్నదైన అనుభవం చాలని యోర్థాను నది నీతిని బోధిస్తుంది. ఏలియా ఎలీషాకు ఆత్మీయాభిషేకాన్ని అందించాలనే పాఠంలో కొన్ని ప్రాంతాలు దాటి వెళ్లారు. మొదటిగా గిల్గాలు, బేతనీ, ఎరికో చిరిగా యోర్థాను.



1.గిల్గాలులో నిలిచి ఉండడంలో ఉద్దేశము అసాధారణమైన అనుభవాలు లేకుండా క్రైస్తవుడు నిలువజాలడని తెలుపుటకే ఏదోకొంత ఆత్మీయ ఎదుగుదల ప్రతి విశ్వాసికి కావాలి.

2. బేతేలు వెళ్తాను నీవిక్కడే ఉండు అన్న ఏలియాకు జవాబుగా నీతోనే ఉంటానని ఎలీషా అన్నాడు. బేతేలు గొప్ప నిర్ణయాలు తీసికొనేస్థలం. యెహోషువ 5:9

A great place to decide or to take decisions



1. ఉదా : అబ్రహాము దేవునికొరకు జీవించాలని నిర్ణయించుకొనుట.

2. యాకోబు దేవునితో పోరాడి నిబంధన చేసికొని ఇశ్రాయేలుగా మారుట.

3. సమూయేలు దేవుని స్వరాన్ని వినుట.

4. మంచి నిర్ణయాలతో పాటు చెడు నిర్ణయాలుగా సౌలు రాజు రాజ్యాన్ని కోల్పోవుట.

3. ఆ తర్వాత ఎరికో వెళ్తారు. ఎరికో యుద్ధరంగమే. పని జరుగు స్థలము. యెహోషువా కాలంలో స్తుతులతో గోడలు కూల్చిన స్థలము. సాతాను సవాళ్ళు క్రీస్తు ఎదుర్కొన్న స్థలము. మనస్సు శరీరము కుటుంబాల్ని నిన్ను నీవు ఉపేక్షించుకొని దేవుని వెంబడించి యుద్ధం పోరాటంలో విజేతలుగా సాగిపోవుట నీ ప్రయాణాన్ని ఆలస్యం చేయక నీ గమనాన్ని అడ్డంకులలో, ఆటంకపరిచే సమస్యలు ఎదుర్కోవలసి వచ్చినా విశ్వాసమునకు కర్తయైన యేసువైపు చూస్తూ సాగిపోవాలి. గిల్గాలు నుండి బేతేలుకు, బేతేలు నుండి ఎరికోకు, ఆ తర్వాత యొర్దానుకు సాగిపోవాలి.

4. యొర్దాను అనుభవంలో దేవుడే ఆత్మీయ నేత్రాలు తెరుస్తారు. పరిశుద్ధాత్మ పావురరూపంలో క్రీస్తుపై వేం చేయుట యోహాను చూచాడు. ఆ తర్వాత క్రీస్తు ఫలభరిత సేవ ఆరంభమయింది. యిదే అనుభవాన్ని ఎలీషా చూచాడు. 2 రాజులు 2:8-13.

ఆత్మీయ దృష్టిలో దర్శనాన్ని చూడగలస్థలము యొర్దాను అనుభవం ఎలీషా రెండు కార్యాలు

చేసాడు. 1. బట్టలు చింపుకున్నాడు. పాత జీవితాన్ని వదిలిపెట్టుట. 2. దుప్పటి అందుకొని రెండంతల ఆత్మానుభవాన్ని అనుభవించినట్లు గ్రహించాడు. పాతవి దూరమైతే నూతన అనుభవంలోకి వస్తాము. 3. యోర్ధాను నది హెర్మోను కొండ పాదములవద్ద 1700 అడుగులు సముద్ర మట్టంలో హ్యూలా లోయకు 12 మైళ్ళ దూరంలో ఉంది. అది 6 మైళ్ళు వ్యాపించి గలిలయలో ప్రవేశిస్తూ 6826 అడుగుల నీటిమట్టముకు చేరుకుంది. గలిలయ సముద్రానికి మృత సముద్రానికి గల దూరము 65 మైళ్ళు. 200మైళ్ళు మెలికలు తిరిగి వంకరులుగా సాగింది. వరదల సమయం కానప్పుడు 100 లేక 200 అడుగుల వెడల్పులో ప్రవహిస్తుంది.

1. పరిశుద్ధ దేవుని మందసము మోయువారి కాళ్ళు తగలగానే యోర్ధాను విడిపోయింది.

2. దేవుడే నన్ను యోర్ధానుకు వెళ్ళమన్నాడు. ఏలియా ఎలిషాతో చెప్పాడు.

3. 7 సార్లు యోర్ధానులో మునిగి స్వస్థత పొందిన నయమాను 2రాజులు5:10-14.

4. ఏలియా శిష్యులు గొడ్డలి పోగట్టుకున్న స్థలము. 2 రాజులు 6:4-7

5. క్రీస్తు యోహానుచే బాప్మీస్మము యోర్ధాను నదిలో జరిగింది. యోహాను 1:19-28 యోర్ధాను ఆవల బేతనియ ఉంది.

6. బాప్తీస్మస్థలము యోర్ధాను నది పవిత్రక్షేత్రాల ఉత్తర ప్రాంతం నుండి ప్రవహిస్తూ గలిలయసముద్రాన్ని తాకుతూ దక్షణంగా మృతసముద్రాన్ని చేరుతుంది.

7. హెర్మోను మంచుపర్వతాలలో కరిగిన మంచునీరు మూడు ఏరులై పారుతుంది. దాన్, హెర్మోను. యిది ప్రపంచంలో లోతైన నీటి నిలయం అక్కడే యోర్ధానునది ఆరంభమైంది. యోర్ధానునది గలిలయలో కలిసే ప్రాంతాన్ని Yrdenit Baptismal sti అంటారు. ఎన్నో విలువైన విద్యాలయాలు యీ ప్రాంతంలో నిర్మించారు.

**యోర్ధాను లోయ**

ఇశ్రాయేలు యోర్ధానుకు బార్డరుగా ఈ లోయ ఉనికి ఉంది. యిది చాలా ఉపయోగపడు లోయగా గుర్తించబడింది. 8000-3300 BC లో (Neolithic and Chalcolithic Periods) అనాదిగా చారిత్రాత్మక నిగూఢ సత్యాలలో త్రవ్వకాల్లో విశేషాలు లభించడంతో ప్రాముఖ్యత నందుకుంది. మొదటిగా గ్రామనివాసమైన ప్రాంతము యెరికో ఉనికి దీనకి బాందవ్యముంది. యోర్ధానునదీ ప్రాంతాలలో మా బృందంవారందరము వేడి నీటి ఊటలుగల ప్రాంతాల్లో స్నానాలు చేయడం ఒక గొప్ప అనుభవంగా భావించాము. చిన్నవిగా విభిన్నప్రాంతాల్లో నిర్మించిన స్నానవాటికలు, బాప్తీస్మమిచ్చుటకు వీలుగా కట్టిన ఫెన్సువంటి అందమైన దృశ్యాలు మరువరానివి.

బాప్తీస్మమిచ్చు ప్రాంతాలలో ఒక స్థలాన్ని ఎన్నుకొని మా బృంధమంతా చేరాము గెంతెత్తి పాటలు పాడుకున్నాము. ఇమ్మానుయేలు రక్తము యింపైన ఊటగున్. ఓ పాపియందు, మునుగుము పాపం పోవును, యేసు నీకు మారుగా ఆ సిల్వలో చనిపోగా, శ్రీ యేసు రక్తమ్మొడు శ్రవించును నాకు అనే భావంతో కొందరు బాప్తీస్మం తీసుకొన్నారు. వారికి చక్కని వస్త్రాలు అందుకునే సదుపాయముంది. సాక్ష్యము చెప్పిన విశ్వాసులను అభినందించాము. యిద్దరు పాస్టరుగార్లు వారి సభ్యులకు బాప్తీస్మమిచ్చారు. I have decided to Follow Jesus అంటూ అందరము

## ఇన్ కరీమ్

యోహాను జకర్యా, ఎలిజబెత్తుల కుమారుడు. బాప్తీస్మమిచ్చు యోహాను జన్మస్థలము. Lesson on God's Preparation to Jesus to save mankind through a common person John.

సామాన్యుడైన యోహాను జన్మము అద్భుతంగా చేసి క్రీస్తుసేవకు ముందు బాప్తీస్మం ద్వారా సిద్ధం చేయునీతి ఒక పాఠం. ప్రతివ్యక్తి దేవుని చిత్రంలోనె పిండంగా రూపొందక ముందే ఒక మంచిపని చేయాలనే సృజించారని గ్రహించి, ఆ పని తెలిసికొని నమ్మకంగా చేయాలని ఆశిస్తున్నారు. గమ్యం తెలిసికొని విశ్వాస జీవితయాత్ర సాగించాలనే నా యీ యాత్ర అనుభవం., గాబ్రియేలు దూత నజరేతులో మరియను దర్శించి ఆమె పాత్ర దేవునిచిత్తం ఏమిటో వివరించి బంధువు ఎలిజబెత్తు గొడ్రాలుగా ఉన్న స్త్రీ గర్భం ధరించిన విధం తెల్పి, దేవునికి అసాధ్యమైనదేమీ లేదని తెలియజేశారు.

మరియ లోకనిందలకు దూరంగా ఎలిజబెత్తుతో కొంతకాలము విరామంగా గడపాలని తలచిన మరియ యెరూషలేముకు పడమరగా యూదయలో ఎలిజబెత్తు జకర్యల నివాసస్థానానికి ఇన్ కరీమ్ En Karem చేరింది. ఈ ప్రాంతము నేడు కొండలు, లోయలమయంగా యెరూషలేము పరిసరాలతో చూడముచ్చటగా నున్న ఆశీర్వదించబడిన ప్రాంతంగా భక్తిగల వ్యక్తులతో ఆరాధనా భావం కల్గించు వాతావరణంతో నజరేతు గ్రామానికి ప్రాధాన్యతగల మధ్య భాగంలో నున్న బావివద్ద ఎలిజబెత్తును కలిసిన ప్రాంతం చూచాము. ఆ గ్రామములు రాళ్ళతో కట్టబడినాయి. చర్చి గోపురశిఖరాలు అతి ఎతైనవై ఆకాశాన్ని తాకిన అనుభవం కల్గిస్తున్నాయి. వీటితోపాటు, పెద్దభవనాలు చర్చి ప్రాంగణాలు, మఠ మందిరాలు చూసాము.

పరిశుద్ధయోహాను గౌరవార్థం పెద్ద దేవాలయం బాప్తీస్మమిచ్చు యోహానుకే అంకితం చేస్తూ వివిధ భాషలతో జకర్యా ప్రవచనం వ్రాయబడి బైబిలు చరిత్రను నిరూపిస్తూ గౌరవిస్తూ జ్ఞాపకాలను అలంకరించిన తీరు యాత్రికులను ఆశ్చర్యపర్చుటే కాక ఆరాధనా భావంతో ప్రణమిల్లి క్రీస్తు జీవిత విశేషాలతో గుండెలు నిండా భక్తి భావంతో పరవశింపజేసింది.

యెరూషలేము ఆధునాతన కట్టడాలు, వ్యాపారకేంద్రంగా ఆర్థిక పరంగా, సాంస్కృతిక పరంగా ప్రముఖ బ్యాంకుల పెన్నిధిగా విదేశ ప్రతినిధుల నివాసాలు ప్రముఖ పరిపాలక వర్గాలు నిర్వహించు కార్యాలయాల నిలయము విద్యాపరంగా, కళాత్మకంగా, ఉన్నత విద్యాభ్యాస శిక్షణ విశ్వవిద్యాలయాలు నెలకొల్పారు. మ్యూజియాలు, గొప్ప గ్యాలరీలు నిర్మించారు. టెల్ ఆవీవ్ మ్యూజియం కళలకు నిలయం. డయాస్పోరా మ్యూజియంలో వింతలు కళ్ళకు విందులు కల్గిస్తాయి. బహిరంగ ప్రదర్శన శాలలు, సంగీత ప్రదర్శన శాలలు నిర్మించారు. యిసుక తెన్నెల సముద్ర మధ్యధరా సముద్రతీరం. నీటిలో ఈత పోటీలు జరిగే ప్రముఖ స్థానములు ప్రసిద్ధి గాంచాయి.



## హేరోదు ఊట

న్యాయాధిపతులు 6:11 గిద్యోనును వివరంగా దూత దర్శించి గుర్తులతో ధైర్యపరచుట. న్యాయవివరణ. దేవుడు తనవారిలో పిరికివారిని ఎన్నుకొని ధైర్యమిచ్చి యుద్ధంచేయించుట. A Lesson on Gods Glory దేవుని మహిమను గూర్చిన పాఠం తెలుపుంది. A Lesson how God teaches his own to uplift the cow and man to brave child of God to fight. హేరోదు బావియొద్ద తిగిరి గిద్యోను మిద్యానీయులతో యుద్ధము చేయుటకు ప్రజలను ఎన్నుకొన్న విధము 32,000 మంది జనములలో 22,000 మంది 700 మంది నీరు కుక్కగతికినట్లు త్రాగువారిని 300 మందిని ఎన్నుకొన్నాడు.

ఈ స్థలము వద్ద అందరముచేరి వాక్యధ్యానము ప్రార్థన చేసికొన్నాము. మా బృందములో కొందరు ఆ నీరు త్రాగుట గిద్యోనుకాలములో ఎట్లు పరీక్షింపబడ్డారో అదే విధముగా చేసి చూపించారు. అందరం సంతోషభరితులమయ్యాము



ధన్యతల కొండ.

## A Lesson values of Christianity

క్రైస్తవ జీవిత విలువలు బోధన నేర్చుకొను పాఠం.

అత్యంత రమణీయమైన సుందర దృష్యాలతో గలిలయ సముద్ర ఉత్తరభాగాన జగత్ ప్రఖ్యాతిగాంచిన ప్రసంగాన్నందించారు. నేడు క్యాథలిక్కుల ఆధీనకంలో మఠాలు హాస్టలుతోపాటు అందమైన తోటలున్నాయి. 1936 38 సం॥లో కట్టారు. అత్యంత శిల్పకళా నైపుణ్యంతో నిర్మించబడింది.

యీ భవనము ఎనిమిది ప్రక్కలుగలది. ఎనిమిది అమూల్య ధన్యతలకు సంకేతము ఆ గొప్ప చర్చిని ధన్యతల కొండకే అంకితము చేశారు. ఆ ప్రాంతమంతా అత్యంత పరిపూర్ణ సహజ సౌందర్య దృశ్యాలతో పూల వనం మద్య నీలి ఆకాశం, నీలి నీటి సముద్రము, కొండ ప్రాంతాలపై పచ్చని పచ్చిక యివన్నీ కలబోసి దేవుని అద్భుత కుంచెతో గీచిన చిత్రపఠనం అని తోచింది.

The mount of Beaulildes teaches the lesson on Christian live values.



మత్తయి 5:3–12 ధన్యతల కొండపై ప్రసంగము క్రైస్తవ జీవిత నియమాలు నేర్పిస్తుంది. అష్టభాగ్యాలు, అష్ట ధన్యతలు తిబిరయా సరస్సు కనుచూపులో నుండగా ధన్యతల పర్వతము ప్రభావభరితంగా ఘనత వహించి, ప్రత్యేకతతో దర్శనమిస్తుంది. క్రీస్తు తరచుగా సంచరించిన ప్రాంతమిదే. దక్షిణంగా తిబిరయా పట్టణము గెన్నెసరతు డెల్టా ప్రాంతము బెత్తయిదా సరిహద్దును స్పష్టంగా చూడగలము.

అపురూప శిల్పకళలతో నిలబడిన కపెర్నహోము, కొరాజీము కూడా కన్పిస్తుంది. ఈ ప్రాంతంలోనె చారిత్రాత్మక ఘట్టాలు, రక్షణను గూర్చిన ప్రసంగాలు ధన్యతలు. 1. Charity 2. Justice 3. Prudence 4. Hope 5. Faith 6. Fortitude 7. Temparence 8. Virtues కల్గిఉండాలి. అధిక ప్రాచూర్యాన్ని సంతరించుకున్నాయి.

ధన్యతల సందేశము అన్నింటిలో ఆణిముత్యము. ఈ పరిసరాల్లో పచ్చనిచెట్లు, తరువులు, పొందలు, పర్వతాలు ఏక కంఠంతో పరిశుద్ధుడైన క్రీస్తు నామాన్ని ఎలుగెత్తి స్తుతించి ఆరాధిస్తున్న భావం కల్గి గొంతెత్తి స్తుతించి ప్రార్ధించాలనే భావం కల్గింది.

వాక్యమే సజీవధారిగా మన మధ్య నివసించిన క్రీస్తు పలుకుల్ని తలస్తూ మా పవిత్ర యాత్రాస్థలాల పర్యటన కొనసాగించాము అసంకల్పిత ప్రతీకార చర్యయా ప్రణమిల్లి యేసుని మనస్సారా మౌన ప్రార్ధనలతో ఆరాదించాము. క్రీస్తు మా మధ్య రాతిపై నిలిచి ప్రసంగిస్తున్న భావన పొందాము. దీనికి సమీపంలోగల ప్రాన్సువారి చర్చిని దర్శించాము. 1911లో Antonio Barluzzi ప్రముఖ చిత్రకారుడు చూపిన కళానైపుణ్యత ఆశ్చర్యభరితుల్ని చేసింది. కొన్ని హెచ్చరికలను పాటించాము.

1. ప్రకృతిని గౌరవించాలి.
2. మౌనం పాటించాలి.
3. గౌరవమైన వస్త్రధారణ కావాలి.
4. పరిసరాలను శుభ్రంగా ఉంచాలి.

Tabgha (టిబ్గా) ప్రాంతము కపెర్నహోముకు 3 కి మీ దూరంలో నున్న ప్రాంతంలో ఏడు ఊటలుగల రాతి పాదాలున్నాయి. 380 AD లో యాత్రికులలో ఒకరు Egeria యిగెరియా Einsheva హెబ్రీపదము Eptapegon గ్రీకు పదము. దీని నుండి Tabgha వచ్చింది. చక్కని చరిత్ర వ్రాశారు. నేటికీ ఊహాలున్నాయి. వాటి నీటిని త్రాగి దేవుని స్తుతించాము. యిదే ప్రాంతంలో 5000 మందికి ఆహారం అందించిన అద్భుతం జరిగింది. యీ అద్భుతం సంబవించినప్పుడు క్రీస్తు ఉపయోగించిన రాయి నేడు చర్చిలో ఆరాధనా పీఠంగా మారింది. దాని ప్రక్కగా ఉన్న గుహమీదుగా ధన్యతల పర్వతానికి ఎక్కి వెళ్ళారని తెలుస్తుంది.

చర్చి దక్షిణ భాగంలో రాతిపై పాదముద్రలు నేటికి ఉన్నాయి. క్రీస్తు నడిచిన దారి. అవి 2000 సం॥ నాటివని తెల్పారు. సెయింట్ హెలీనా కట్టిన అనేక కట్టడాలలో 9వ శతాబ్దం చర్చి ప్రఖ్యాతిగలది. ఒక సరస్సు ప్రక్కనె పన్నెండు సింహాసనాలతో (Twelve throns) క్రీస్తు ఆసీనుడయిన పటముంది. Church of Peter teaches us how much we love to feed the lamb of God.

పేతురు దేవుని బిడ్డలను మించాలని లూకా 22,28 అధ్యాయాలలో వివరణ ఉందని పాఠం నేర్పుతుంది. ఆత్మీయ పోషణ కావాలని నేర్పుతుంది.  రాతి పాదాలు, జంటగా ఉన్న స్థంభాలు ఆరు పునాదులు హృదయాకారంగా ఉన్నట్లు గమనించి ఆశ్చర్యపడ్డాము. అదే ప్రాంతంలో మండే చితుకుల మంట బొగ్గుగా మసిబారిన భాగం చూచాము. (The Place of burning cool)) క్రీస్తు కాల్చిన చేపలు తిన్న స్థలం. దీనికి సమీపంగా పర్వత చరియల్లో పరిశుద్ధ పేతురు చర్చి చాల సుందరంగా నిర్మించారు. 12వ శతాబ్ధంలో 1187 సం॥లో క్రూసేడర్లు దాడికి ఆ చర్చి సమూల నాశనమయింది. 1260 లో మరలా కట్టారు. తెగ్బారాళ్ళ మద్య గల నీరు ఆకర్షణీయంగా ఉంటుంది. ఊట నుండి నిత్యం పారేనీరు సరస్సును నింపుతుంది. గతంలో యీ ప్రాంతం రాళ్ళు కొట్టే స్థలంగా ఉండేది. ఎంపరర్ 108,109 AD లో  Tragan (లూజన్) యీ స్థలంలో నాణెముల ఉనికి కనుగొన్నాడు. ఆ ప్రాంతములో రాళ్ళుకొట్టుట ఆపి క్రీస్తు ఆరోహణమునకు గొప్ప ప్రాధాన్యత గల అతిపెద్ద సుందరమైన చర్చిని నిర్మించారు. అప్పటి తెల్లగోడ రంగు నిలిచే ఉంది. క్రీస్తు ఆరోహణమైన శిష్యులతో బోంచేసిన సమయంలో క్రీస్తు ఉపయోగించిన పవిత్ర రాతిని ఆ పట్టణము మద్య ఉంచారు. ఆ రాతిని బల్లగా క్రీస్తు శిష్యులతో చేపలను తిన్నారు. 415 శతాబ్ధంలో కట్టిన చర్చిలో ఆ రాయి దీర్ఘ చతురస్రాకారంగా ఉంది. 6.45 మీ వెడల్పు 12 మీ పొడవుగలది.

చర్చికిపోవు సింహద్వారం దక్షిణ దిశలో ఉంది. రెండు చిన్న ద్వారాలు ఉత్తర దక్షిణాలుగా నున్నాయి. 1933 లో ప్రాన్సు వారి కృషితో జ్ఞాపకచిహ్నాలు భద్రపరిచారు. మద్యభాగంలో పవిత్రరాయి (The Pavement of the beaten earth Mensa (బల్ల) table (మెన్సా) అని జ్ఞాపకం చేసికుంటారు. బ్రాంజ్‌తో చేసిన శిల్పాలు పెద్దవి లోహంతో నిగనిగలాడుతూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. క్రీస్తుపై పేతురు ప్రేమ భావం ఆ శిల్పంలో స్పష్టంగా కానవస్తుంది. కిటికీలు రంగులతో చిత్రంగా చిత్రించాడు. పేతురూ నన్ను ప్రేమిస్తున్నావా? నా గొర్రెలు మేపుము, కాయుము అనే ఆజ్ఞ తెల్పు శిల్పము యాత్రికులను విపరీతంగా ఆకర్షించి సవాలుగా నిలుస్తుంది. ప్రతి  ఒక్కరినీ క్రీస్తు అడిగే ప్రశ్న అదే అనే భావంతో పేతురు చేసిన అద్భుత సేవ మననం చేస్తూ ప్రార్థించు. శిష్యులు చేపలుపట్టు ప్రయాసలో విఫలులైన స్థలం.

యోహాను 21 లో సీమోను పేతురు, తోమా, నతానియేలు కనానీయుడైన జబదయి కుమారులు, కలిసి ఉన్నారు. పేతురు చేపలు పట్టుటకు రమ్మనగానే మేమూ వస్తామన్నారు. ప్రభువు మాట చొప్పున వలలువేయగా 153 చేపలు పట్టిన వైనం. యేసు సుమీ అన్న స్థలాలు చూచాము. క్రీస్తు చెప్పిన మాటలో నన్ను వెంబడించండి. క్రీస్తు పేతురుకు శిష్యులకు ప్రాధాన్యత నిస్తూ సంచరించిన విలువైన ప్రాంతాలు దర్శించి దేవుని సమీప స్థలంలో హోటలులో భోజనం చేయడం చాల ఆనందం కల్గించే భావం.



# నజరేతు :

## ప్రవక్త స్వంతప్రాంతంలో గుర్తింపబడడు అనే సత్యం వివరణ

యెష్షయి మొద్దునుండి పుట్టు చిగురు అంటారు. (branch) కొమ్మ అని కూడా అంటారు. లూకా 1:26–38 వాక్యపఠనంలో క్రీస్తు జన్మముతో మరియ పాత్ర ఆరంభమవుతుంది. లూకా 5:52 లో క్రీస్తు జ్ఞానంతో ఎదిగాడని వడ్రంగి పనులలో నేర్పరిగా ఉన్నాడని తెలుస్తుంది. మహమ్మదీయుల గ్రంధమైన ఖురానులో క్రీస్తు, మరియల గూర్చిన వివరాలున్నాయి దూత గాబ్రియేలుపేరు, క్రీస్తు ఒక ప్రవక్తగా తెలుసు. బైబిలులో చేరని సువార్తలను గూర్చి చరిత్ర టీ.వి లో ప్రచారం చేస్తూనే ఉంటారు. క్రీస్తు సినగోగులో చెప్పిన సారాంశము లూకా 4:18–19లో వివరంగా నజరేతులో చాల ఎత్తైన శిఖర గోపురాలతో పెద్ద చర్చినిర్మాణాల నిలయంగా ఉంటుంది.

క్యాథలిక్ వారి దేవాలయాలు అతిసుందరంగా పెద్దవిగా 1969లో పునరుద్ధీకరించి ఆకర్షణీయంగా మలిచారు. పాతక్రొత్త ప్రాంతాలతో కట్టబడిన యీ దేవాలయానికి దేవుని పెండ్లికి అందరూ పెద్దలే అన్నట్లు అనేకులు పూనుకొని నిర్మించారు.



2. మధ్యధరా సముద్రప్రాంతంలో గలిలయకు మధ్యగా ఉన్న చిన్న గ్రామమే నజరేతు. వర్తకులగోల, సైనికుల బూట్ల చప్పుళ్ళకు దూరంగా ప్రశాంతవాతావరణంతో క్రీస్తు బాల్యం హాయిగా గడిచింది. సముద్రమట్టానికి 1,230 అడుగుల ఎత్తులో ఉన్న ప్రాంతము.

**నజరేతు ఉనికి బైబిలులో చెప్పిన విధము :**

1. లూకా 1:26-30 గాబ్రియేలు దూత మరియతో క్రీస్తునుగూర్చిన వివరణ ఉంది.

2. యోహాను 1:46 నజరేతులో మంచిది ఏదైనారాగలదా?

3. లూకా 2:1-7 గలిలయలోని నజరేతు అనే ఊరు ఉంది.

4. మత్తయి 2:19-33 హేరోదు మరణం తర్వాత యేసు, తల్లిదండ్రులు నజరేతుకు వెళ్ళి జీవించారు.

5. లూకా 5:51-52 పన్నెండేళ్ళ వయస్సులో తప్పిపోయిన క్రీస్తు, దేవాలయములో దొరికిన తరువాత దారిలో నజరేతుకు వచ్చి లోబడి ఉండెను.

6. లూకా 4:16-30 శోధింపబడి జయించిన క్రీస్తు నజరేతుకు వచ్చాడు.

7. మత్తయి 21:11 యీయన ఎవరు? అని చలించి నజరేతువాడైన ప్రవక్త యేసు అన్నారు.

8. అపో 3:22 పేతురు ప్రసంగంలో ఆత్మపూర్ణుడై దేవుడు నజరేతువాడగు యేసుచేత అద్భుతాలు

చేయించారు. 9. అపొ 10:38, అపొ 2:22, మత్తయి 21:11, దేవుడు నజరేయుడైన యేసును పరిశుద్ధాత్మతోను, శక్తితోను అభిషేకించెను. శత్రువులు నజరేయుడన్నారు.

## 2. Marys well at the Center of Nazareth

ఆ ప్రాంతంలో నేల త్రవ్వగా పురాతన నజరేతులో కొన్ని యిళ్ళు, గానుగలు, ద్రాక్షారసం దాచు కుండలు కొన్ని గుహలు కన్పించాయి. Hail Mary అని వ్రాయబడి ఉంది. XEMAPIA అని గ్రీకులో వ్రాయబడి ఉంది. యిదే గాబ్రియేలు దూత తెల్పిన మాట.

## 2. St Josephs Church

పరిశుద్ధ యోసేపు చర్చి ప్రాన్సువారిచే కట్టబడింది. యిదే స్థలములో తండ్రియోసేపు వడ్రంగిపని చేసే స్థలము క్రింది భాగములో నీటిని నిలువచేసే రాతి కట్టడాలలో అగాధంలో ఉన్నట్లు రాతి గుహ ఉంది. నజరేతు మధ్యగా మేరీబావి ఊరంతటి ఉపకారిగా ఆనకట్ట ద్వారా ఒక ఊటలో నీరు బావి చేరుతుంది.

## 3. Church of St Gabriel

గాబ్రియేలు దూత గౌరవార్ధం ఒక చర్చి నిర్మించారు. పురాతన చర్చి 18వ శతాబ్దంలో సునాతన గ్రీకులు కట్టారు. అతి గౌరవ భావం కల్గించే వాతావరణములో దేవుని స్తుతించి ఆరాధించాము.

## 4. Church of the Synagogue

లూకా 4:16-27 క్రీస్తు చేసిన గంభీర ప్రసంగాలను బట్టి యీ చర్చిని అంకితంచేశారు.

## 5. Basilica of Jesus the adolesent

నజరేతుకు ఉత్తర కొండపై అందమైన క్రీస్తు సిలువల్ని నిర్మించారు.

6. లూకా 4:28-30 ప్రాన్సువారు క్రీస్తు చర్యలకు గౌరవార్ధము ప్రతి అనుభవంతో చర్చి నిర్మించారు. No Prophet is accepted in the prophets home town luke 4:29 .

నజరేతు ప్రాంతంలో మా బృందమంతా చాల ఆనందంగా గడిపాము. మధ్య ప్రాంతాల్లో "పాత కొత్త బజారులో అంగళ్ళు ఆకర్షణీయమైన ప్రాముఖ్యమగు వస్తువులు అమ్ముట చూచాము. ఆ దేశములో ఉపయోగించి ప్రత్యేక పాత్రలు, ఒలీవనూనె, ఎక్కడ చూడని దొరకని సుగంధద్రవ్యాలు, (Labane) మేకజున్ను గలిలయ ప్రాంతాల్లో దొరుకు పండ్లు వివిధవస్తువుల సముదాయం ఆహ్లాదపరిచాయి.

## 3. The church of visitation

మరియ దర్శించిన స్థానంలో దేవాలయము క్రీస్తు తల్లి మరియ ఎలిజబెత్తును దర్శించిన శుభగడియను స్మరిస్తూ గౌరవం చూపు అతి సుందరమైన పెద్ద చర్చి అత్యంత శోభతో, నిండైన కళా చరిత్రలతో పాలరాతికట్టడాలు చెక్కడాలతో ఆకర్షణీయమైనది. మరియ ప్రయాణించిన

దారంతా గుర్తింపుపొందిన దానికి ఆ దారిలో స్తుతిగానాలు వ్రాసిన రాతి పలకలు అన్ని భాషల్లో స్పష్టంగా కన్పించాయి. బాప్తీస్మమిచ్చు యోహాను పేరున చాలపెద్ద ఆశ్రయముంది. ప్రాచీన రష్యన్ల చర్చి, కాన్వెంటు అందమైన హాస్టలు భవనము Notre Dame desion పూలమొక్కలు వృక్షాలతో రంగురంగుల అందాలనిస్తుంది.

క్రీస్తు దేవుని కుమారుడిగా భూమిపై పాదము మోపుటకు ఎన్నుకున్న కన్యమరియ జీవితంలో ప్రతిఘట్టాల్ని మరియతోపాటు క్రీస్తు ప్రతివయస్సులో సంచరించిన ప్రాంతాలు, పల్కినమాటలు ఆ పవిత్రక్షేత్ర ప్రాంతాలంతా అణువణువునా వ్యాపించి, ఆ గాలిలో ఆ రమనీయ దృశ్యాలతో కొండల్లో కోనల్లో, నదులలో సముద్రాలలో క్రీస్తు స్మరణ వ్వాపించి యాత్రికులను సమ్మోహానాభరితులను చేయకమానదు. దేవునికై స్తుతిఘనత ప్రతిధ్వనిస్తూనే ఉంటాయి.

## సమరయ ప్రాంతము

పవిత్రక్షేత్రాల ఆవరణంలో యూదయకు దక్షిణంగా కొండ ప్రాంతాల నడుమనున్న ప్రాంతమే సమరయ, క్రీస్తు కాలంలో సమరయ్యులు నివసించిన ప్రాంతమే. 8వ శతాబ్దము BC లో బైబిలు చరిత్ర ఆదారంగా 2 రాజులు 17:24 అష్షూరు రాజు బబులోను, కొన్ని దేశాలనుండి రప్పించగా వారు. ఇశ్రాయేలుకు మారుగా షోమ్రోను పట్టణములలో ఉంచెను. గనుక షోమ్రోను దేశమును స్వతంత్రించుకొని కాపురము చేసిరి.

అనేక ప్రాంతాల ప్రజలు సమరయులతో సఖ్యత కల్గి నివసించి, సాంఘీక జీవనాన్ని గడిపి, ఆ ప్రాంత పురోగమనానికి దోహదంచేశారు.

క్రీస్తు సమరయగ్రామాన్ని దర్శించినప్పుడు స్వస్థపర్చిన 10 మంది కుష్టురోగుల వివరాలున్నాయి. లూకా 17:11-19 ఇశ్రాయేలీయులనుండి ప్రబలిన ప్రజగా సమరయ్యులను గుర్తిస్తారు. (Descended People)
ప్రచీన వేదాలను లిఖించిన బైబిలులో మొదటి ఐదు గ్రంధాలను మోషే ధర్మశాస్త్రము చాల భక్తితో పాటిస్తారు. యిదే ప్రాంతం వారి నివాసమై రెండవ స్థానంగా Holon (హోలాన్) టెల్ఎవైవ్ Telaviv కు దక్షణప్రాంతంగా ఉంది.

క్రీస్తు చరిత్రలో సమరయస్త్రీతో జీవజలాలను గూర్చిన ప్రస్తావనతో ఆ స్త్రీ సంభాషణతో ఆమె పరిజ్ఞాన అవగాహనకాగలదు. గెరీజీము పర్వతం వీరి పుణ్య క్షేత్రము. 1 రాజులు 16:24లో ఒమ్రి ఇశ్రాయేలు వారికి రాజై 12 సంవత్సరాలు ఏలెను. షోమ్రోను కొండను 4 మణుగుల వెండికి కొని పట్టణం కట్టెను. ముఖ్యపట్టణంగా సమరయను ఎన్నుకున్నాడు.
333 BC కాలంలో పర్షియన్లు దాడిచేశారు. కీర్తి గడించిన అలెగ్జాండరు సహాయముతో సమరయను గెల్చుకున్నారు. మాసిదోనియా సైనికుల ఉనికి యీ ప్రాంతాన్ని దేవుడు లేని నాస్తిక రాజ్యాన్ని చేశారు. మరలా రోమన్ల పరిపాలనా కాలంలో హేరోదురాజు, సీజర్ ఆగస్టస్ గౌరవార్థం మరలా దీనిని పునరుద్ధీకరించి అత్యున్నత భవనాలతో అతివైభవంగా అలంకరించాడు.




బాప్తీస్మమిచ్చు యోహాను సమాధి తలనరికిన అనుభవం తరువాత యీ ప్రాంతంలోనె ఉన్నదని కొందరి నమ్మకం. (జోసిఫస్) అను చరిత్ర కారకుడైన రచనల మేరకు మృత సముద్రప్రాంతం, తూర్పు భాగాన హేరోదు అంతిపాస్, అతని అన్నభార్యతో అక్రమ సంబంధం తగదని విమర్శించినందులకై హేరోదీయ అను స్త్రీ కుమార్తెతో నాట్యం చేయించి బహుమతి కోరమని ఆదేశించి యోహాను తల నరికించింది. రాజుకు మాత్రం యోహానును చంపాలనే ఉద్దేశ్యమేలేదు. యోహాను తల నరుకు వివరము. మత్తయి 14:1-12,లో యీ వివరాలన్నీ వున్నాయి. అపొ. 8:5,25 ప్రకారము ఫిలిప్పు పేతురు యోహాను వీరు సమరయలో సువార్తను ప్రకటించారు. "అప్పుడు ఫిలిప్పు సమరయకు వెళ్ళి ప్రకటించుచుండెను.

అపొ. 1:8 క్రీస్తు సందేశంలో ప్రాంతాలన్నీ స్పష్టీకరించి సాక్షులుగా ఉండాలని ఆజ్ఞయిచ్చారు.

"పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరుషలేములోను, యూదయ, సమమరయ దేశముల యందంతటను, భూదిగంతములవరకు నాకు సాక్షులై యుందురని వారితో చెప్పెను. ఆ ప్రాంతంలోనె బాప్తీస్మమిచ్చు యోహానుకు అంకితమిచ్చిన దేవాలయము ప్రాంతాలలో త్రవ్వి వెలికి తీసినప్పుడు లోపల ఎత్తైన భవనాలు విలువైన చారిత్రాత్మక విషయాలు బయలుపడ్డాయి. అందుకే ఆ ప్రాంతానికి "Sabastia" సబాస్టియా రోమన్లు పెట్టిన పేరు నేటికీ వర్తిస్తుంది. అది అరబ్బుల గ్రామము.

**నాడు షెకేమ్ నేడు నాబ్లస్**




గత ఆచారాలను పాటిస్తూ పనెద్దలు దేవుని వాక్యం విధేయతను పాటించుట. పాతనిబంధన చరిత్రలో అబ్రాహాము, యాకోబు ఈ పొలిమేరలను దాటారు. అక్కడనే వేదిక నిర్మించి దహనబలి అర్పించారు. ఇశ్రాయేలీయులు విభజింపబడిన తర్వాత యెరోబాము యీ పట్టణాన్ని నిర్మించి నివసించాడు. గెరెజీము పర్వత ప్రాంతాలకు షెకేమ్‌కు దగ్గర బంధముంది.

1 రాజులు 12:25 "తరువాత యరోబాము ఎఫ్రాయిము మన్యమందు షెకేమను పట్టణమును కట్టించి అచ్చట కాపురముండి ఆ తర్వాత పెనుయేలును కట్టించెను. ఈ ప్రాంతము ఉనికి గెరెజీము పర్వతము ఈబాలు పర్వతమునకు మద్యగా ఉంటుంది. అరబ్బుల దృష్టిలో నేటి పేరు నాబ్లుస్. గ్రీకులునాయి ధేయం గావించారు. హెలెనిస్టిక్ కాలములోనే యీ పేరు వెలుగులోకి వచ్చింది.

**మోనారా**

ఆది 12:6-7 "అప్పుడు అబ్రహాము షెకెమునందలి ఒక స్థలము దాకా ఆ దేశసంచారము చేసి మోరే దగ్గరనున్న సింధూర వృక్షము నొద్దకు చేరెను. బలిపీఠము కట్టి యెహోవా నామమున ప్రార్థనచేసెను. అదేప్రాంతమునకు ప్రత్యేకత తన మనమడైన యాకోబు చరిత్రలో విరించారు. ఆది 33:18-20 కనాను దేశములోనున్న షెకెమను ఊరికి సురక్షితముగా వచ్చి, ఆ ఊరిముందర తన గుడారములు వేసెను. హిమోరు కుమారుల వద్ద నూరు వరహాలకుకొని దానికి ఏల్

ఎలోహీయి ఇశ్రాయేలు అను పేరుపెట్టెను., యెహోషువా 24:32 "ఇశ్రాయేలీయులు ఐగుప్తునుండి తెచ్చిన యోసేపు ఎముకలను షెకెములో పాతిపెట్టిరి. దాని స్వాస్థ్యముగా నుండెను.

**యాకోబు బావి**

యాకోబు బావి ఆ స్వాస్థముగానే ఉండెను.

యోహాను 4:1-42 ప్రతి క్రైస్తవుడు క్రీస్తు నుండి పొందదగు జీవజలముల గూర్చిన సవివరణ, దీనితోపాటు కడుపులో నుండి జీవజలధారలు ప్రవహించు క్రైస్తవతపన, క్రీస్తు కొరకు తపించి, గ్రామాన్ని క్రీస్తుకై నడిపించిన పతితను పావనునిగా మార్చిన విలువైన సంభాషణ వివరాలు క్రొత్త నిబంధనలో క్రీస్తు పరిచర్యలో మణిరత్నంగా వెలిగి విరజిల్లుతుంది. క్రీస్తు గురించి చరిత్ర వివరాలకు సమరయ స్త్రీ కున్న జ్ఞానం పనికిరాదు. వాస్తవంగా క్రీస్తును అంగీకరించి వెంబడించి సాక్షులుగా ఉండాలనే సూత్రము సవివరణ పొందుపర్చారు.

## షోమ్రోను వివరణ.

నాబ్లస్‌కు 9 మైళ్ళ దూరములో యోర్దానుకు తూర్పు పడమర మధ్యభాగంలో జెరోబాము రాజయిన స్థలము 1 రాజులు 13:32-34 వారి చరిత్ర వివరణ.

1 రాజులు 16:23-24 రాజులు పరిపాలించి ప్రాధాన్యత నిచ్చిన స్థలము యూదా రాజైన ఆసాయేలుబడి 12 సం॥లు షోమ్రోను కొండను 4 మణుగుల వెండికి కొనుక్కొని షోమ్రోను = సమరయ అని పేరుపెట్టెను.

1 రాజులు 16:31-33

ఆహాబు దేవతాస్థంభమా 'అషేరా' నిలిపాడు. అది షోమ్రోనులో ఉంది. భార్య సీదోనీయులకు రాజైన ఎత్బయలు కుమార్తె అయిన యెజెబెలు. దేవతా బలులపై ఆసక్తిగలది. 5. దేవుడు రోషముగలవాడు. విగ్రహారాధన సహించలేదు. ఎవరో ఒకరిని ప్రేరేపించి ఆయన నామాన్ని ఘనపర్చు పద్ధతులు ఎన్నుకుంటారు.

2 రాజులు 10:1-11,28., హోమ్రోనులో ఆహాబు 70 మంది కుమారులను యెహూ చంపించాడు. విగ్రహారాధికులందరినీ చంపించాడు. విగ్రహారాధన బలిపీఠాలు నాశనం చేసాడు. 1 రాజులు 16:28. ఒమ్రి తన పితరులతో నిద్రించి షోమ్రోనులో సమాధియందు పాతిపెట్టబడెను. అతనని కుమాడు ఆహాబు రాజాయెను. 1 రాజులు 22:37-40

ఆహాబు భయంకరమైన మరణ స్థితి వివరణ. "రాజు మరణమై షోమ్రోనులో పాతిపెట్టబడెను. యెహోవా మాటచొప్పున కుక్కలు వచ్చి రక్తము నాకెను. ఆహాబు 2 రాజులు 10:35. యెహూ తన పితరులతో నిద్రించి షోమ్రోనులో సమాధి చేయబడెను. 2 రాజులు 13:9 యెహో మహారాజు షోమ్రోనులో పాతిపెట్టబడెను. యెహోయాషు పితరులతో నిద్రించి

షోమ్రోనులో పాతిపెట్టబడెను. 11.

2 రాజులు 14:16 యెహోయాషు, షోమ్రోనులో పాతిపెట్టబడెను. సమరయలో సంభవించిన సంఘటనల వివరాలు. 1. 2 రాజులు 5:1-14 షోమ్రోనులో ప్రవక్త ఉన్నాడు. సిరియాలో సైన్యాధిపతి నయమాను స్వస్థత వివరాలు. 2. 2 రాజులు 6:18-23. ఎలీషా కాలంలో అంధత్వము గల వారిని షోమ్రోను పట్టణమునకు నడిపించి కండ్లు తెరిపించారు.

3. 2 రాజులు 6:24-37, 7:1-16. సిరియా రాజైన బెన్హదదు షోమ్రోనునకు ముట్టడివేశాడు షోమ్రోను ద్వారా మందు 1 రూపాయికి పిండి, యవలు అమ్మకం గూర్చి వివరణ. 4 కుష్టురోగులు సిరియను దండువారు లేకుండిరి. దోచుకున్నారు.

4. 2 రాజులు 17:3-6,23. ఆనాటి రాజులు 3 సంవత్సరములు షోమ్రోను ముట్టడివేసారు. అష్షూరు రాజు పట్టణము పట్టుకొన్నాడు. ఇశ్రాయేలు వారిని చెరగొన్నాడు. 722 BC లో జరిగింది. ఇశ్రాయేలీయులు చెదరిపోయి అష్షూరులోకి కొనిపోబడి నేటికి వారున్నారు. ఆ తర్వాత రాజు తన జనులను షోమ్రోను రప్పించగా స్వతంత్రించుకున్నారు.

5. ఫిలిప్పు సమరయలో ఉజ్జీవము కల్గు సువార్త బోధించాడు. అపో 8:5-25. 1. ఫిలిప్పు సమరయలో సువార్త ప్రకటించెను. 2. సూచకక్రియలు చూచి అతని మాటలయందు లక్ష్యముంచారు. 3. సమరయ వారు వాక్యము అంగీకరించిన వార్త అపొస్తలులు విన్నారు. Lesson on Gerizim to hear and obey Gods word. దేవుని వాక్యం విని లోబడాలి గెరిజీము అనే పాఠం.

## గెరెజీమ్ పర్వతము

పవిత్రక్షేత్రాల ప్రాంతమంతటిలో గెరెజీమ్ పర్వతము, ఈబాలు పర్వతము ఎత్తైనవి. ఈ పర్వత శ్రేణికొనలు ఉన్నతంగా ఉంటాయి. ఇశ్రాయేలీయులు యోర్దాను నది దాటిన తర్వాత ఈ బాలుతో ఒక ఆరాధనాపీఠాన్ని నిర్మించి రాతిపలకలపై కొన్ని శాసనాలు లిఖించారు. యెహోషువ 8:30., మోషే గ్రంథములో వ్రాయబడిన విధులన్నీ యెహోషువా రాళ్ళమీద వ్రాయించాడు. ఇనుపపనిముట్లు తగిలింపని ఆ రాళ్ళు ఈ బాలుకొండమీద కట్టించాడు. గెరెజీము కొండ, ఈబాలు కొండపై నిలిచిన ప్రజలకు ప్రతిమాట చదివినిపించెను.

ప్రజలు దైవభయంతో నాయకుని మాటలను గౌరవించి స్వీకరించుట ముదావాహనం. నేడు క్రైస్తవులు ఆ స్థితిలో ఉంటే ఎంత మేలు, ఎంత మనోహరము! దేవుని మాటకు వ్యతిరేఖత చూపిన వారిగతి పాతనిబంధన కాలంలో అతి తీవ్ర శాపాలకు గురికావలసివచ్చేది.

ద్వితి 27:11-26 గెరెజీము కొండపై నిలవాలి అని ఆజ్ఞ పాటించారు. శాపాలు విధులు తెల్పిగా ఆమెన్ అన్నారు. విధేయత, నమ్మకంగలవారు దీవించబడతారని కొన్ని ఆజ్ఞలను,





# యెరుషలేము మ్యూజియం

శాపాలను వివరించారు. సమరయ్యుల నమ్మికనుబట్టి ప్రతి సంవత్సరము గెరెజీము కొండపై పస్కాపండుగ ఆచరణ బలిపశువువధ జరుగుతుంది., ఆది 22:1-19 సమరయ్యుల వేదాలలో ఒక కొండగా ఇస్సాకు కొరకు బలిపీఠము కట్టినదని అంటారు.

## యెరికో

క్రైస్తవులముగా క్రీస్తుకు సాక్షులమై ఆయన ప్రేమ, సేవ అనే సువాసనను వెదజల్లాలి. అని నేర్చుకున్నాము. యోర్ధానుకు పడమరగా యెరూషలేము పట్టణానికి 17 మైళ్ళదూరంలో ఉంది. సముద్రమట్టానికి 853 అడుగుల ఎత్తులో ఉంది. క్రీస్తు అంతిమయాత్రా సమయంలో ఎరికో దాటి వెళ్ళాడు. ఎరికోలోనే పొట్టి జక్కయ్యను మేడిచెట్టుపై చూచి అతని ఆతిధ్యాన్ని స్వీకరించాడు. నశించిన దానిని వెదకి రక్షించే క్రీస్తును జక్కయ్య కనుగొన్నాడు. ప్రతి క్రైస్తవుడు క్రీస్తును నమ్ముటలో క్రీస్తు ఔన్నత్యాన్ని గ్రహించి, ఏ చెట్టువద్ద, పుట్టవద్ద నున్న వెదకి రక్షించగలడని నమ్మాలి. ద్వితి. 34:3.

మోషే మోయాబు మైదానమునుండి ఎరికో ఎదట ఉన్న పిస్గాకొండ శిఖరము నెక్కెను. సోయరువరకు ఈతచెట్లు గల యెరోలోయ చుట్టూ మైదానము అతనికి చూపించెను. అచ్చంగా ఇండియాలో ఈతచెట్లువలె ఉన్నాయి వీటిపండ్లు ఖజ్జూరపు పండ్ల గుజ్జు రుచిని పోలిఉంటుంది.



మేమంతా పండ్ల దుకాణాల్లో కొని తిన్నాము. వీటిరుచి అద్భుతము!. 2 దిన. 28:15. వారిలో బలహీనులైన వారిని గాడిదలపై ఎక్కించి ఖర్జూరవృక్షములుగల పట్టణమగు యెరికోకు తర్వాత షోమ్రోనుకు మరల వెళ్ళారు. మరొక సందర్భములో

3. ప్రాముఖ్యమైన సంఘటన క్రీస్తు వంశావళిలో యిమిడిన స్త్రీ సాహసం, బైబిలుతో ప్రత్యేకత గుర్తింపు పొందింది.

4. యెహోషువ 2:1 వేగులవారిని యెహోషువా ఆజ్ఞాపించి ఎరికో ముఖ్యంగా చూడాలని చెప్పారు. దేవుని బిడ్డలను ఆదరించుటలో ధన్యతకు ఆమె ఆదర్శము.

A lesson on honouring and hosting God's Children is a blessing permanently.

దేవుని బిడ్డలను ఆదరించి గౌరవించుటలో శాశ్వత ఆశీర్వాదముందనే పాఠం తెలుస్తుంది.

5. యెరికోను శపించుట ., యెహోషువా 6:1-26 ఎరికో పట్టణం.

5. యెహోషువ 6:1,26,27 ఎరికో పట్టణ ద్వారము మూయబడెను. "ఎవడు ఎరికోపట్టణమును కట్టించపూనుకొనునో వాడు యెహోవా దృష్టికి శాపగ్రస్తుడగును.

6. 1 రాజులు 16:34.రాజు హీయేలు యెరికో పట్టణమును కట్టించగా శాపమువచ్చి జ్యేష్టకుమారుడు చనిపోయాడు మరొక ముఖ్యమైన సందర్భము. 2 రాజులు 2:4-15 ఏలియా

ఎలీషాల సంభాషణ.

7. ఏలియా అగ్ని రథాలతో పరలోక ప్రవేశము గురించి ఎలీషాకు తెలియదు నీతోనే వుంటాను. ఎలీషా " నేను నిన్ను విడువనన్నాడు". "యెహోవా నన్ను ఎరికోకు పొమ్మన్నాడు" అన్నాడు ఏలియా. ఎరికోలో శీతాకాల రాజభవనము హేరోదురాజు నిర్మించాడు. 8. శోధనకొండ ప్రాంతము ఎరికో నుండి స్పష్టంగా కనబడుతుంది.

## యెరికో గూర్చిన మరికొన్ని వివరాలు.

1. గ్రుడ్డివాడు స్వస్థతపొందుట మార్కు 10:46-52 నజరేయుడైన యేసును గూర్చి విని దావీదు కుమారుడా నన్ను కరుణించు అని అరచాడు. వారు యెరికో పట్టణమునకు వచ్చిరి. యెరికోలో జరిగిన గొప్ప అద్భుతం బర్తిమయి గ్రుడ్డివాని స్వస్థత వివరాలు యెరికో, యొర్ధాను నదికి పడమరగా పర్వత శ్రేణులవైపు వెళ్ళు దారి కల్గిస్తూ, ప్రాచీన పట్టణాలలో 10వేల చరిత్రలో సందడిగల ప్రపంచంలో పేరున్న పట్టణము నేడు ఎడారిప్రాంతంలో సెలయేర్ల సమృద్ధి, పచ్చదనం, పాడి పంటలతో సస్యశ్యామలంగానే ఉంటుంది.

పాతనిబంధనలో అనేక సార్లు ఎరికోపేర్కొన్నారు. యెహోషువ 3:14-16. ఇశ్రాయేలీయుల ప్రయాణవివరాల్లో ప్రత్యేకత సంతరించుకున్న ప్రాంతమే యెరికో. మందసము మోయువారు, జనులు యెరికో యెదుటను దాటగా యెహోవా నిబంధన మందసమును మోయు యాజకులు యొర్దాను మధ్య ఆరిన నేలను స్థిరముగా నిలిచిరి.

ఆ దినాలు ఎరికో చుట్టూ సంచరిస్తూ ఏడవరోజు గంభీరవాయిద్యాలతో గొంతెత్తి గీతాలు, స్తుతులలో సాగిన బృందము దాటగా గోడలు కుప్పగా కూలిన అనుభందం ఎంతో గొప్ప అద్భుతము యెహోషువ 6:12-21లో వివరంగా ఉంది. యెరికోప్రాంతం హెలీనా కాలంలో అత్యంతవైభవంగా నిండు సంపదలతో తులతూగింది. గొప్ప విద్యావంతులైన ప్రాచీన ఇంజనీర్లు నీటిసరఫరా స్వచ్ఛమైన ఊటలనుండి తెలివైన పద్ధతులతో సరఫరా చేయుటనుబట్టి వ్యవసాయానికి అనువుగా ఉండేది.

ఈ ప్రాంతంలో ప్రశస్తమైన ఈతకాయలు, అంజూరాలు, వైద్యరంగానికి ఉపకరించు వనమూలికలు సుగంధద్రవ్యాలు పుష్కలంగా లభిస్తాయి. శీతాకాల వాతావరణంలో దీనికనుగుణంగా ఆడంబర సుఖజీవనానికై విలాసభవనాలు ఆధునాతన పద్ధతిలో నిర్మించారు. ఆయాకాలాల్లో ప్రాముఖ్యమైన క్రైస్తవ దేవాలయాలు ఆశ్రమాలు నిర్మించారు. సినగోగులు కూడా నిర్మించారు. యూదులు ఉనికి ఉందని తెలిసింది. 7,8 శతాబ్దంలో మహమ్మదీయులు కూడా

ఎరికోలో స్థిరపడ్డారు ప్రముఖ ఉమాయణ పాలకులు శీతాకాల భవనాలు నాటి వైభవానికి ప్రతికలు.

## Tel Jericho, Tel-es-Sultan

10వేల సంవత్సరాల గతాన్ని తెలియజేసే చారిత్రాత్మక సంపద, భవనాల తీరు త్రవ్వకాల్లో అనేక పొరలలో కనుగొన్నారు. యీ వెలికితీసిన శిధిలాల కాలాన్ని నిర్ణయించిన వస్తు ప్రదర్శన ప్రావీణ్యులంతా అతి పురాతనమైన ప్రాంతంలో ప్రపంచ రికార్డు బద్దలుకొంటిందన్నారు. ప్రాచీన యూదులు సినగోగు అందమైన రంగుల మెజాయిక్‌తో పాలరాతితో కట్టబడింది. Peace upon Israel "హెబ్రీలో వ్రాసిన ప్రతులున్నాయి.

## shalom Aly Israel, Ein - es -Sultan

ఒక గొప్పనీటి ఊట అరాబిక్ పేరులో ఉంది. దీనికి గొప్ప చరిత్ర, విలువ గలదిగా గుర్తించారు. యిదే ఎలీషాబావి. 2 రాజులు 2:19-22. ఎలీషా ప్రవక్త చేసిన అద్భుతాలలో ముఖ్యమైనది చేదైన నీటిని తీయటి నీటిగా మార్చుట. 3. హేరోదు రాజు కాలంలో గొప్ప భవనాలు, రోమన్ల స్నానవాటికలు ఈతకై ప్రత్యేక కట్టడాలు ఆనాటి వైభవాన్ని ఘనతను చాటిచెప్పు యెరికో ప్రాంతం, అతిగొప్ప యాత్రా స్థలము చూపుమరల్చలేని అందాలనిస్తాయి.

యెరుషలేము El Aksa El Aramsharif దావీదు పట్టణంలో పరిశుద్ధ మౌంట్ చివరి భాగం మహమ్మద్ కలలు కన్నభాగము. ఆ రోజుల్లో రెండు కుటుంబాలలో ఒకరు మక్కాను పాలిస్తూ అది పుణ్యక్షేత్రంగా నిలిపారు. మరొక కుటుంబ మనస్సులో ఉంటూ, మహమ్మద్ కలకు రూపమిచ్చి అబ్రాహాము హాగరుకు పుట్టిన ఇష్మాయేలును బలియిచ్చింది మోరియా పర్వతమేనని నమ్మి యెరుషలేమును మూడవ పుణ్యక్షేత్రముగా పరిగణించారు.

దీని చరిత్ర బాప్తీస్మమిచ్చు యోహాను పుట్టుకతో ఆరంభమవుతుంది. లూకా 1:5-20 క్రీస్తు సేవకై మార్గం సరాళము చేసిన యోహాను పర్వత శిఖరంపైనిల్చి తీవిగా గంభీరంగా యిచ్చిన సందేశాలు మారు మ్రోగేవి. రెండవ దేవాలయం ప్రఖ్యాతి గాంచింది. శతాబ్దము AD లో నిర్మించారు. యేసు ప్రవేశించు నాటికి హేరోదు రాజు అధిపత్యంలో పునరుద్ధీకరించారు. మొదటి శతాబ్ధము AD లోనే క్రీస్తు చాల సార్లు ప్రవేశించారు.

క్రీస్తు జన్మించిన 40 రోజులకు వచ్చారు. లూకా 2:27 క్రీస్తు 12 సం॥ వయస్సులో యూదుల పండుగ సమయంలో దారితప్పిన క్రీస్తును మరియ యోసేపులు వెదకగా, దేవాలయంలో కనుగొన్నారు. లూకా 4:9-12. మట్టలాదివారం విజయోత్సాహంలో యెరుషలేములో ప్రవేశించి క్రయవిక్రయము చేయు వారిని తరిమిన స్థానమిదే. మార్కు 11:15-18, లూకా 21:5-6. క్రీస్తు సందేశాలలో రాతిమీద రాయి నిలువని రోజులువస్తాయి అని



ప్రకటించారు. మత్తయి 27:57. క్రీస్తు చనిపోయిన సమయంలో ఆలయపు తెర రెండుగా చినిగింది.

**సాతానును జయించు, శోధన పర్వతము.**

మత్తయి 4:1-4, 4:8-11 యేసు సాతానుచే శోధింపబడి జయించుట క్రీస్తు సేవారంభంలో యోహానుచే బాప్తీస్మ అనుభవాన్ని పొందారు. ఆత్మచే అభిషేకింపబడి 40 రోజులు ఉపవాసముండి పరిపూర్ణ శక్తిపూర్ణుడై సాతానుచే శరీరాశ నేత్రాశ జీవపుడంభమను మూడు అంశాలచే శోధించబడి ప్రతి పర్యాయము వాక్యముచే ఎదిరించి విజేతగా మనందరికీ శోధనలు జయించు గొప్పమార్గాన్ని చూపారు.

యెరికో గ్రామము ప్రపంచ పురాతన పురము. దీనికి ఉత్తరపడమర దిక్కులమధ్యన శోధన కొండ నిలిచింది. 4 వ శతాబ్ధము AD మత సన్యాసులు యిక్కడ గుహలలో నివసిస్తు ఒంటరితనాన్ని కోరుకొనేవారు. నూతన గ్రీకుల నిర్మాణాలు ప్రఖ్యాతిగాంచినవి. Quarantal, Monastry యీ మఠము నిర్మాణంలో యిమిడిన ముఖ్యర్థం నలభైరోజులు క్రీస్తు ఉపవసించిన అనుభవ జ్ఞాపకము. Quarante అనగా నలభై కనుచూపు మేర నివాసాలేమీ లేవు. ఎడారి ప్రాంతంగా ఏకాంతంగా యిసుకమయంగా ఉన్నప్రాంతంలో శోధన కొండపై అందమైన చెక్కభవనాన్ని నిర్మించారు.

యాత్రికులమంతా ఆ కొండ ఓర్పుతో ఎక్కి వెళ్ళాము. అందంగా నిలిచిన బిల్డింగు బాల్కనీ ఆరుబయట చక్కని ఆవరణంలో నిలబడి నలుదిక్కులా పరికించుచూచుదృశ్యం అత్యంత



సుందరముగా కన్పించింది. ఆరాధన భాగం కల్గు ప్రశాంత వాతావరణం, గాలి శబ్దము తప్ప మరేవిధమైన శబ్ధాలు లేవు. ఆ ఎత్తైన ప్రాంతం నుండి చూస్తే నీలిరంగు యోర్దాను లోయ ప్రాంతము. ఎరికోగ్రాంలో ఎత్తైన భవనాలు చర్చి శిఖరాలు అవి ఠీవిగా నిలిచి ఆనందాన్నిస్తాయి.

బైబిలు వాక్యాల సమృద్ధితో మాటీమువారం, గత సైతాను బెదిరింపులతో యేసుకుడి ఎడమలుగా నిలిచిన అనుభూతిలో ఉక్కిరి బిక్కిరి భావాలతో చేసేదిలేక పాస్టరుగారి ఆధ్యాత్మిక భావాలందించి ప్రార్ధనలో ఏకీభవించాం. మంచిపొరుగవానిగా ఉండాలి. నిన్నువలె నీ పొరుగువాని ప్రేమించాలి.

## యెరుషలేము దారి

లూకా 19:28 క్రీస్తు ఎరికో, యెరుషలేము ప్రయాణము తూర్పు పడమరలుగా సాగిపోయే ప్రాముఖ్యమైన దారి పర్వతముల నధిగమించి పవిత్ర ప్రాంతాలను చేరేప్రాంతము. ఆ దారి అనేక వంకరులు మలుపులు తిరిగి దొంగలుదోచుకొనుటకు అనువుగా ఉంటుంది. దారిప్రక్కగా సత్రాలు నేటికి నిలిచిఉన్నాయి. ఆ నాటి ఉపమానంలో నీ పొరుగువాడెవడు? కథ వివరాలన్నీ రోడ్డు, సత్రము అన్న వివరంగా నేటికి అదే పరిస్థితులు స్థిరంగా ఉన్నాయి.

కీర్తనలు 23:5 గాడాంధకారపు లోయ కొండ దాని నీడ అంచు ఈ అనుభవం కల్గించింది. స్పష్టంగా నీడ ఉంది. మంచిసరమయుడు – సత్రము యీ ప్రాంతమే Valley of shadow

of death. లూకా 10:19 రోడ్డుప్రక్కన తగు వసతిలో గల సత్రాలు చిన్నవిగా ఉండి సదుపాయాలతో నిలిచింది.

## యూదా ఎడారిప్రాంతము

యెరికో ప్రాంతములో ఎడారిమయంగా ఉంటుంది. శోధన కొండప్రాంతము యూదయ పవిత్రక్షేత్రాలలో అరణ్యాలు యెడారుల పట్ల దేవుని వాగ్ధానము నెరవేరింది. నేడు కుత్రిమ నీటిపద్ధతులలో ఆ ఎడారిని సస్యశ్యామలము చేస్తున్నారు.

యెషయ 39:1-16 అరణ్యము ఎండిన భూమియు సంతోషించును. అడవి ఉల్లసించి కస్తూరి పుష్పమువలె పూయును. అరణ్యము అడవులలో పాములు, తేళ్ళు మరణము కరవు కన్పిస్తుంది. విశ్వాసి ఆత్మీయ లేమిలో ఉంటే పాముల మధ్య నివసించినట్లే యిట్టి లోతైన జీవితము ఆశీర్వదింపబడి శక్తితో సమృద్ధితో దేవుడే నింపుతాడు. లెబనోను సౌందర్యం దానికి కల్గుతుంది. లెబనోను గాలి దక్షణప్రాంతము నుండి వీచగా సీదారు వృక్షములనుండి వింతైన కమ్మని వాసనలు విస్తరిస్తాయి. అద్భుతవాసనలు దేవుని ప్రసన్నత సన్నిధిని జ్ఞాపకము చేస్తాయి. అరణ్యాలన్నీ సౌందర్యముతో సమృద్ధితో నింపగల ఆత్మీయ అనుభవం కల్గుతుంది. అని వివరణ.

కర్మెలు షారోనుల సొగసు దాని కుందును మన మరణతుల్యమైన అరణ్య జీవితాలు వాగ్దానవేశంగా మారగలవు. ఈ అద్భుతాల వివరాలనుబట్టి ప్రపంచ వ్యాప్తంగా సువార్తీకరణ జరుగుతుంది. ఎవరైతే క్రొత్త వాతావరణంతో క్రొత్త మేల్కొలుపులో నూతన దర్శనముతో నిలుస్తారో వారు ఆత్మాభిషేకము పొంది దేవుని ద్వారా అద్భుతాలు జరిగిస్తారు. యెషయా 35:5,6 గొప్ప క్రీస్తు సాక్షులుగా బలహీనులను బలపరుస్తారు. కుంటి గ్రుడ్డివారు అసాదారణశక్తితో స్వస్థతలు జరిగిస్తారు. కీర్తనలు 109:37 నిస్సత్తువతో తొట్రుపడువాడొకడును లేక అందరూ ఆరోగ్యంగా ఉంటారు. యెషయా 35:67 విశ్వాసి రెంటింపు ఆశీర్వాదాన్ని పొందుతారు. బలమైన రీతిగా నదులు ఊటలు ఉబుకుతాయి. పరిశుద్ధాత్మ కుమ్మరింపు పొంగిపొర్లు అనుభవం.

యోవేలు2:28 అరణ్యములో నీళ్ళు ఉబుకును.

అపొ. 2:11 ఎండమావులు మడుగులగును. ఎండిన భూమిలో నీటి బుగ్గలు పుట్టును. సర్వజనుల మీద నా ఆత్మను కుమ్మరించెదను. వాగ్ధానం నెరవేర్పు జరుగు రోజులలో ఉన్నాము.

యెషయా 35:7,8 నక్కలుండవు తుంగగడ్డి మేతయు పుట్టును సైతాను క్రియలను లయము చేసి రాజమార్గమేర్పడగా పరిశుద్ధత ఉండును. ద్వంద్వభావాలు గలవారు సరియగుదురు. యెషయా 35:9,10 విమోచించు వారుంటారు. మృగముల భయం ఉండదు. సాతాను శక్తులకు తావుండదు. దుఃఖము నిట్టూర్పు దూరగును. ఆనందగానాలు పరలోకానందముంటుంది. పరమకానాను యెరుషలేము సంఘము సిద్దపడి క్రీస్తు పవిత్రప్రాంతాలలో ఆరోహణమైన స్థలంలో తిరిగి రానైయున్న రోజులలో యీ అనుభవాలన్నీ భూమిపై జరుగుకాలమాసన్నమాయింది.



# Place of Skull

కపాల స్థలము. క్రీస్తు సిలువవేసిన స్థలాలకు సమీపంలో తనకై తొలిచిన గుహలో సమాధి క్రీస్తు కిచ్చాడు. ఆ ద్వారం రాయి దొర్లించి సిలువేసారు.

3 రోజుల తర్వాత ఖాళీ సమాధిని శిష్యులు చూచారు. ఆ సీలు చేసిన చిన్న లోహపు ముక్క స్థానం నేటికి నిలిచిఉంది.

He is not here for He is risen : ఆయన యిక్కడ లేడు, లేచియున్నాడు.

General Gardon అనే బ్రిటీష్‌సైనికుడు అతని విధ్యార్థులు

Garden Tomb assoater సమాధి తోట బృందము అనే స్థాపించారు.

జర్మన్లు స్థావరాన్ని వీళ్ళుకొన్నారు. బ్రిటిష్‌వారు ఎంతో భద్రతతో నిర్వహిస్తున్నారు.

ప్రార్ధన ఆరాధన స్థలంగా ఎందరో భక్తులు ఆరాధన జరుపుతారు. ప్రభువు భోజన సంస్కారాలు జరుగుటకు అనువుగా అనేక స్థలాలు కేటాయించారు.



**సిలోయం కోనేరు :**

యోహాను 9 అధ్యాయంలో క్రీస్తు చేసిన అద్భుతాలలో గ్రుడ్డివానిని బాగు చేయుటలో వాడిన పద్ధతి ఆశ్చర్యపర్చ గలదు. కండ్లకు ఉమ్మి వ్రాసి కోనేరులో కడుగు కొనమని ఆదేశించగా అట్లే చేసి చూపుపొందాడు. ఎట్లు స్వస్థత పొందావనగా యేసు అని సాక్ష్యమిచ్చాడు. 5 శతాబ్ధము AD లో అతిపెద్ద దేవాలయాన్ని యీ కోనేరు అంచున నిర్మించారు. కాని 614 AD లో అతిపెద్ద దేవాలయాన్ని యీ కోనేరు అంచున నిర్మించారు. కాని 614 AD లో పర్షియన్లు వినాశనము చేసారు.

## పవిత్ర క్షేత్రాల సందర్శన - రెండవ భాగము

## టర్కీ దేశ పర్యటన!

### విషయసూచిక


| | విషయసూచిక | పేజి నెం |
|---|---|---|
| 1. | టర్కీ యాత్ర | 129 |
| 2. | యోర్ధాను నది | 131 |
| 3. | పెర్గము | 133 |
| 4. | తుయతైర | 135 |
| 5. | లూదియా జ్ఞాపకాలు | 136 |
| 6. | సార్ధిస్ | 137 |
| 7. | ఎఫెసు | 138 |
| 8. | మరియ తల్లి నివాసం గూర్చి నిరూపణ | 141 |
| 9. | స్టేడియము | 143 |
| 10. | ఆర్తెమి దేవి మహాదేవి దేవాలయం | 144 |
| 11. | రక్త మార్గము ( వయా డోలరోసా) యేసు సిలువను మోసిన మార్గములోని 14 స్థలాలు | 148 |

# సంఘము !

సంఘము స్త్రీ దృశ్యము
స్త్రీ సంఘ సాదృశ్యము
ఒకనాడు సంఘ అదృశ్యము
ప్రభువు ప్రత్యక్షతలో అవశ్యము

సంఘము ఒక యంత్రాంగము
పెద్దలు, పరిచారకులు, సువార్తికులు
గల ఒక మహా సమూహము
అసమానతలు లేని సమాహారము

సంఘము దేవుని కార్యాలయము
స్తుతి, ప్రార్ధన, పరిచర్యల ఆలయము
సమృద్ధి, సంతోషాల నిలయము
ఇక సాతాను క్రియలు పూర్తిగా లయము

సంఘము దేవుని ద్రాక్షావనము
అందులోనే నాటబడ్డాము మనము
ఎదిగి ఫలించాలి అనుదినము
ప్రభువుకు అందించాలి సుభోజనము

సంఘము ఒక రాజసము
రమ్యమైన రమణీయమైన సామ్రాజ్యము
తెచ్చింది మనకు సాతాను నుండి స్వరాజ్యము
ఇక పనికిరాదు మన యిష్టారాజ్యము

సంఘము ఒక దారము
అన్ని జాతుల పూలను కట్టిన దారము
ప్రభువుపై వేయాలి మనము ప్రతి భారము
ఇక పడుతుంది సాతాను కంట్లో కారము

సంఘము క్రీస్తు శరీరము
లోకానికి మనకు ప్రతి వైరము
పలకాలి యేసే దేవుడని మనతరము
కొనసాగాలి మనసేవ తరతరము

....డా॥. పి. విల్సన్

# సప్త సంఘాల స్వరూపం సంక్షిప్తంగా...

| సంఘము | మంచి పనులు | చెడ్డ పనులు |
|---|---|---|
| ఎఫెసు | అబద్ధపు అపొస్తలుల్ని రానివ్వలేదు | మొదట్లో ఉన్న ప్రేమను వదిలేసింది |
| స్ముర్న | ప్రభువు కోసం శ్రమలను ఓపికతో భరించింది | లేవు |
| పెర్గము | ఆయనయందు స్థిరంగా నిలిచింది | తప్పుడు బోధలను అనుమతించింది |
| తుయతైర | ఎన్నో మంచి కార్యములు చేసింది | చెడుగు బోధించే ఒక స్త్రీని ఉండనిచ్చింది |
| సార్దీస్ | కొంతమందికి పరిశుద్ధామైన (పవిత్రమైన) జీవితాలున్నాయ్ | ఆధ్యాత్మికంగా చచ్చిన స్థితిలో ఉంది |
| ఫిలిదెల్ఫియ | శక్తి అంతంత మాత్రమే గాని, సువార్తకు ద్వారం తెరచి ఉంచింది | లేవు |
| లవొదికయ | లేవు | వారు వెచ్చగాను లేరు చల్లగాను లేరు. |




**టర్కీ యాత్ర :**

టర్కీ దేశము ఐరోపా తూర్పు భాగాన ఆసియా పడమటి చివర ప్రాంతాన ఉంది. 971 రోమన్లుంటారు. Rumeli అంటారు. రెండు ఖండాల నడుమ కట్టబడిన పట్టణం. అనిటోలియా (Anatolia) తూర్పు ఐరోపా వారిచే గ్రహింపబడింది. దక్షణంగా నల్లసముద్రం ఉంది. తూర్పున ఆర్మేనియా, జార్జియా, ఇరాన్ ఉన్నాయి దక్షణంగా ఇరాక్, ఉత్తరం తూర్పుకు నడుమ Bulgaria (బల్గెరియా) గ్రీసు దేశాలున్నాయి. టర్కీలో armara మర్మరా సముద్రముంది.

**మూడు రోజుల్లో ప్రకటనలోని ఏడు సంఘాల సందర్శన :**

టర్కీ దేశానికి వీసా సంపాదించాము. ఇశ్రాయేలు దేశానికి వీసా ప్రయత్నం సఫలమై మేము కలలుగన్న రోజు రానేవచ్చింది. 2006 సం॥ మే 22 తేదీ మధ్యాహ్నం J F కెనడీ విమానాశ్రయం నేను, నా భర్త సుందరరావుగారు చేరేసరికి తెలుగువారు ఆప్యాయంగా పలుకరించారు. ఎన్నడూ మాటలాడని నూతన వ్యక్తుల మధ్య క్రీస్తు ప్రేమ తప్ప మరే పరిచయం లేకపోయినా క్రీస్తు రక్తబంధాన్ని బట్టి 47 మందిని ఒక్క త్రాటితో కూర్చిన కదంబమాలగా పాస్టరుగారు విలువైన ప్రార్థనలో ప్రయాణ మెళకువలతో గేట్‌వన్ అనే అందమైన బ్యాడ్జీలు ధరించి మా సామన్లకు పసుపు రిబ్బను గేటువన్ బృందమనే గుర్తుతో కులాసాగా టర్కీ దేశానికి

తరలివెళ్ళాము. ఇజ్మీరు చేరాము. అతి సుందరమైన ఆకర్షణీయమైన Prince ప్రిన్స్ హోటల్ నివాసమేర్పరిచారు. స్లోమో ఏంజిల్ అనే పేరు అర్థము ఏంజల్ యిద్దరు గైడుల సహాయంతో ఆ ప్రాంతాలన్నీ సవరంగా పరిశీలనగా దర్శించాము.

కిరీటము పెట్టిన రాజకుమార్తెలు, కుమారులము రారాజు సైన్యము అధిపతి క్రీస్తు తన రాజ్యవారసుల్ని చేసి రాజులుగా, యాజక సమూహంగా చేస్తానన్న వాగ్ధానం స్వతంత్రించుకొని ఆ స్థానిక ప్రజల ఆతిధ్యాన్ని చిత్రవిచిత్ర ఆహార పదార్థాల రంగుల అమరికను చూస్తూ అత్యంత ఆనందభరితులమయ్యాము. 23 మే 2006 వేసవిలో ఆంధ్రప్రదేశ్‌లో వేడిమాత్రమే తెలుసు. డిల్లీ వేడిప్రాంతమంటారు. అంతకు మించి వేడిగా ఆ ప్రాంతంలో నడక కాస్త యిబ్బంది కల్గించినా క్రొత్త అద్భుత ప్రాంతాల సందర్శన అత్యంత ఆసక్తికరంగా, ప్రాచీన వాణిజ్య కేంద్రమైన స్ముర్న ప్రాంతం, రోమన్ల శిల్పా కళాప్రదర్శన అందమైన ప్రకృతి ఆహ్లాదాన్నిచ్చాయి.

24 మే 2006 ఉదయాన్నే సుష్టిగా అల్పాహారం పూర్తయిన వెంటనే పెర్గమన్ చేరాము. అది గొప్పవ్యాపార కేంద్రం. తుయతైర దానికి సమీపంగా ఉంది. ఆ ప్రాంతాలన్నీ ఊదారంగు పొడి వ్యాపారం గొప్పగా సాగే ప్రాంతం. ధనికులు వాడుపొడి ప్రాచుర్యాన్ని పొందింది. లూదియా యీ ప్రాంతీయ వనిత. లూదియ ఫిలిప్పి సంఘస్థాపకురాలు. పౌలు సువార్తకు ప్రతి స్పందన ఫలితమే. పౌలు సువార్తకు హృదయం తెరిచిన స్త్రీ లూదియ యీ ప్రాంతాలన్నీ పౌలు దర్శించి సువార్త చాటిన సంఘాలుగా నిలిచాయి.

ఈ ప్రాంతంలో మొదటి క్రైస్తవులు చిత్ర హింసలకు గురైన ప్రాంతాలివే. ఘనతవహించిన అక్రోపోలిస్, రాజ ద్వారాలగుండా పయనించాము. పౌలు వివరించిన అన్యదేవతా విగ్రహాల శిధిలాలున్నాయి. ప్రాముఖ్యమైన గ్రంధాలయం, ఆ గత వైభవాన్ని చాటు గంభీర ప్రదర్శన స్థలాలు రహదారులు, చూస్తూ ఆశ్చర్యపడ్డాము. ఆ తర్వాత Khisan కు పయనమయ్యాము. పెర్గమన్ విగ్రహారాధనలో రాజీపడు బలహీనత, సార్ధిస్ సంఘ లోపాలు తెల్పుటలో యోహాను వివరణ పాస్టరు సాయర్ గారు చదివి నేటి సంఘాలలో గల దుస్థితి వివరించారు.

యోహాను కాలంలో గల పురాతన చర్చిని దర్శించాము.

స్ముర్నలో శ్రమలను సహించిన అభినందన గల ప్రాంతంలో గల ప్రముఖ పాలికార్పు చర్చిని దర్శించి దాని ఔన్నత్యాన్ని బట్టి దేవుని ఘనపరచాము. శ్రమలో ధైర్యంగా మరణానికి అప్పగించుకున్న భక్తుని జీవితం ధన్యము. టర్కీలో ప్రముఖ చర్చిగా నిలిచింది. సార్ధిస్‌లో నాణెముల ఉనికి చెక్క ఆభరణాల ప్రాచుర్యం, అద్దకము రంగుల ప్రారంభమైన తపన కార్యక్రమాల ఉనికి గూర్చి వివరాలు.

పురాతన వస్తువుల సముదాయాన్ని చూచాము. ప్రముఖ క్రీడాశాలలను Gymnasium, సినగోగులు దర్శించాము. Byzantine బైజంటైన్ కాలము నాటి పెద్దచర్చి భవనాల్ని దర్శించి

దేవుని ఆరాధించాము. పౌలు అపొస్తలులు కార్యంలో సంచరించిన ప్రాంతాలలో అతిప్రాముఖ్యమైనది ఎఫెసి ప్రాంతం. మే 25 2006 తారీఖున గొప్ప రేవుపట్టణమైన వైభవంతో కూడిన ప్రతిభగల పట్టణాన్ని దర్శించాము.

అగోరా, అర్దమయి దేవాలయాన్ని దర్శించాము. పరిశుద్ధ యోహాను కొరకు కట్టబడిన పెద్ద గోడలలో శిధిలమైన భవనాలు యోహాను సమాధి, మరియ తల్లి నివాసం, సిలువలో క్రీస్తు అప్పగించిన బాధ్యత స్వీకరించిన యోహాను పరిచర్యను కొనియాడాము. యీ టర్కీ యాత్రలో అనుభవాలన్నీ ఏడు సంఘములకు యోహాను ద్వారా యివ్వబడిన సందేశాలు నేటి క్రైస్తవతరానికి మేల్కొలుపుగా ఉండాలనీ, యోహాను దర్శనము ప్రతి క్రైస్తవునికి, రెండవ రాకడలో ఎత్తబడు అనుభవం గలదై రమ్ము ప్రభువా అని ఆహ్వానించు రీతిగా నిలవాలని నా ఆకాంక్ష.

దర్శనము పరలోక ద్వారాలకు తలుపు వంటిది. తెరువబడినచో ఆశీర్వాదాలు పొందుకోగలము. పరిశుద్ధ యోహాను ప్రతివ్యక్తి నిరీక్షణతో ప్రకటన 1:10-20 సిద్ధపడే సంఘంగా ఉండాలి. విశ్వాసి ఆత్మీయ ఎదుగుదలకు దర్శనము ఊపిరి వంటిది. మోషే, అబ్రహాము,యాకోబు, యోసేపు, దానియేలు, పేతురు, పౌలు చివరకు యోహాను దర్శనములచే ఆశీర్వదించబడ్డారు. అపొ 10:9-16,31. దర్శనము ద్వారా పేతురు కొర్నేలు మేలుపొందారు. పౌలుకూడా దర్శనములనకు విధేయుడయ్యాడు. 1 దిన. 22:5. దర్శనము లేక ప్రజలు నశిస్తారని ఉంది. యోహాను వ్రాసిన వివరాలలో ఏడు సంఘాలకు వ్రాసిన వివరాలను గమనిస్తే

1. ఆత్మతో వెనుకకు జారిన స్థితి

2. విగ్రహారాధికులతో రాజీపడుట. అనగా పాపమును అసహ్యించుకొనకపోవుట.

3. దేవుని కార్యాల పట్ల ఆసక్తి లేకపోవుట అనగా తలుపు దగ్గర నిలిచి పిలుస్తున్న క్రీస్తు స్వరాన్ని అలక్ష్యము చేయుట క్రైస్తవుడెన్నడూ యీ మూడు విషయాల్లో అప్రమత్తతతో, క్రీస్తును ప్రేమించి సేవించుట ధన్యతగా భావించి కర్తవ్య నిర్వహణలో నమ్మకంగా నిలవాలి.

జయించు వానికిచ్చు ధన్యతలు, జీవ గ్రంధంలో పేరు, తెల్లని వస్త్రాలు రాతిపై చెక్కిన పేరు, జీవ కిరీటము బహుకరించుట ధన్యతలు. కాచుకొనియున్నవని గుర్తించి గురియొద్దకే ఓర్పుగా పరుగెత్తుటకు సిద్ధపడాలి. వెనుకబడిన స్థితికి యోనా మనకొక గొప్ప పాఠాన్ని బోధించ గలడు.



**యోర్ధాను నది :**

టర్కీలో మేము చూచిన ప్రధమ ప్రాంతం స్మిర్నను నేడు Izmir అని పిలుస్తున్నారు.. ప్రకటన 2:8-11 లో వివరంగా వ్రాయబడింది. మొదటివాడు, కడపటివాడు, మృతుడై తిరిగి బ్రతికిన వాడు చెప్పు సంగతులు యోహాను సువార్త ఆదియందు వాక్యముంది. అది శరీరధారిగా మన మధ్యనివసించిన దేవుడని క్రీస్తు రొమ్మున ఆనుకొన్న ప్రియమైన శిష్యుడు వ్రాసిన వివరాలలో




# ఎఫెసు సంఘం

## (ప్రేమ కోల్పోయిన సంఘం)

## (The Suffering Church)

**ప్రకనటన 2:1-79**

"ఎఫిమి" అనుధాతువు నుండి ఎఫెసు అనుమాట వచ్చింది. ఎఫెసు అనగా వదలబడినది అని అర్థము. ఈ సంఘలము క్రీ.శ. 70 నుంచి 120 వరకు. ఎఫెసు ఆసియాలోని ముఖ్యనగరము, ఈ నగరానికి మాయబజార్ అనే పేరుంది. గొప్ప వ్యాపార కేంద్రము. ఆసియాకే వెలుగులాంటిదని పండితుల అభిప్రాయం. ప్రపంచంలోని 7 వింతలలో ఒకటైన డయానా ఆలయం ఇక్కడే వుంది. ఇది మిక్కిలి పెద్ద కట్టడం. 560 అడుగులు ఎత్తుగల శిల్పం. ఈ ఆలయంలో 100 స్తంభాలున్నాయని వినికిడి. ఈ దేవత సంతానోత్పత్తికి మూలం అని వారి నమ్మకం.

ఈ సంఘ స్థాపకుడు బాప్తిస్మమిచ్చు యోహాను శిష్యుడైన అపొల్లో అని అపొస్తలుల కార్యములు 18:24ను బట్టి గ్రహించవచ్చు. పౌలు మిలేతునుండి ఎఫెసుకు వర్తమానము




పంపి సంఘపెద్దల్ని హెచ్చరించాడు. 31/2 సంవత్సరాలు వీరిమధ్య పనిచేశాడు (అపొ.కా. 20:17). నేను వెళ్ళిపోయిన తరువాత మీలో నుండి క్రూరమైన తోడేళ్ళు బయలురేరునని బోధించాడు (అపొ.కా. 20:29,30).

# స్ముర్న సంఘం

### (శ్రమ పొందుచున్న సంఘం)

## (The Suffering Church)

### ప్రకటన 2:8-11

స్ముర్న అంటే "బోళము" అని అర్థం. యాజకులు, ప్రధాన యాజకులు. ప్రత్యక్షపు గుడారసేవకు వాడే ప్రతిష్ఠాభిషేకతైలమును (నిర్గమ 2:11, మార్కు 15:23, యోహాను 19:39) వాడినట్లు చూడగలం. బోళం శ్రమను, విచారాన్ని సూచిస్తుంది. ఈ సంఘకాలము క్రీ.శ. 120-132 వరకు. ఈ పట్టణం చిన్నాసియాకు పశ్చిమాన ఉంది. ఆసియాకు ఘనత తెచ్చిన సంఘం యిది. ఇది జలసంధి ప్రక్కన ఉంది. వ్యాపారానికి అనుకూలమైనదైనందువల్ల

జనసమ్మర్ధత గల పట్టణంగా ప్రఖ్యాతి చెందింది. క్రీ.పూ. 627లో లిడియా వారిచేత నాశనం చేయబడింది. యించుమించు 400 సం.లు శిథిలావస్థలోనే ఉంది. గ్రీకు మహారాజు అలెగ్జాండరు ఈ పట్టణ నిర్మాణానికి పూనుకున్నాడు గాని అతని మరణం తర్వాతనే పునర్నిర్మాణం గావించబడింది. సైన్సు, వైద్యకళాశాలలు ఇక్కడ ఉన్నాయి. ఇది కొంతకాలానికి రోమా ప్రభుత్వ ఏలుబడిలోకి వచ్చింది. అందువల్ల రోమా సార్వభౌమాధికార ఆరాధన మందిరము నొకదాన్ని నిర్మించారు. ఈ కాలములోనే క్రైస్తవ సంఘం స్థాపించబడింది. ఈ పట్టణంలోని జనసంఖ్యలో 1/3 వంతు క్రైస్తవులేనని చరిత్రకారులు వివరిస్తున్నారు.

స్ముర్న గురించి వ్రాస్తూ

1. నీ శ్రమను ఎరుగుదును అన్నాడు.

2. సాతాను సమాజపువారివల్ల దూషణ ఎరుగుదును. పొందబోవు శ్రమలకు భయపడరాదు. అపవాది చెరలో వేయాలని చూస్తున్నాడు. నమ్మకంగా ఉంటే జీవకిరీటమిస్తాను. రెండవ మరణంవల్ల ఏ హాని చెందదు, జయించువానికి ఉండాలన్న హెచ్చరికను అక్షరాలపాటించిన గొప్ప విశ్వాసయోధుడే పాలికార్పు భక్తుడు. ఆ దినాల్లో యోహాను భక్తుడు బ్రతికి ఉన్నాడు. ప్రజలంత సీజరును ఆరాధించి మ్రొక్కేవారు శ్రమలపాలైన క్రైస్తవులతో పాలికార్ప్ గారు ప్రథములు.

మొదటి బిషప్పుగా జీవించారు. వారి వయస్సు 86 సం॥రాలు క్రీస్తును వెంబడించుటలో నమ్మకంగా ఉంటూ సీజరును మ్రొక్కలేదనే పంతముతో బ్రతికిన వ్యక్తిని, కాల్చి చంపారు. క్రీస్తును సేవించక సీజరును సేవించమన్నారు 86 సం॥రాలు సేవించిన నా ప్రభువు నన్నెప్పుడు చేయివిడువలేదు. నా తండ్రిని నేను ఎందుకు కాదనగలను? తన విశ్వాసాన్ని వదలిపెట్టలేదు. ఒత్తిడి చేసినవారితో రాజీపడలేదు. క్రీస్తుకొరకు హతసాక్షిగా మరణించుటను బట్టి చిరస్మరణీయుడయ్యాడు. క్రీ.శ. 1600 సం॥లో పెద్ద భూకంపాలు ఆ ప్రాంతాన్ని చిన్నాభిన్నం చేశాయి.

1724 సం॥లో కాల్చబడింది. ఎన్నో ప్రాంతాలు పాడుబడ్డాయి. యీ గొప్ప హతసాక్షి జ్ఞాపకచిహ్నంగా నిర్మించిన సంఘం మాత్రం. చెక్కుచెదరలేదు. గొప్ప చరిత్రగల యీ ప్రాంతాన్ని దర్శించే నిమిత్తము ప్రపంచవ్యాప్తంగా యాత్రికులు విచ్చేస్తారు. వేడుకలు జరుగుతాయి. 10 సం॥ పైగా దీర్ఘ వ్యాదులుగల వారు యీ ప్రాంతంలో నీటి బుగ్గల వేడినీటి స్నానంలో వ్యాధులు నివారణకై విదేశీయులు విచ్చేస్తారు. స్ముర్న ప్రాంతంలో శ్రమలు కల్గిన విశ్వాసులెందరినో ఎరుగుదును. ధైర్యంగా ఉండు జయించు అని ప్రభువు చెప్పిన అభయ వాక్కులు నేటికి నాకు



నీకు వర్తిస్తాయి.

**పెర్గము :**

ప్రకటన 2:12–17. యోహాను సందేశంలో క్రీస్తును సంబోధించిన మాటలు అర్థవంతమైనవే. వాడియైన రెండంచుల ఖడ్గముగలవాడు చెప్పుసంగతులు. దైవవాక్యము రెండంచుల ఖడ్గమని ఉంది. ప్రతి అనుభంలో వాక్యమే పాదాలకు దీపము. సర్వాంగ కవచములో వాక్యమనే ఖడ్గంతో దురాత్మ సమూహంతో పోరాడాలి. ఖడ్గం కావాలి. యివన్నీ స్మరించగల్గాను. నిజంగానే పెర్గంలో దేవతా బలిపీఠ శిధిలాలు కోకొల్లలు. జీయస్ దేవుళ్ళ చరిత్ర అదే నా దేవతల చరిత్రతో నిండివుంది. స్మూర్న టర్కీలో 3వ పెద్ద పట్టణము అందమైన సువిశాలమైన విమానాశ్రయం నేడు Izmir అంటారు.

మెబిలియా షోరూము చాలా పేరుగలది. మధ్యధరా సముద్రపు ఒడ్డు ప్రాంతానికి మధ్య భాగంగా స్మూర్న పట్టణం పైభాగంలో నిలిచింది. ఒకవైపు రిపబ్లిక్ టర్కీని సూచించు చిహ్నాలున్నాయి. పెద్ద సరస్సు, ఆంగ్లికను చర్చి గ్రీకు దేవాలయంలో మన కాలం నాటి కట్టడ శిధిలాలున్నాయి. పెర్గము ప్రత్యేకత అలగ్జాండరు కాలములో మిలటరీకి ప్రాధాన్యతగల ప్రాంతము. ప్రకటన 2:12., 14 పెర్గమన్, దేవతా విగ్రహాలధికముగాన్ను సాతాను సింహాసనమున్న స్థలంలో విశ్వాసి మనుగడ ఎంతో క్లిష్టమైన అనుభవమే క్రీస్తుకు తెలుసు.

నిలిస్తే ఖడ్గబారి తప్పించుకోగలము. నిలకడగా నిలిస్తే మరుగైనమన్నా భుజించుటే కాదు తెల్లని రాయి, ఆ రాయిపై క్రొత్తపేరు పరలోక వారసత్వం ఉందని ధైర్యవాక్కులు చెప్తున్న బోధ పాస్టరు సాయరుగారు హెచ్చరికలు హృదయంలో పదిలంగా దాచుకో గల్గాను.

**టర్కీ పరిచయము :**

టర్కీలో గ్రీకువారి శిధిలాలు రోమన్‌ల (ఇటలీ) లో కంటే అధికంగా కన్పిస్తాయి. కప్పదొకియా అగ్ని పర్వతము వారి సన్యాస జీవితము టర్కీలోనే ఆరంభించారు. పౌలు యీ ప్రాంతాలన్నింటిలో సువార్త బోధించారు. మిని ఇశ్రాయేలుగా 20% యూదులు నివాసా లున్నాయి. యూదుల 200 సం॥ చరిత్రగలది. యూదులు క్రైస్తవవులు కలిసి జీవించారు. 4 వ శతాబ్దపు సమాధులు కనుగొన్నారు. టర్కీ చరిత్ర, సంస్కృతి, వాతావరణము బైబిలు నాటి రోజుల్ని జ్ఞప్తికి తెస్తుంది. హిత్తీయులను టర్కీ వారంటారు. పౌలయితే తార్సు వాడనగా టర్కీ దేశస్తుడు. ఆఫ్రికా పక్షులు వలస వస్తాయి. పెర్గెము యిది ప్రాముఖ్యమైన ఆరోగ్యస్థానము హెలినిస్టిక్, రోమన్లకు నివాసస్థలము ఈ పేరు పెర్గమోస్ నుండి వచ్చింది. టెలిపాస్ అనే వ్యక్తి హెరికల్స్ కుమారుడు. ఏలియస్ అనే ఆమె తెగియా రాజు కుమార్తె.

బెర్లిన్ పెర్గమన్ మ్యూజియం చాలా ప్రసిద్ధి గాంచింది. పురాతన వస్తు ప్రదర్శన శాలలో నాటి చరిత్రాధారాలన్నీ వివరాలతో సేకరించి పొందుపరిచారు. యీ వివరాలను బట్టి యోహానులో దేవుని సందేశం సుస్పష్టంగా వీరి మధ్య విగ్రహారాధన జ్ఞాపకాలు, రాజీపడు పద్ధతి నికోలాయితుల బోధ అనగా Evil is there where Satan turn is there అనగా God of war they are Faithful in davenes turough false teacher సాతానుకు సంబంధించిన తప్పుడు బోధలతో ఉన్నారు. రకరకాల పండ్లు ఒలీవ చెట్లు కన్పిస్తాయి నేలనుండి 1000 అడుగుల ఎత్తులో యిండ్లు కట్టబడి ఉన్నాయి. లోయలో పంటలుపండిస్తున్నారు. God of heating పాముగుర్తు ఉంచుతారెందకు? మోషేకాలంలో ఎత్తబడిన యిత్తడి సర్పం చూచిన వారు రక్షింపబడుట పాము కుబుసమును పై పొర వదలి నూతన చర్మాన్ని పొంది ఆరోగ్యం పొందుట. అందుకే సాతానును ఆరాధిస్తారు. సాతానును పూజించే అవసరతలేదు. కానీ విగ్రహారాధన పై మక్కువ కొన్ని చర్చి ఆవరణాన్ని చూచాము. గతకాలం నాటి ప్రవచన సారం ప్రకారం అదే సంఘాలు నేడు లేవు. సంఘమనగా ప్రజల సముదాయమే. నేడు మన సంఘాలు పెర్గములోవలె చెడుకు రాజీపడేవారిగా ఉన్నామా?

**తుయతైర :**

యోహాను ప్రతి సంఘంగూర్చి వివరాలు తెల్పు సమయంలో చెప్పిన ప్రతిమాట అర్ధవంతమై స్తుతించి ఆరాధించే సమయంలో వాడదగిన విలువైన సంబోధన నందిస్తాయి. అగ్నివంటి కన్నులు, అపరంజిని పోలిన పాదములు చూచిన యోహాను ధన్యుడు. నేను నిన్ను గర్భంలో పిండంగా ఉన్నప్పుడే ఎరుగుదును. నీవు ఏ స్థితినుండి లేచి సాక్షిగా ఉండాలని ఆశిస్తున్నావో అది నాకు తెలుసు. నీవేస్థితిలో జయించలేక అసహాయుడవయ్యావో తెలుసు. యివన్నీ అర్ధవంతంగా తెల్పు క్రీస్తు భావాలే.

నీ మొదటి క్రియలకన్న కడపటి క్రియలు మరి ఎక్కువైనవి. యెజెబెలు చేయు పనులు జారత్వము, విగ్రహములకు బలియిచ్చినది తినుట సమయము యిచ్చిననూ మారుమనస్సు అనుభవం లేదు. సరిచేసికోకపోతే శ్రమలు, దాని పిల్లలు చంపబడతారు. ప్రతి క్రియలకు ప్రతిఫలమిస్తు అంతరీంద్రియమును పరీక్షించే దేవుడను. నీకు కలిగి ఉన్న దాన్ని గట్టిగా పట్టుకో. జయించువారికి జనులపై అధికారం, యినుపదండంతో ఏలుట.

జయిస్తే వేకువ చుక్కనిస్తానన్న వాగ్దానం తుయతైర శిధిలాల ఆరంభములో Akhisav అనే బోర్డుపై ఎన్నోవివరాలు వ్రాయబడియున్నాయి. దీని అర్ధము కల్తీ విశ్వాసము రానియ్యకుడి. సత్యం నుండి తొలగిపోరాదు. లోకంతో రాజీపడరాదు. పవిత్రత పరిశుద్ధత కల్గి ఉండాలి. బైబిలు సత్యాలకు, వేదాలకు ఆధ్యాత్మికత ప్రత్యేకము 2-6 శతాబ్ధపు బెజిలికా ఇక్కడ పురాతన కట్టడము భూగర్భంలో దాగివుంది. ఆర్కిటిక్ డిజైనులను బట్టి తూర్పు వైపున కట్టబడిన గొప్ప దేవాలయాలన్నింటిని బెసిలికా అంటారు. యూదులారాధించే సినగోగులన్నీ యెరుషలేము తట్టు చూచే రీతిగా నిర్మిస్తారు.

**లూదియాను గూర్చిన కొన్ని జ్ఞాపకాలు :**

ఊదారంగు వస్త్రం క్రీస్తుకు తొడిగారు. రాజులు వాడే ఊదారంగని హేళనగా తొడిగారు. ఆ రోజుల్లో స్త్రీలు వ్యాపారాలు చేస్తూ దేవుని సహవాసానికై దూరప్రాంతాలు ప్రయాణం చేయగల ఆసక్తి చూపిన లూదియ తుయతైర నివాసి. దేవుని సేవార్ధం పౌలును గౌరవించి సువార్తను స్వీకరించి పౌలుతోపాటు భక్తులకు ఆతిధ్యమిచ్చిన సాహస వనిత. ఫిలిప్పీ సంఘువ్యవస్థాపకురాలు.

మాసిదోనియా ముఖ్యపట్టణం ఫిలిప్పి. రోమా వారుండేవారు. నదీతీరానికి పౌలు వచ్చాడు. ఫిలిప్పి ప్రధాన నగరమే కాక ఏనియన్ ఆర్కిటిక్ సముద్రాల మధ్య ఈ నగరము వర్తక కేంద్రంగా వర్ధిల్లింది. వివేకవతి, ఆలోచన ఆశయాలు గలది చురుకైనది భక్తిగలది. దైవకార్యాలకై

వ్యాపారంకన్న ప్రాధాన్యతనిచ్చిన స్త్రీ. ప్రతిస్త్రీ లూదియా వలె క్రీస్తు కొరకు భక్తులను గౌరవించుటలో అనుకరించాలని చిరస్మరణీయమైన సేవలు చేసిన లూదియ ఆదర్శ మహిళ. అపొ 16:7-10. పౌలు దేవుని చిత్తంలో ఉండేవాడు ఒకనాటి దైవదర్శనం మేరకు ఆ ప్రాంతం చేరాడు. బెతూనియా వెళ్ళే స్వంతప్రయత్నానికి స్వస్థిచెప్పాడు. పౌలు నిర్ణయం లూదియ హృదయాన్ని దేవుడు తెరిచే ఏర్పాటులో ఉన్నాడు. కొన్ని సంఘటనలు మన అనుభవజ్ఞానం కోసం పొందుపర్చారని ఈ ప్రాంతంలో లూదియ అనుభవ జ్ఞాపకాలతో మనస్సు ఆనందపడింది.

క్రీస్తులో విశ్వాసం ద్వారా రక్షణ నిత్యజీవం, నూతన దృక్పదం లభిస్తాయని విని సంపూర్ణ హృదయంలో పౌలు బోధలనంగీకరించింది. మానవ హృదయంలో దేవుని కొరక ఖాళీస్థలము సృషించాడనీ దేవుడే ఒక భక్తునిమాటను బట్టి లూదియ హృదయాన్ని తెరచి లోతైన ఆత్మీయ అనుభవాన్నాశించి, దైవాన్ని చేర్చుకుంది. దేవుని జ్ఞానం సహజాతీతమైంది. 1 పేతురు 1:23. దేవుని వాక్యమనే విత్తనము ఆమె హృదయమనె భూమిపై పడి నూతన జీవితం మొలిచింది. వ్యక్తిగత విశ్వాసం ప్రబలింది. విలువైన ఆత్మల జాలరిగా మారింది. తనలో ప్రజ్వరిల్లిన కాంతి దీపంలో తోటివారికి సాక్ష్యమివ్వాలని తపించింది.

# సార్ధిస్ - మృత సంఘం

### ప్రకనటన 3:1-6

స్టాలిన్ అనే పాటనుండి సార్దిస్ వచ్చింది. దీని అర్ధము సంస్కరణ. ఉద్ధరణలం అంటారు. సంఘకాలం 15 20 - 1750. లిడియా రాజ్యంలో ఉంది. స్మూర్నకు తూర్పున 50 మైళ్ళ దూరంలో ఉంది.

హెర్మస్ ( పర్వత పక్తులలో త్మోలస్ శిఖరము 1500 అడుగు ఎత్తుగ ఉంది. నగర తయారీలో ఫలవృక్షలకు వస్త్ర పరిశ్రమకు నిలయం. ప్రాచీన ప్రపంచంలో గొప్ప నగరం. 17 శతాబ్ధం భూకనంపానికి గుర్తించి పునరుద్దీకరించారు. సార్ట్ అనే గ్రమం మాత్రం నిలిచింది. అనేకుల పరిశోధికుల ఫలితంగా ఆనాటి గోడలు నాణాలు జాడీలు, దీపస్తంభాలు వ్రాతలు, వ్యాయామశాల, సమాజమందిరము 270+60 అడుగగలది కనుగొన్నారు.

సార్థిస్ లోపము ఏదనగా విశ్వాసమునకు తగిన క్రియలు లోపించుట ఆధ్యాత్మిక వ్యాయామ లోపం. నిర్జీవ కార్యక్రమాలు గలది. ఎఫెసి 5:14. నిద్రించక మేల్కొలుపు సందేశం స్వీకరించాలి. సామెతలు 31:6 సహోదరులుగా ఉండాలి. హెబ్రీ 2:10 పరిపూర్ణులుగా నిలవలనే హెచ్చరిక. మార్కు 13:36 మెళకువగా ఉండాలి. చావనైయున్న వారిని బలపర్చాలి. మారు మనస్సు హెచ్చరిక ఉంది. తెల్లవస్త్రాలు ధరించాలని హెచ్చరిక పరిశుద్ధత కల్గిఉండాలి.

**సార్డిస్ :**

ఎఫెసి సంఘానికి వ్రాస్తూ ఏడు నక్షత్రాలు ఏడు దీపాలు పట్టుకున్నవాడు. ఏడు నక్షత్రాలు ఏడు ఆత్మలు గలవాడు అన్నాడు. ఏడునక్షత్రాలు ఏడు సంఘాలనీ, అంటే సర్వ మానవాళి, ఏడు సంఘములో నున్న అనుభవంలో ఉన్నారని భావము. సార్డిస్, తుయతైర ప్రాంతాలు ఒకే రీతిగా కన్పించాయి. ఎన్నో ప్రాచీన వస్తు ప్రదర్శన ప్రాంతాలు త్రవ్వకాల్లో వెలువడిన సత్యాలు దేవతా విగ్రహాల శిధిలాలు, షాపింగు సెంటర్లు, భవనాలు పాత క్రొత్తవి కలబోసి టర్కీ ప్రాంతాలన్నీ ఒకే పద్ధతిలో కన్పించాయి.


దేవుని దృష్టిలో సార్డీస్ గూర్చి సూటిగా చెప్పిన మాటలు నేటి క్రైస్తవ కుటుంబాలు సంఘాల స్థితిని ఎత్తి చూపిస్తుంది. క్రమమైన సంఘారాధనలు, సండేస్కూలు స్త్రీల కార్యక్రమాలు బైబిలు స్టడీలు తప్పవు అయినా జీవించుచున్నట్లుండి దైవ శక్తిని ఆశ్రయించని ఉజ్జీవంతో నిరుత్సాహ క్రైస్తవులుగా నిన్ను వారితో “నీ క్రియలు నేనెరుగుదును. జీవించుచున్న పేరున్నది నీవు మృతుడవే నీ క్రియలు సంపూర్ణంగా లేవు. జాగరూకత కల్గి ఉండు. చావనైయున్న వారిని బలపరచి స్థిరపరచు. నీవు పొందిన భక్తి యితరులకు పంచు కొందరు పవిత్రంగానె ఉంటున్నారు. తెల్లని వస్త్రమిచ్చి నాతో సంచరిస్తారు. జీవగ్రంధంలో పేరు తుడుపను దూతల యెదుట, తండ్రియెదుట నా వారని ఒప్పుకుంటాను. ఎంత ధన్యత! ప్రతి జీవికి పరలోక రాజ్యవారసత్వంతోపాటు ఎన్నో విలువైన బహుమానాలు దాచిన అనుభవం నాకున్నదా? ఎలా అగ్నిజ్వాలలా క్రీస్తు ప్రేమతో మండే అనుభవం నాలో ఉందా? ఎలా యితరులతో నా సాక్ష్యం పంచుకోగలను?

సార్డిస్ సంఘంతో మాట్లాడిన అభయవాక్కులు నాకు వర్తించేదెలా ప్రభూ, నన్ను సిద్ధపరచు. సిదెద్దలలో నూనె యిమ్ము ప్రభూ, వెలిగెదన్ ప్రభూ, ఆత్మ జాలరిగా చేయి ప్రభూ, జీవించు చున్నాడు యేసు ప్రభూ, నా హృదయంలో నున్నాడు. మృతుడను కాను సజీవుడనే, నీకు ప్రతిచోట సాక్షిగా, నీ ప్రేమ తొందర చేయు విశ్వాసిగా మలుచు ప్రభూ. ఫిలదెల్ఫియా లవొదికయ సంఘాల ప్రాంతాలు దర్శించడానికి సమయం లేనందున ఎఫెసి పెద్ద సంఘముగా పేరున్న ప్రాంతమైనందున మూడవ రోజంతా వివిధ ప్రాంతాలను దర్శించి ప్రాముఖ్యమైన సంగతులను సేకరించాము. శారీరక ఆత్మీయ ఆహారాల సమృద్ధితో ఆలరించిన ప్రభువు కృపకై రాత్రి పడకలపై చేరి హృదయపూర్వకంగా కృతజ్ఞత చెల్లిస్తూ ఆరాధించాము. ప్రకటన గ్రంధంలో మొదట సంభోదించిన సంఘము చాల ప్రాముఖ్యమైనది. సుపరిచితమైనది.

**ఎఫెసు :**

ప్రకటన 1:11,2:2-7 ఎఫెసులోనున్న సంఘ దూతకు వ్రాయుము. ఎఫెసియులకు

# తుయతైరలో నేటికి నిలిచివున్న ఓ పురాతన దేవాలయ కట్టడం




అపొస్తలుడైన పౌలు దేవుని చిత్తానికి లోబడి జీవించే గొప్ప భక్తుడు అందు పరిశుద్ధులైన విశ్వాసులని సంభోదించాడు. ఎఫెసి 1:9, 1:14,17. దేవుని దయాసంకల్పం, తనచిత్తమును బట్టి కృప విస్తరింపజేసినట్లును మనలను ఏర్పరచుకొని ఆత్మచే ముద్రించి, మనోనేత్రాలు వెలిగించారని విజ్ఞాపన ప్రార్ధనలు చేస్తన్నానని స్పష్టం చేసాడు. ఎఫెసి 2:8, 2:20. అపరాధములచే చచ్చినవారమైన మనలను బ్రతికించారు. యీ రక్షణ కేవలం దేవుని వరమే అని స్పష్టీకరించారు. దేవునికి సమీపస్తులమన్నారు. మూలరాయిపై కట్టబడ్డామన్నారు.

ఎఫెసి అంతా దేవాలయాల శిధిలాలే భయంకర విగ్రహారాధన ప్రాంతాలను చూచాము. పరిశుద్ధమైన దేవాలయంగా దేవుని నివాస స్థలాంగా మన ముండాలని స్పష్టంగా గ్రహించుటకు ఆ ప్రాంతాలన్నీ గమనిస్తూ వాక్యాన్ని మననం చేసుకున్నాను. ఎఫెసి 4:13. మా బృందంలో విశ్వాసులను గమనిస్తే కొందరు పరిచర్య చేయువారు, కొందరు ఆర్ధిక సహాయం చేయువారు, కొందరు ప్రసంగీకులు, కొందరు వ్యక్తిగత సేవ చేయువారని గమనించారు. కొందరు ఆప్యాయంగా నవ్వుతూ రోజూ పలకరిస్తూ ఆదరణ చూపేవారు. కొందరిని కాపరులు గాను, ఉపదేశకులగాను నియమించెను. ఆ వాక్యం అర్ధం నేను, నా బృంధం మేమంతా చిత్త వృత్తియందు నూతన పర్చబడి నీతియు యదార్ధభక్తి కల్గి ఉండాలని నవీన స్వభావం ధరించాలని మరొక సారి మా జీవితాలను పునరుద్దీకరించాము. ఎఫెసి 5:8,15




పూర్వమందు చీకటియై యుండి వెలుగుగా, సాక్షులుగా ఉండాలని ఏమి చూచామో, గ్రహించామో ఆ విషయాలన్నీ దినములు సద్వినియోగపర్చుకోవాలని దృఢ నిశ్చయం చేసుకోగల్గాను. వాక్యభాగం జ్ఞాపకం చేసికోగల్గాము. అవివేకంగా ఉండగ ఆత్మపూర్ణులై గొంతెత్తి హృదయంతో ఆత్మీయ పాటలు పాడి హెచ్చరించుకోవాలని ప్రయాణించేదారిలో ఆవాక్యాధారంగా దేవునికి హృదయమంతటితో స్తుతించగల్గాము.

అపొ. 19:15. యేసుతో ఠీవిగా పోదమా వంటి అనేక పాటలు 12 మంది తెలుగువారంతా గొంతెత్తి తరచుగా పాడేవారం. అమెరికా వారంతా, happy group అంటూ మా నవ్వులు పాటలను పొగిడేవారు.

ఎఫెసు దయ్యాల నిలయం, మాంత్రికులు, దేమేత్రి అనే కంసాలి అర్తిమి దేవికి వెండి గుళ్ళను చేసేవాడు. ఎఫెసియులు పట్టణము అర్తిమి దేవికి ద్యూపతి యొద్ద నుండి పడిన మూర్తికి పాలకురాలైయున్నదని తెలియని వాడెవడు? అపొ19:17. ఎఫెసిలో కాపురమున్న యూదులు గ్రీకువారికి భయం కల్గింది. అపొ19:27.ఆసియా అంతటియందును, భూలోకమందును పూజింపబడుచున్న గొప్పతనము తొలగి పోవునని భయము తోచుచున్నది.నిజంగా బైబిలు గ్రంధములో క్రొత్త నిబంధన సువార్తలు తర్వాత ప్రముఖ వ్యక్తి



పౌలు వ్రాసిన ఉత్తరాలు ఎక్కువ భాగం కాగా, ఎన్నో విలువైన క్రైస్తవ జీవిత మెళుకువలన్నీ పొందుపర్చిన గొప్ప భక్తుని అనుభవంతో ఎఫెసి ప్రాంతంలో నాటక శాలలో పరుగెత్తుట, ఆ టర్కీవారి పరిచర్యలో గొప్ప ప్రమాణాలు, ప్రమాదాలు, ఆకలిదప్పుల అనుభవాలు నేనైతే అర్తిమీ దేవినిగూర్చి, నాటకశాల అనుభవాల గూర్చి జ్ఞాపకంగా చదవలేదు. ఎన్నో దైవ వాక్యాలు మనస్సులో స్థిరంగా లేవని గుర్తించాను. బైబిలు వాక్యాలు ఎప్పుడూ హృదయ పూర్తిగా జ్ఞాపకము చేసికోలేదు. మా టర్కీ దేశ యాత్రలో ఎఫెస్సి ప్రముఖ పాత్ర వహించగా అర్తిమీదేవి ప్రపంచ వింతలలో ఒకటి కాగా, వింతగా ఆ ప్రాంతాన్ని దర్శిస్తూ పౌలు జీవితానుభవాల్ని మననము చేసికోగల్గాము.

పత్రికలన్నింటిలో కుటుంబపరంగా యివ్వబడిన విలువైన సందేశాలన్నీ ఎఫెస్సీ పత్రిక 6వ అధ్యాయంలో సుస్పష్టంగా లిఖించిన పౌలు భక్తుడు చిరస్మరణీయుడు. 6:1 పిల్లలారా విధేయులై ఉండాలి. 5:22,25. దాసులారా పని బాధ్యతగా చేస్తూ విధేయులై యుండుడి. స్త్రీలారా లోబడండి. పురుషులారా భార్యలను ప్రేమించండి. ముందుగా స్త్రీలనే హెచ్చరించాడు. నాకది సందేశంగా భావించాను. 6:10. సరిగా పూర్తిగా లోబడియున్నానా?

**ఎఫెసి పట్టణము :**

ఏడు నక్షత్రాలు కుడిచేతిని పట్టుకొని ఏడుదీపాలమధ్య సంచరించు వాడు చెప్పు సంగతులేవనగా అని సంబోధించాడు. సార్థిస్‌తో కూడా ఏడు మాటలాడారు. ప్రతి సంఘంలో మాట్లాడినప్పుడు ప్రత్యేకత ఏమనగా నీ క్రియలు, కష్టం ఎరుగుదును నిజంగా మనలను మన స్వకీయులు సరిగ్గ ఎరుగలేరు. భర్త లేక భార్య బిడ్డలు మన ఆశయాలు, ఆలోచనలు, మన హృదయాంతరంగ భావాలు మన సృష్టికర్తకు కాక మరెవ్వరికీ తెలియదు.

ఎఫెస్సీయులపట్ల దేవునికి సదభిప్రాయముంది. ఎంతో దుష్టమనస్సుగల విగ్రహారాధికు లుండేవారని మేము చూచిన శిథిలాల భాగమే సాక్ష్యము. దుష్టులను సహింపవలెనని ఎవరు అబద్ధీకులో గ్రహించే అవగాహన గలవారనీ, సహనంతో నా నామాన్ని గూర్చి అలయక సేవ చేసేవారనీ ప్రశంసించారు. అయితే సూటిగా లోపాల్ని గూర్చి వివరించారు. మొదటి ప్రేమను వదలేసావు. ఎక్కడ పడ్డావో తిరిగి లేచి మొదటి ప్రేమతో మంచి క్రియలు చేయాలి. లేకపోతే దీపస్థంభం తీసివేస్తాను. జయించే వానికి జీవవృక్షఫలాలు భుజించే అవకాశమిస్తాను. ఎఫెసి ప్రాంతాలలో సంచరిస్తూ వీరితో ప్రభువు చెప్పిన సందేశాన్ని పాస్టరుగారు మా బృందానికి సుస్పష్టంగా బైబిలు పాఠ్యభాగాన్ని చదివి వివరించేవారు.

**క్రీస్తు కాలంనుండి ఎఫెసి పట్టణం :**

రోమన్లు క్రీస్తును సిలువకు అప్పగించారు. వారి మతాన్ని సంరక్షించుకోదలచి క్రైస్తవ మతాన్ని క్రీస్తు అనుచరులను ద్వేషించి హింసించసాగారు. సిలువలో క్రీస్తు మరియ ఇదిగో నీ తల్లి అని ఆఖరి మాటగా ఆదేశాన్ని స్వీకరించి మరియతల్లితో కలిసి ఎఫెసి చేరాడు. వారిద్దరి ఉనికిలో ప్రపంచ వ్యాప్తంగా ఆ ప్రాంతానికి గొప్ప ప్రాధాన్యత పెరిగింది. చాలామంది క్రీస్తు విశ్వాసులు ఎఫెసిలో మరణించి సమాధిచేయబడిన జ్ఞాపకాలున్నాయి.

పరిశుద్ధ పౌలు ఎఫెసిలో క్రీస్తు సువార్త విస్తృతంగా ప్రచురించి క్రీస్తు అనుచరులు విగ్రహాల్ని ద్వేషించే వారిగా, ప్రభుని ప్రేమించే వారిగా విలువైన సేవలందించారు. శ్రమల పాలయ్యాడు. ద్వేషింపబడ్డాడు. విమర్శకు గురయ్యాడు. 53 AD లో ఎఫెసికి చేరిన పౌలు కాలంలో కొద్దిమంది మాత్రమే క్రైస్తవులున్నారు. యేసు నామంలో బాప్తీస్మమిచ్చాడు.

అరబ్బులు ఎఫెసిని దాడిచేయగా వారంతా చెదిరిపోయారు. 11వ శతాబ్ధంలో చిన్న గ్రామంగా మిగిలింది. టర్కీ జనాలు వెలిసారు. వీరి సంరక్షణలో ఎఫెసిమరలా పూర్వ వైభవాన్ని నెలకొంది. కానీ మసీదు వెలసాయి. అట్టోమన్ల సంరక్షణలో దీన స్థితికి క్షీణించింది. పురాతన ప్రాంతాలు త్రవ్వకాలలో బయట పడిన ప్రాంతాల సమూహంలో ఒక ఎఫెసి పట్టణఖ్యాతి మాత్రమే అతి సున్నితమైన వివరాలతో స్పష్టంగా అతి భద్రతలో మ్యూజియంలో దాచగల గొప్ప వస్తుసముదాయము చరిత్రాధరాలు, పుస్తక వివరాలు అనేకము దొరికినందున ప్రపంచవ్యాప్తంగా దీనికీర్తిని గూర్చి ప్రచురమయ్యే అవకాశం కల్గింది. చరిత్రగా చిరస్థాయిగా గొప్ప వైభవాన్ని మిగిల్చింది.



# 8. స్టేడియము

నాలుగో శతాబ్దములో ఆటల పోటీలు జరిగే క్రీడాస్థలాలు రోమన్లకు ప్రీతి. జంతువులతో మనుష్యులకు పోటి పెట్టి ప్రాణభయంతో వారి అరుపులు శ్రమలు చూడడం వినోదంగా భావించేవారు. జాలి, దయ లేని వారిగా ఉండేవారు. క్రైస్తవులు అర్తెమి దేవతను పూజించే వారు కారు. క్రైస్తవులను శ్రమల పాలు చేసేవారు. క్రైస్తవ్యం ప్రాధాన్యత వహించాక యీ ఆటల జోరు ఆగింది. మూడు ప్రవేశ ద్వారాలున్నాయి. మద్యభాగంలో సెల్సస్ విగ్రహాలున్నాయి.

1. Wisdom (Sopea) (జ్ఞానము) స్వతహాగా ఉన్న తెలివి. 2. Knoroledg Epistema చదివి సంపాదించేది. 3. (Arete of Celsus Virtue (మానసిక పెన్నిది) (మంచిభావాలు గల) యీ విగ్రహాలు అసలు విగ్రహాలకు నమూనాలు. 1889 లో అర్మినియా దేవాలయం శిధిలాలు పూర్తిగా కనుగొన్నారు. 1884 నాటికి $^1/_3$ వంతు టర్కీ జాతివారు నివసిస్తున్నారు. లైబ్రరిలో అలమరాలతో 12000 పుస్తక చుట్టలను పట్టురీతిగా అమరిక ఉంది. ఎఫెసి వారు జ్ఞానవంతులని, పుస్తక పఠనమునకు అత్యాసక్తి గలవారని క్రీస్తును వెంబడించుటలో ప్రత్యేక భక్తిభావాలు, త్యాగం గలవారని విగ్రహారాధన పట్ల రోషము గలవారని, శ్రమలను వ్యతిరేకతను ధైర్యంగా ఎదుర్కొన్నారని, ఆడంబర జీవిత చరిత్రా విధానం గల వారిని మేమంతా ఎన్నో వివరాలు చూచి గ్రహించి ఆనందించాము.



## ఆర్తెమి దేవి మహాదేవి దేవాలయం

ఎఫెసి పట్టణానికి గణనీయమైన పేరు ప్రఖ్యాతులు గుర్తింపు, కీర్తిని సంపాదించింది. కేవలము ప్రాచీన వింతలలో ఒకటైన ఆర్తెమి దేవాలయం. గతంలో అనాటోలియన్ కాలమునకు ముందుగా Heba (kybele) అని పిలువబడేది.

7000 BC నుండి దీనికి చరిత్ర ఉంది. రెండవ మిలీనియం BC లో ఒక పవిత్రమైన రాయి వెలిసిందని చరిత్ర తెల్పుతుంది. అది ఎఫెసిలోనె సంభవించింది. ఆమెజాన్ (Amezoumen) లారు తాడిచెట్టు చెక్కతో మొదటిగా దేవత విగ్రహాన్ని మలచారు. మానవరూపం వచ్చిందని ఒక రోజు శక్తిగా రూపొందగలదని నమ్మేవారు. అన్ని దేవతలలో యిదే గొప్ప శక్తిగలదన్నారు. ఎందువల్లననగా సర్వ సమృద్ధిగల సంపదలను, గర్భఫలాన్ని ప్రసాదించే దివ్య శక్తులున్నాయని నమ్మకం. ప్రకృతిని సంరక్షించే సామర్థ్యం ఉందని ప్రగాఢ విశ్వాసం కల్గి ఉండేవారు Goddess of moon) చంద్రదేవత అని పిలిచేవారు. వేటకు సహకారిగా భాగించి అన్ని కర్మలకు శఖునాలు తెలియజేయగల దివ్య శక్తులున్నాయనే భావన. నేలపై వర్షాలు కురిపించి భూమిని తడిపి సారవంతంగా వృక్ష సంపదను అభివృద్ధి పరుస్తుందని ఆశించేవారు.

ఈ మూఢనమ్మిక, పలుప్రాంతాలలో ప్రచురణద్వారా, అనేక విదేశీయులు పెద్ద ఓడరేవునకు

వ్యాపారానికై వేంచేసి దేవతానుగ్రహానికై దేవతను పూజించి వేడుకలు జరిపించేవారు ఐగుప్తులో అనేక దేవతలున్నప్పటికీ ఆర్తిమయికే గొప్ప పేరు కల్గి, ఆరాదించే భక్తులు అనేకులుండేవారు. దేవాలయ స్థంభాలు ఎత్తైనవిగా నిర్మించి కొందరి అధికారుల పేర్లు లిఖించేవారు.

3. లిడియన్లు Lydians) ఆ దేవతా శక్తిని పరీక్షింపదలచారు. హేరోస్టాటర్స్ అనే వాడు ఆ దేవాలయ శక్తిని నమ్మలేదు. ఆ దేవాలయాన్ని పడగొట్టేసాడు. ఆ శక్తిని పోగొట్టుకొన్న దేవత అలగ్జాండరు పుట్టిన సమయంలో సహాయపడిందని చరిత్రలో వ్రాశారు.

3. ఈ దేవతను కొలవడానికి కన్యకలను నియమించేవారు (Kowretes) (కౌరెట్స్) అక్రోబెట్ తెగవారు నేటికి అర్తెమయి పుట్టుకరోజు వేడుకలు జరుపుతారు. బట్టలు, నగలు ప్రత్యేకంగా తయారుచేస్తారు. ప్రత్యేక సంగీతాలు గానాలాపన చేస్తారు. (Spondopoiso) దేవతా పూనకాలు వచ్చి మనుష్యులే సోది (భవిష్యత్విషయాలు) చెప్పారు. (Granmatirs) యీ దేవతా అనుచరులలో ప్రధానయాజకులు (High Priest) మెగబైసోస్ దేవాలయ ఖజానాదారుడుగ వర్తిస్తాడు. డబ్బుదాచి ఖర్చు చేస్తారు. చందాల సేకరణ వ్యయం చేస్తాడు. ప్రాచీనకాల ఏడు వింతలలో యీ అర్తిమయి దేవాలయము ప్రదమస్థానము వహించింది.

1. Arthemis Temple
2. Mousoleun of Halikarnassos
3. The Statire of Zeusat oly pea
4. The Phawsat Alexandria
5. The hangins gardens of Babylow
6. Collossus of phodes
7. The Ptyramids of Egypt

యీ దేవాలయాలు, యితర ప్రాంతాలు సందర్శనా ఫలితం కేవలము క్రీస్తు అనుచరులు ఎఫెసిలో ఉన్నారని, బైబిలు గ్రంధంలో ప్రత్యేకంగా ప్రకటనలో స్పష్టంగా ఏడు దీపాలలో, ఏడు నక్షత్రాలలో యీ ఏడు ప్రాంతాల సంఘాలను గూర్చి వివరించిన ప్రత్యేకత గలది నుగక ఆ ద్యానం చేయు నిమిత్తము టర్కీ ప్రాంతాలన్నీ దర్శించి, యింత గొప్ప చరిత్రగల ప్రాంతాల్లో వింతలు విశేషాలు వినోదాత్మకంగానే కాదు, చారిత్రాత్మకంగా చూస్తూ, ఆధ్యాత్మికంగా పరలోక దర్శనాలు వ్రాసిన యోహాను సమాధిని దర్శించాలని మరయతల్లి శేషజీవితం గడిపిన ప్రాంతాలు క్రైస్తవులు విగ్రహారాధనకు అతీతంగా జీవించిన చరిత్రను స్వయంగా వీక్షించి భయంతో రాకడకై సంసిద్ధతకై యీ యాత్రను సాగించాము. మేము దర్శించిన మరికొన్ని ముఖ్య ప్రాంతాలను గూర్చిన వివరాలు ఆసక్తిగలవి.

2. Boulen terion

బేలెంటేరియన్ అనే చిన్న తియేటరు నాటక శాల అర్ధచంద్రాకృతిలో ఉంది. పైకప్పు కూడా ఆకర్షణీయంగా ఉంది. 1400 మంది ఒకేసారి కూర్చొని సిటీ గవర్నమెంటు వ్యవహారాలు చర్చించే స్థలము చూచాము.

3. రోమా అధికారులజ్ఞాపకార్ధము ముఖ్యంగా జూలియస్ తండ్రి గుర్తుగా రోమా గౌరవార్ధము రోమా దేవత దేవాలయాలు జూలియస్ దేవాలయాల శిధిలాలున్నాయి.

4. స్నానవాటికలు ప్రముఖ స్థానాన్ని పొందాయి. స్నానమంటే సాధారణ స్నానాలు కాదు. రాజక్రీడలు, గొప్పవారు, పేదవారు అంతే గంటలకొలది కబుర్లు చెప్పుకుంటూ వినోదంగా జలకాలాటలలో కళకళ పాటలలో ఏమి హాయి.... అని తలంచేవారు. వస్త్రాలు మార్చుకొనే ప్రత్యేక గదులున్నాయి. నీళ్ళ వసతిలో వేడినీరు, చల్లనీటికై ప్రత్యేక కళానైపుణ్యంతో అతిసుందరంగా ఆకర్షణీయంగా మలచిన శిల్పకళాసౌందర్యం గల ప్రాంతంగా ఆశ్చర్య చకితుల్ని చేయు ప్రాంతంగా మేమంతా ఆనంద సాగరంలో తేలియాడాము.

5. తొమ్మిది స్థంభాలపై కట్టిన Domitian డొబిటైన్ దేవాలయం గుర్రపునాడా ఆకృతిలో ఉంది. కొన్ని నీటిఫౌంటైన్లు అందంగా నిర్మించారు. వాటిలో ప్రస్తుతము ఒక్క స్థంభం మిగిలింది.

1. Tountam of trajan ట్రాజన్
2. Gaius గేయిస్
3. Pollio పోలిన్లు పేరు గడించాయి.

Hadrian హెడ్రియన్ దేవాలయము

Houretes వీధి (హౌరెట్ల వీధి)

చాలా పురాతనమైన చాలా ప్రసిద్ధిగాంచిన ప్రాంతాలు. 93 లో Poly pkemos group ఒక గ్రూపు విగ్రహాలు ఆగస్టస్ టెంపులుకు దారిలో చాలా అందంగా నిలిచి చూపరులను ఆకర్షిస్తాయి. కొన్ని స్థంబాలు పడిపోగా ఆ ముక్కలన్నీ ఏరి పునర్నిర్మాణం చేశారు. యితర మతాలవారి వ్యతిరిక్తత ఉందని స్పష్టంగా తెలుస్తుంది.

చాలా తీవ్రమైన శ్రమలపాలైన క్రైస్తవులు వారి ఉనికికి చిత్రాధారాలున్నాయి. ఇస్టాన్‌బల్ భవనం నిర్మించడంలో ఎఫెసీరాళ్ళను శిధిలాల్లో పడి వాటిని Hagia Spohia లో వాడారు కొన్ని జ్ఞాపకాలు మిగిల్చారు. Cayster నది పొంగినప్పుడు కొన్ని జ్ఞాపకాలు మరుగయ్యాయి. 1869 సం॥లో ఒక దియేటరు (నాటకశాల) ప్రాంతంలో దేవాలయ ప్రాంతం నుండి ఆనాడు వాడిన పరిశుద్ధ వస్తువులు దొరికాయి. మెగ్నిషియం గేటుపేరు అందరికీ సుపరిచితం అది కనుగొనిన తర్వాత ఆ పవిత్ర దారిగుండా ప్రయాణమై సాగి పోగా యిది దేవాలయము పడగొట్టిన శిధిలాలని గుర్తించారు.

1995లో ఇంగ్లాండులో కొన్ని వస్తువులు దాచారు. ఆస్ట్రేలియా బృందము 1905 నుండి పరిశోధనలు కొనసాగిస్తూనే ఉన్నారు.

Strab స్ట్రాబ్ చరిత్ర కారుడు కధనం ప్రకాకము ఆర్తిమయి దేవాలయం 7 సార్లు పడగొట్టబడి కట్టినట్లున్నది. పాతకట్టడం సముద్రము ఒడ్డున 5 కి.మీ మేర వ్యాపించి ఉంది. అందమైన జామెట్రీ ఆకృతులలో గల వస్తువులను కొన్ని కనుగొన్నారు. ఆ కాలము నాటి బంగారపు, దంతపు, విలువైన వస్తువులు దొరికాయి. మెగ్నీషియం గేటు మరియ తల్లి యింటికి ఒకే ద్వారము గానున్నది.

హర్బరు వీధి, నాటకశాలకు దారి అందమైన పాలరాతితో విశాలంగా ఉంది. పెద్ద గ్రంధాలయం నేటికి స్పష్టమైన ఆకృతి గల్గి ఆశ్చర్యచకితుల్ని చేస్తుంది. లైబ్రరీ డొమిషియన్ వీధి మద్య హౌరేట్ వీధి చరిత్రగలదు.



**QUMRAN CAVES**



**NOAH ARK**



ABRAHAM WAS SACRIFICING HIS SON



INTERIOR DOME OF THE ROCK



MECHPELAH, THE GRAVEYARD OF ABRAHAM'S FAMILY



**BEERSHEBA WELL "THE OATH OF SEVEN"**



DAMASCUS GATE



GOLDEN GATE



The Franciscan convent at Bethphage on the eastern slpe of the Mount of Olives. According to tradition, Jesus' triumphal entry into Jerusalem began here.



# THE CHURCH OF MARY MAGDALIENE





# CHURCH OF ALL NATIONS IN THE GATHESEMANE GARDEN



WAY OF VIODOLOROSA



JERICHO CITY



THE CHURCH OF ANNUNCIATION



THE HOUSE OF ST.PETER IN CAPERNAUM



THE CHURCH OF NATIVITY IN BETHLEHEM




# HERODIUM



WESTERN WALL




SEA OF GALILEE



GIDEON IN WAR WITH PHILISTINIES



MOUNT SINAI (EGYPT)



DAVID AND GOLIATH



PROPHET SAMUEL WAS ANNOINTING
DAVID AS THE KING OF ISRAEL




THIS IS CALLED DAVID'S SPRING



# TOMB OF DAVID



KING SOLOMON WITH THE QUEEN OF SHEBA



King Solomon was giving a Judgement about the boy



**SHADRACH, MESHACH AND ABEDNEGO IN THE FIERY BURNING FURNACE**



JONAH WAS THROWN INTO THE SEA BECAUSE HE SAID
HE WAS RESPONSIBLE FOR THE PRESENT TEMPEST IN THE SEA



ONE OF THE BAPTISING PLACES IN THE RIVER JORDAN




THIS IS A CHURCH IN EINKAREM WHERE
IN ZACHARIA WAS THE PRIEST



THIS IS THE EXACT BIRTH PLACE OF JESUS CHRIST WITH FOURTEEN POINTS WHICH INDICATES FOURTEEN GENERATIONS



# TOMB OF MARY








CHURCH OF ST.CATHERINE IN BETHLEHEM



THE CHURCH OF BEATITUDES



THE TOMB OF LAZARUS IN BETHANY




THIS IS THE THIRTEENTH STATION IN THE WAY VIA DOLOROSA




# THE GARDEN TOMB







MASADA THE ROCK FORTRESS BUILT BY KING HEROD



# JERUSALEM CITY



PONTIUS PILATE SAID HE DID NOT FIND
ANY FAULT IN THAT INNOCENT MAN



CHRIST WITH HIS DESCIPLES




PETER WAS HEALING A CRIPPLED
NEAR THE BEAUTIFUL CHURCH



THE CHURCH OF HOLY SEPULCHER
BUILT BY EMPEROR CONSTANTINE
IN THE CHRISTIAN QUARTERS



THE INTERIOR PART OF THE CHURCH OF THE NATIVITY




GATES OF JERUSALEM AND FOUR QUARTERS



ANCIENT CEMETRY OF JEWS


GOD GAVE LAW THROUGH MOSES





# MAIN PLACES OF JERUSALEM



MOUNT TABOR


CHRUCH OF VISITATION




WAY TO BETHLEHAM



JERUSALEM WESTEREN WALL

**OLD MONASTRERY AT HILL**





CHURCH OF TRANSFIGURATION



**JESUS ASKED PETER THRICE, PETER DO YOU LOVE ME?**



WELL AT HAZOR



ROSH HANIKRA



ELIJAH STATUE AT MOUNT CARMEL



**MOUNT GILBOA**




**ST. MARY'S TOMB ROCK**






HIZKIAH TUNNEL



MOUNT OF TEMPTATION





WADI KELT





BETHPAGE



SKULL HILL



CITIDAL, TOWER OF DAVID









HADASSA HOSPITAL




**TOMBS OF PROPHETS**











TIMNA HILLS









# CAESARIA



SHRINE OF THE BOOK



HEBRON




TEL AVIV ARIAL VIEW



*Church at Joppa*



ST. ANNS CHURCH



CHURCH AT CANA



*Peter's House*



*Eliat -Red Sea*



*under sea a beautiful fish*



*The model photographed from the northeast: in the front is the third wall.*



*Model of Ancient Jerusalem*



*Mount Zion and Dormition Abbey, massive Chrurchadjacent to the Last Supper Room*




ఈ పుస్తకాన్ని రచయిత సోదరి గ్రేస్ విజయగారు తన పెద్దకుమారుణ్ణి కోల్పోయిన
పుట్టెడు దుఃఖములో వుండి కూడ సిద్ధపరచడం ఎంతో ప్రశంసనీయం.

"పవిత్ర క్షేత్రాల సందర్శన" అనే ఈ శ్రేష్ఠమైన ఆధ్యాత్మిక గ్రంథం
శ్రీమతి గ్రేస్ విజయగారి మరో అద్భుత రచన.

క్రీస్తునందు ప్రియులు శ్రీ సుందరరావు గారు, శ్రీమతి గ్రేస్ విజయగారు
ఆయా ప్రాంతాలు, సంఘాలు పర్యటిస్తూ ప్రభువు సేవలో సమయాన్ని వెచ్చిస్తున్నారు.
శ్రీమతి గ్రేస్ విజయగారి కలం నుండి వెలువడిన పుస్తకమిది.

పాప బంధకాలనుండి విడిపించబడిన ఒక వ్యక్తి ఇచ్చే సాక్ష్యం ఎంతో ప్రభావం
కలిగి వుంటుంది. బాప్తీస్మమిచ్చు యోహాను గూర్చి చెబుతూ
ప్రభువు ఇలా అన్నాడు - అతడు సత్యమును గూర్చి సాక్ష్యమిచ్చెను.
నేను మనుష్యుల వలన సాక్ష్యమంగీకరించను గాని మీరు రక్షింపబడవలెనని
ఈ మాటలు చెబుతున్నాను. ఒక వ్యక్తిని మనం అనితో వాదము పెట్టుకోవడం
వలన రక్షించలేము గాని సాక్ష్యమిచ్చుట వలన రక్షించగలం.
ఈ పుస్తకము వ్రాయబడిన సాక్ష్యాలు చదువుతుండగా
మీరూ సాక్ష్యమిచ్చుటకు ప్రేరేపించబడతారు. ఈ పుస్తకం అనేకులకు
రక్షణార్థముగా ప్రభువు చేయాలని ప్రార్థిస్తున్నాను. రచయిత సోదరి గ్రేస్ విజయగారి
కలం నుండి మరెన్నో అద్భుత రచనలు వెలువడాలని ప్రార్థిద్దాం. దైవాశీస్సులు

డా॥ దేవసహాయం దండల
ఎడిటర్, స్పందన,
విజయవాడ